నవశక్తి

Vol. 1, no. 35

(Aug. 24, 1938)

బెజవాడ, 1938

Record no. 682

Navaśakti

Vol. 1, no. 35

(Aug. 24, 1938)

Bejavāḍa, 1938

Record no. 682

అయ్యా! మంత్రిత్వ మహిమా!!

Regd. No. M. 3824


నవశక్తి

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ పత్రిక

సంపాదకుడు: మద్దూరి అన్నపూర్ణయ్య
సంపాదకవర్గం
కంభంపాటి సత్యనారాయణ. పుచ్చలపల్లి సుందరయ్య.
[illegible] వెంకట రామయ్య. మద్దుకూరి చంద్రశేఖరరావు.

సంపుటం 1 | బుధవారము 24-8-38 | [illegible] | సంచిక 35

తలకు మించిన బరువు



బ్యాంకింగ్ ఎంక్వైరీ కమిటీ రిపోర్టు ప్రకారం రైతు ఋణం 1927 లో 900 కోట్ల రూపాయలు. ఇపుడు 1500 కోట్ల రూపాయలు. ఈ తలకు మించిన [illegible] రైతుల బ్రిటిష్ ప్రభుత్వ [illegible] వల్లా, ఇంకా [illegible] వలనా [illegible].

నవశక్తి

చందా వివరాలు

సంవత్సర చందా	రూ 3—0—0
అర్ధసంవత్సర చందా	1—10—0
విడిప్రతి	0—1—0

★ ★ ★

అడ్వర్టైజుమెంటు రేటులు

"కాలం" వెడల్పు 2" (2 అంగుళాలు)

కాలంలో 1" మొదలు 20" వరకు ప్రతి అంగుళానికి రూ.	0—6—0
20" — 100" వరకు ..	0—4—0
100" పైగా ..	0—3—0
పాతిక పేజీకి	3—0—0
సగము పేజీకి	6—0—0
ఒక పేజీ మొదలు 15 పేజీల వరకు పేజీ ఒకటికి	10—0—0
15 పేజీలకు పైగా పేజీ 1కి	7—8—0

ఈ వరకు అంగీకరించిన కంట్రాక్టులకు ఈ రేట్లు వర్తించవు.

ఈ రేట్లలో కన్సెషన్లు, కమిషను ఏమీ ఉండవు.

★ ★ ★

చందాదారులను చేర్పించాలి:

గత మాసపు 'కోటా' అందరూ పూర్తిచేసినారు. చేర్పవలసిన సంఖ్య, చేర్చిన సంఖ్యా కింద ఇచ్చి ప్రకటిస్తున్నాం. ఆగస్టులో ఈ క్రింది విధంగా చేర్పించాలని క్రొత్తగా మరో లిస్టు ఇస్తున్నాం. ఈ "కోటా"లు పూర్తి అయేటట్లు పార్టీ ... సోషలిస్టు అభిమానులు ప్రత్యేకంగా ... శ్రద్ధతో పని చేస్తారని ఆశిస్తున్నాం. ముఖ్యంగా పార్టీ సభ్యులు గత మాసం కంటె తీవ్రంగా పనిచేసి 'కోటా' పూర్తి చేస్తారని నమ్ముతున్నాం.

	జూలైనెల కోటా	చేర్పించినది	ఆగస్టు నెలకోటా
విశాఖపట్టణము	20	3	15
తూ. గోదావరి	75	25	100
ప. గోదావరి	250	31	200
కృష్ణా జిల్లా	150	25	100
గుంటూరు	125	13	100
నెల్లూరు	50	73	60
రాయలసీమ	55	0	15
ఇతరస్థలాలు	25	2	10
	750	175	600

★ ★ ★

చందాదారులకు విజ్ఞప్తి.

కొంతమంది తాము మా ఏజెంట్లకు చందాడబ్బు ఇచ్చామనియు, పత్రిక రావడము లేదనియూ జాబులు వ్రాస్తున్నారు. మా ఏజెంట్లు విడిప్రతుల నమ్మడానికే మేము దాఖలుచేము. వారికి చందా చెల్లించినవారు వారివద్ద నుండియే పత్రిక తీసికొనవలయును. లేదా ఆఫీసుకు డిస్తుగా చందాను మనియార్డరు ద్వారాగాని లేక కాన్వాసింగు ఏజెంట్ల ద్వారాగాని పంపించవలయును. దీనిని అందరు గమనించ ప్రార్థన.

మా కాన్వాసింగు ఏజెంట్లు రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహక సభ్యులు. జిల్లా పార్టీల కార్యనిర్వాహక సభ్యులు. పట్టణ, తాలూకా పార్టీల కార్యదర్శులు.

"జనతా"

హిందీ సోషలిస్టు వార పత్రిక

బీహారు రాష్ట్రంలో స్వామి సహజానందుని నాయకత్వం క్రింద జరిగే రైతు ఉద్యమాన్ని గూర్చి తెలుసుకోవాలంటే దీనిని చదువాలి.

సం॥ చందా రు 3-0-0.

మేనేజరు,

జనతా.

బంకిపూరు, పాట్నా.

విశ్వసాహిత్యమాల

తెలుగులో సోషలిస్టు గ్రంథాల్ని ప్రకటించే గ్రంథమాల.

ఇప్పుడే వెలువడ్డాయి.

లెనిన్ ఉపదేశాలు.	వెల 6 అణాలు
(పామిదత్తు రచన కనువాదం.)	
పారిస్ కమ్యూన్.	వెల 6 అణాలు
(లెనిన్ రచన కనువాదము)	

ముచ్చటైన ప్రైంటుతో, ఫొటోలతో, చక్కని భాషలో, నూరుపుటలకు పైబడిన గ్రంథాలేయివి రెండూకూడా. వెంటనే వ్రాయండి. లేకపోతే ఏమో:....

త్వరలో వెలువడనున్న గ్రంథాలు.

'నాయి నేమి'	అదయంకో.
'నిమ్నమన్నారు.'	షోలోకోవ్.
'ఇండియన్ మ్యూటిని 1857'	
'అక్టోబరు విప్లవం'	లెనిన్.

మీకేమైనా రాజకీయ గ్రంథాలు కావాలా? అయితే,

వెంటనే మాకు వ్రాయండి.

మహీధర కృష్ణమోహన్

విశ్వసాహిత్యమాల,

ముంగండ,

(via.) రంపాటిపేట, తూ. గోదావరి.

వేంకట్రామా అండు కో

మావద్ద సమస్త సంస్కృత, ఆంగ్ల, ఆంధ్రహిందీగ్రంథములు, స్కూలు పుస్తకములు, నాటకములు, వైద్యగ్రంథములు వగైరా సరసమైన ధరలకు దొరకును. కేటలాగు ఉచితముగ పంపెదము.

భగవద్గీత :— శ్రీ శంకర భాష్యము శ్రీ కల్యానంద భారతిగారి విపుల ఆంధ్ర టీకాతాత్పర్యములతో— 3—0—0.

హెడ్డాఫీసు:—ఏలూరు. బ్రాంచీలు: మద్రాసు, తెనాలి, బెజవాడ, పాలకొల్లు, సికింద్రాబాదు. (ప్రైవేటు.)

వేంకట్రామ అండు కో,

బ్రాంచి : రాజమండ్రి.

త్వరలో! ఎదురు చూడండి!

దేవదాస్
దేవదాస్
దేవదాస్

విఖ్యాత నవలాకారుడు శరత్చంద్ర ఛటర్జీ వ్రాసిన నవల క్రమంగా నవశక్తిలో వెలువడుతుంది. అనువాదకుడు "చక్రపాణి".

ఈ అవకాశాన్ని జారవిడువకండి!

లక్ష్మి ప్రావిడెంటు ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్ మచిలీపట్టణము.

మా నష్టాదాయములు, ఏజంట్లను ఆకర్షించేయుని

కొన్ని ప్రత్యేక సదుపాయములు.

1. రు 50 లు మొదలు, రు 500 లు, వరకు భీమాచేయుట వీలగునట్లు. ప్రావిడెంటు ఇన్సూరెన్సు ప్రణాళికలు గలవు.
2. వైద్య పరీక్షలేను, లేకుండగను, భీమాచేయుట ...
3. కార్మికులకు, కర్షకులకు, పిల్లలకు, పెద్దలకు, ఉద్యోగులకు, గొప్పవారికి వీలగునట్లు పర్మనెంటు ఫండు డిపాజిట్లు గలవు.
4. పాలసీదారులు, ఏజంట్లు, పరిపాలనలో పాల్గొనుటకుగాను ... స్థానములు ప్రత్యేకింపబడినవి.
5. ఏజంట్లకు వంశపారంపర్య కమీషన్ పద్ధతులు గలవు.
6. కంపెనీ వ్యాపారము మితవ్యయముతో నిర్వహింపబడును. తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడును.

కమీషను పద్ధతి మీదగాని, జీతముమీదగాని పనిచేయుటకు అన్ని ప్రాంతములకు ఏజంట్లు అవసరముగాకావలెను.

వివరములకు—మేనేజింగు డైరెక్టరు పేర కంపెనీకి వ్రాయుడు.

అతివాద గ్రంథమండలి.

	చందాదారులకు
1922 మన్యంలో రైతుల తిరుగుబాటు (అల్లూరి సీతారామరాజు)	0-12-0
ఇతరులకు	(1-0-0)
విలువ, ధరీదు, లాభము.	0-5-0
ఇతరులకు	(0-8-0)
స్టాలిన్ ఉపన్యాసము. నూతన రాజ్యాంగవిధానం.	0-5-0
ఇతరులకు	(0-8-0)
రానున్నది— 1937 లో మాస్కో	0-5-0
ఇతరులకు	(0-8-0)

(పోస్టు ఖర్చులు ప్రత్యేకముగా భరించవలెను.)

వలయువారు:—

సి. పి. సారధి.

మేనేజరు.

అతివాద గ్రంథమండలి.

గుంటూరు.

ఆదర్శ గ్రంథ మండలి.

కారల్ మార్క్సు—	
కమ్యూనిస్టు ప్రణాళికపత్రం (నిషేధింపబడినది)	
లెనిన్ ది—	
సామ్రాజ్యవాదము (నిషేధింప బడినది)	
ఏంజిల్సు ది—సామ్యవాద సిద్ధాంతాలు	0—2—0
మాక్సింగోర్కీ—	
అమ్మ (నిషేధంపోయింది)	1—8—0
క్రోపాట్కిన్—మనధనం (అయిపోయింది)	
టాలుస్టాయి—కర్షకనికాంగతి	0—1—0
... —కామ్రేడ్ డిమిట్రాఫ్	0—2—0
లింగయ్యాది—దేవీజోన్ (జీవితము)	0—8—0
డివే... (జీవితము)	0—8—0
వం...కాల సమస్య	0—1—0
స్టాలిన్—...గ్ తో సంభాషణ	0—1—6

ఆదర్శ గ్రంథ మండలి

...మద్ధు (కృష్ణాజిల్లా)

లేక

నవశక్తి కార్యాలయం.

బెజవాడ, అని వ్రాయండి.

స్వదేశసంస్థానాలలో

సర్వత్రా అమానుష నిర్బంధ విధానమే.

నీలగిరి పోలీసుల దౌర్జన్యం—రాజపుటానాలో బానిసత్వం—ఇందూర్‌లో కూలీలపై ఆర్డినెన్సు.

స్వదేశ సంస్థానాలలో నిరంకుశ పరిపాలన రద్దు అయి ప్రజాతంత్ర ప్రభుత్వ విధానం ఏర్పడవలెనని తీవ్ర ఆందోళన జరుగుచున్నది. సంపూర్ణ స్వాతంత్ర్యం ఒక్క బ్రిటిషు ఇండియాకే గాక,సంస్థాన ప్రజలకు కూడా వర్తిస్తుం దని హరిపుర కాంగ్రెసు మహా సభ తీర్మానించింది. కాని యీ ఆందోళనను సంస్థానాధీశులు మాత్రం లెక్క చేయుటలేదు. ఫెడరేషన్ అంటే అంగీకరిస్తారు గాని సంస్థానాలలో ప్రజాతంత్ర హక్కులను ఏర్పరుచుటకు అంగీకరించరు. ఎంత చిన్న సంస్థానమైనా సంస్థానాలలో స్వతస్సిద్ధంగా ప్రజలు కూడూ గుడ్డా పౌరసత్వపు హక్కులు కావాలని అందోళన చేస్తూంటే దాని అణచి వేయుటకు చేయవలసిన దుండగాలన్నీ చేయడానికి ప్రభువులు వెనుదీయుట లేదు.

ఎంత హింసను సంస్థానాధీశులు సాగిస్తూన్నా సంస్థాన ప్రజలు మాత్రం తమ ఆందోళనను మానుటలేదు సరిగదా ద్విగుణీకృతం చేస్తున్నారు. దీనిని అణచుటకు సంస్థానాధీశులు మరింత నిర్బంధ విధానాన్ని అవలంబిస్తున్నారు. వివిధ సంస్థానాలలో జరిగే యీ ప్రజావుద్యమమును ఏకత్రితము చేయాలి. ఇందుకై ప్రస్తుతము అఖిల భారత కాంగ్రెసు మహా సభ పూనుకోవాలి. నీలగిరి, ఇందూరు, మైసూరు, బికనీరు, మొదలగు సంస్థానాలలో ప్రజలు పడే బాధను, సాగించే వుద్యమం దానిని, అణచుటకు ఆ యా సంస్థానాధీశులు సాగించే నిర్బంధ విధానాన్ని క్లుప్తముగా యీ దిగువ ఉదహరిస్తున్నాం.

నీలగిరి.

ఇది ఒరిస్సాలో మారు మూల నున్న ఒక చిన్న సంస్థానం. ఇక్కడ ప్రజలు తమ తమ హక్కులకై ఆందోళన చేస్తున్నారు. దీనిని అణచి వేయుటకు ఆ సంస్థానాధీశుడు, వాక్సభా స్వాతంత్ర్యములను రద్దు చేస్తూ ఆర్డర్లు వేశాడు. దీనిపై ప్రజలు సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. దీనిని నాశనం చేయుటకు సంస్థాన ప్రభుత్వము లాఠీచార్జీలు మొదలగునవి ప్రారంభించినది. దీనికి ఒరిస్సారాష్ట్రము లోనున్న యితర సంస్థానాధీశుల సలహా సహాయము కూడా వున్నాయి.

1. కొత్త పోలీసు దళాన్ని దిగుమతి చేశారు.

2. శాంతముగా నున్న సత్యాగ్రహులపై లాఠీ ప్రయోగాలు, బెత్తులతో కొట్టుటలు ప్రారంభమయాయి.

3. తుపాకీ మడమలతో, సన్నీలతో పొడుచుట ప్రారంభించారు.

4. తుపాకులు చాలక, కర్ర తుపాకులు కూడ తెప్పించి వాటిచే సత్యాగ్రహులను కొట్టించారు.

5. సత్యాగ్రహులను కొట్టి దూరాన వున్న అరణ్య మధ్యములో వదలి వేస్తున్నారు.

ఇట్టి దారుణ కృత్యాలు చేస్తున్నా సత్యాగ్రహం సాగుతూనే ఉంది. జైళ్లు చాలడం లేదు. ఖైదీల నుంచుటకై స్కూలు భవనం ఖాళీ చేయించారు. విద్యార్థులకు సెలవిచ్చారు. 15 గురు పట్టే గదులలో అంత కన్న ఎక్కువ మందిని పెట్టుచున్నారు. లాకప్‌లో సత్యాగ్రహులను కొట్టు చున్నారు. రౌడీలను రాత్రులందు ఖైదీలున్న కొట్లలోకి వదిలి వారిచే అల్లరి చేయించి ఖైదీలను కొట్టించు చున్నారు, సత్యాగ్రహులకు ఒంటినిండా గాయములు తగిలినవి—బాలురగు సత్యాగ్రహులను కొట్టి వారిని నీలగిరి ప్రాంతములందున్న అరణ్య మధ్యమున విడచి వచ్చు చున్నారు. ఇవి పైకి తెలియుచున్న నిర్బంధాలు, పైకి తెలియని చిత్ర వధలు ఇంకా ఎన్ని సాగించు చున్నారో తెలియదు.

ఇట్టి నిర్బంధ విధానం మన భారతీయులకు కొత్త గాదు. దీనిని అరికట్టుట మన ప్రధాన కర్తవ్యం.

పోలీసులు అన్యాయంగా బాలకులను కొట్టుట చూచి, అరణ్యవాసులగు సంతాలులు మొదలగువారు కూడ సత్యాగ్రహం ప్రారంభించారు. ప్రభుత్వపు నిర్బంధ విధానానికి ప్రజలింకా తీవ్రమైన సంఘీ భావమును బలమును ప్రదర్శిస్తారని తెలియచున్నది.

రాజపుటానా.

రాజపుత్ర స్థానం భారత దేశ చరిత్రలో పేరు ప్రఖ్యాతులు గన్న వీరాధివీరుల జన్మ స్థానము. కాని, నేడచ్చటి ప్రజ లెట్లున్నారో సరిగా తెలియుట లేదు.

రాజ స్థానంలో 21 చిన్న చిన్న సంస్థానాలున్నాయి. ఈ సంస్థానాధీశ్వరులకు ప్రజలపై సర్వాధికారమున్నది. ప్రజలకు వైద్య సహాయం సున్న. నీటి సదుపాయాలు మొదలే శూన్యం. రాజపుత్ర స్థానంలో కెల్లా బికనీరు సంస్థానము ముందడుగు వేసేదని ప్రతీతి. ఈ సంస్థానంలో వచ్చే ఆదాయాన్ని ఇల్లా ఖర్చు చేస్తున్నారు.

విద్యకు నూటికి $1\frac{1}{2}$

వైద్యం $1\frac{1}{2}$

రాజాగారి స్వంత ఖర్చునకు పి. డబ్ల్యు. డికు. (ఈ శాఖ రాజాగారి భవన నిర్మాణం; మొదలగు, రాజాగారి సదుపాయాల కొరకు వినియోగ పడుతుంది.) మిగిలిన దానిలో చాల డబ్బు వినియోగ పడుతుంది.

బానిసత్వం.

ఏ ఉద్యోగియైనా తన యింటనుండే దాస దాసీ జనాన్ని తన యిచ్చ వచ్చినట్లు వివాహాది సమయాలలో పశువులను ఇచ్చివేసినట్లు దానము చేయ వచ్చును—యీ దాసీల సంఖ్య హెచ్చిపోయి యజమానికి ఎక్కువయి వారు ఇతరుల వద్ద నౌఖరీకి కుదిరినను వారిని కూడ యజమాని తన ఇచ్చ వచ్చినట్లు దానము చేయ వచ్చును.

1921 లో బికనీరులో ఇట్టి బానిసలు 10 వేల మంది గలరు—ఇట్టి స్థితి రాజపుత్ర స్థాన మందున్న ప్రతి సంస్థాన మందును, కలదు. ఇట్టివి రద్దు చేయాలని శాసనాలు మాత్రం ఉన్నాయి, అవి నామ మాత్రమే—యీ శాసనాన్ని అమలు జరిపించుటకు ప్రయత్నాలు ఏమైన ఎవరైనా చేస్తే అది రాజ ద్రోహం క్రింద లెఖ్కవేసి వారిని శిక్షిస్తారు, ఇది ఇల్లా ఉంటే "భారతదేశంలో బానిసత్వం లే"దని, బ్రిటిషు ప్రభుత్వపు ప్రతినిధి అంతర్జాతీయ బానిస కమీషన్" ఎదుట సాక్ష్య మిచ్చాడు.

బూందీ సంస్థానంలో 78 వ నిబంధనలో "ప్రభుత్వమునకు పని చేసిన కూలీలకు తిండి మాత్రం పెడతారు. ప్రభుత్వ ఉద్యోగులకు చేసే పనికి కూలిస్తారు. కాని యీ పనికై ప్రత్యేకించబడిన వారే దానిని చేయాలి. దీనిని నిరాకరించిన వారు కఠినముగా శిక్షింపబడుదురు"అని ఉంది.

కోట.

కోట అనే సంస్థానంలో ఇట్టి "నిర్బంధసేవ"[forced labour]ను రద్దు చేస్తూ ఆ సంస్థానాధీశుడు శాసనం చేస్తే, ఆయనను అభినందించుటకు బదులు అచ్చటి బ్రిటిషు ప్రతినిధి "నిర్బంధ సేవ (బేగార్) బానిసత్వము కాదు, ప్రజలకు ప్రభువులకు మధ్య నున్న ప్రేమను వెల్లడిస్తుంది. ఈ ప్రేమ వలన చాకిరీ చేస్తారు. ప్రభువు ఏమో తోచింది వారికిస్తాడు. బ్రిటిషు ప్రభుత్వం క్రింద మాత్రం ఇటువంటిది లేదా? అక్కడయినా సరే ఇది రద్దు అయితే నేను చాలా విచారిస్తాను—సంస్థానాలలో ఇది చిరకాలం వర్ధిల్లాలని కోరుతున్నాను" అని సమాధానం వ్రాశాడు. ఈ శాసనాన్ని చూచి ఇతర సంస్థానాలలో కూడ నిర్బంధ సేవను రద్దు చేయవలసిన దని ప్రజలు ఆందోళన చేస్తే, చిక్కు రాదా! అని బ్రిటిషు ప్రతినిధి తలచాడు.

మేవారు.

15 లక్షల రైతాంగము యీ సంస్థానంలో బాధ పడుతోంది. దర్బారులోని ఉద్యోగులకు మహారాజాగారు బహుమతులిస్తూఉంటారు. ఈ ధనం రైతులు నెత్తురు ధారపోసి ఇచ్చింది గాక, రాజా గారి కింకెక్కడిది? ఇక్కడ నున్న జాగీరుదారుల సంఖ్య చూస్తే, ఆశ్చర్యము కలుగుతుంది. వీరి ఖర్చులు చూస్తే మరీ ఎక్కువ.

కొద్ది కాలం క్రిందట నిర్బంధ. సేవను (బేగార్) రద్దుచేస్తూ ఒక శాసనం పెట్టారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 24 వ తేదీని, ప్రజా మండలి ఇక్కడ ఏర్పాటు చేయబడింది. పై శాసనం అమలు జరిపించ డానికి ప్రచారం చేయడం, మునిసిపాలిటీలలో ఓటింగు హక్కు కావాలని మహారాజా గారిని కోరడం, ఇవి ఈ ప్రజా మండలి యొక్క ఆశయాలు. ఏర్పడిన వారం రోజులలో వెయ్యిమంది ప్రజా మండలిలో సభ్యులుగా చేరారు. అంతే. 20 వ రోజున కారణం లేదు, నోటీసు లేదు. ప్రజా మండలిని రద్దు చేయించాడు ప్రభువు.

ఇందూర్.

ఇక్కడ 1937 లో 30 వేల మంది బట్టల మిల్లు కూలీలు సమ్మెలు చేశారు. అందుపై మంత్రి పాబ్నా ఒక పరిష్కారం చేశాడు. దానిని కూలీ లంగీకరించ లేదు. విమర్శలు ప్రారంభ మయాయి. దానిపై ఇందూర్ సంస్థానంలో ఒక ఆర్డినెన్సు ప్రవేశ పెట్టారు. 100 మంది కూలీలు పాల్గొనే సమ్మెను ప్రోత్సాహపరచుటగాని, దానిలో చేరుట గాని నేరంగా ప్రకటించారు. ఈ విధంగా సమ్మె ఆయుధాన్నే కార్మికుల నుండి లాగివేశారు.

దీనికి తోడు విచారణ సందర్భంలో పోలీసుల మాటయే చెలామణీ.

ఇక తిరువాన్కూరు, మైసూరు మొదలగు సంస్థానాలలో జరిగే హింసా విధానం రోజూ పత్రికలలో ప్రత్యక్షంగా కనుపిస్తూనే ఉంది. తిరువాన్కూరు రావలసని కమలాదేవి గారిపై ఆంక్ష, మైసూరులో కాంగ్రెసుకు ప్రభుత్వానికీ జరిగిన ఒడంబడికను ప్రభుత్వమే జవదాటటం, ప్రజా పరిపాలన కావాలని అన్ని రంగాల జనాథాయును తీర్మానాలు చేస్తూ ఆందోళన చేయడం, ఇవన్నీ గొప్ప సంస్థానాలని పిలవబడే మైసూరు, తిరువాన్కూరులలో జరిగే కథలు.

నవశక్తి

24—8—38 బుధవారం

అయ్యో! మంత్రివర్గమా!!

మద్రాసు శాసనసభలో క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టు రద్దు చేయుటకు టి. వి. కృష్ణమాచారి గారు తీసుకువచ్చిన తీర్మానం ఓడిపోయింది. ప్రభుత్వ పక్షమే జయించింది. కాని ఈ విజయానికి సంతోషించే వారెవరు?

సామ్రాజ్య వాదము నిర్బంధ శాసనాలతో పరిపాలించుచూ వచ్చింది. ప్రజా సామాన్యములో చైతన్యమూ స్వాతంత్ర్యాభిలాషా హెచ్చిన కొలదీ, నిర్బంధ శాసనాలు కూడ వృద్ధికా సాగినాయి. అట్టివాటిలో క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టు ఒకటి. ఈ ఆక్టును రద్దు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు హక్కున్నది. కాని మన కాంగ్రెసు ప్రభుత్వం దీనిని రద్దు చేయలేదు. తమంత తాము రద్దు చేయలేదు సరిగదా, రద్దు చేయుటకు ప్రతిఘటించారు. దీనికి ప్రధాని జవాబేమిటి? ఇది అదను కాదట! తాను డాక్టరట! కాంపౌండరు (ఆక్టును రద్దు చేయమని బిల్లు ప్రతిపాదించిన వారు) కంటె డాక్టరునకే ఎపు డేది చేయ దగునో తెలియునట!

కావచ్చును. కాని ఈ పిట్ట కథలు, ఈ దబాయింపులు వాదానికి నిలువవు. క్రిమినల్ లా అమెండుమెంటు వల్లన బాధ పడింది కాంగ్రెసువారే. కాంగ్రెసువారే మంత్రులై యుండగా రద్దుచేయు బిల్లును వీ రెందుకు ప్రతిఘటించుతున్నారు? ఒక్క కాంగ్రెసు సభ్యుడైనా నోరు మెదల్పకుండా వ్యతిరేకంగా ఎందుకు ఓటిస్తున్నాడు? ఈ ప్రశ్నలు ప్రతివారికి తోచక మానవు. ఆశ్చర్యం కల్గించక మానవు.

ఇంతే గాదు. ఒక ప్రక్క ఢిల్లీ కేంద్ర శాసన సభలో కాంగ్రెసు సభ్యులు, ప్రభుత్వ సభ్యుడు కొని వచ్చిన సవరణ (క్రిమినల్ లా బిల్లు)కు వ్యతిరేకిస్తున్నారు. మరొక ప్రక్క ఇక్కడ మద్రాసు ప్రభుత్వమే దాన్ని రద్దుగాకుండా ప్రతిఘటిస్తోంది. ఇది మరీ ఆశ్చర్యకర విషయం. కాని కొందరికి దీనిలో 'వైపరీత్యం' కన్పడటం లేదు. "లోతు తరచి చూచిన" వారికిది సమంజసం గానే కన్పడుతున్నదట! కాంగ్రెసు ప్రభుత్వ రక్షణ కిచట రద్దుచేయుట లేదట: పర ప్రభుత్వాన్ని బలహీనపరచడానికి అచట ప్రతిఘటిస్తున్నారట: ఏమి వాదం? బుద్ధులు పెడ తలలు పట్టేటప్పటికి, కేంద్ర శాసన సభలోని విషపు గుళిక, మద్రాసు శాసన సభలో అమృత తుల్యమౌతున్నది.

కాని క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టును రద్దుపరచవలసిన అవసరం లేదా? రద్దుపరుస్తామని కాంగ్రెసు ప్రణాళిక చెప్పుట లేదా? నిర్బంధ విధానము లన్నీ రద్దుపఱచాలెనని 1937 ఫిబ్రవరి 28 వ తేదీన జరిగిన వర్కింగు కమిటీ సైతం చెప్పలేదా? అన్నియు నిజమే. "కాని.... ఇది సమయం కాదు. ఇది ప్రభుత్వాన్ని క్లిష్టపరచడానికి తెచ్చిన బిల్లు" అంటారు ప్రధాని గారు.

ఈ మాటలలో అర్థము లేదు, వాద మంతకన్నా లేదు. ఇందులో గోచరించేది ఒక మహా భయంకర దృశ్యం. అది నైతిక పతనం! సంస్కరణ తత్వానికి కట్టుబడి పోరాటాన్ని విడిచి సామ్రాజ్య వాదులతో చేతుల గలిపే భయంకర విషాద దృశ్యం. కాని అట్టి పరిస్థితికి మంత్రి వర్గాన్ని పోనిస్తామా? పోనీయరాదనే ఈ విషాద విలాపం - హెచ్చరిక.

మొదట కాంగ్రెసే ఈ చట్టాన్ని రూపు మాపుటకు పూనుకోవాల్సింది. మధ్య పరగణాలలో దీనికి కాంగ్రెసు మంత్రులు ప్రయత్నించారు. సరిహద్దులో ఈ విషయమై మన మంత్రులు కృషి సల్పారు. వైస్రాయి అడ్డు పెట్టాడక్కడ. కాని ఇచట ఆ ప్రయత్నమే చేయలేదు.

కాంగ్రెసేతర సభ్యుడు ఈబిల్లును తీసుకు వచ్చాడు. అందుచే, తమ ప్రతిష్టకేమి భంగం వచ్చింది? కాంగ్రెసేతర సభ్యుడు తీసుకవచ్చిన ప్రతిదానిని ప్రతి ఘటించాలా? అలాంటి అవసరం ఏముంది? ఒక నాడు జాతీయ విద్రోహులైన వారెందరో పదవులకై కాంగ్రెసులో చేరు చున్నప్పుడు వారిలో 'హృదయ పరివర్తనము' కల్గిందని సంతృప్తి పడే పెద్దలు, ఈ నాడు కూడ అలా ఎందుకు తలచరాదు? ఏ సభ్యుడు తెస్తేనేం. ఒక 'పీడ వదలి పోతుందని సంతోషించ రాదూ? కాంగ్రెసు మంత్రులపై కక్ష చేత బ్రిటిష్ సామ్రాజ్య నిరంకుశ ఆయుధాలను జస్టిస్ వారే లాగి వేయడానికి సహాయపడితే, వారి గొయ్యి వారే త్రవ్వుకొంటున్నారని కాంగ్రెసు మంత్రిత్వం ఎందుకు తలచ రాదు.

కాదు. ఇది 'హిందీ ప్రతి కూలత' పేరిట ఆందోళన చేసే వారిని అరికట్టడానికి ఏర్పుతున్నా మంటారా? అయితే పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం అన్నట్లు వీరికీ ఆయుధమే కావలెనా?

హిందీ పేరిట ప్రజా తంత్ర ప్రభుత్వాన్ని (కాంగ్రెసు) కలవర పెట్ట దలచిన వారిని శిక్షించ వలసిందే. ఎవరు కాదంటారు? కార్మికర్షక రాజ్యాన్ని - రష్యాను - కూల దోయడానికి ప్రయత్నించిన విద్రోహులను రష్యాలో శిక్షించడంలా? అలాగే విద్రోహులను శిక్షించ వచ్చు. కాని ఏ ఆయుధముతో?

క్రిమినల్ లా అమెండుమెంటు బిల్లు ప్రజలచే తిరస్కరింపబడింది 1935 కేంద్ర శాసన సభలో. కాని విద్రోహులగు స్టేట్ కౌన్సిల్ సభ్యులతో వైస్రాయి దానిని ప్యాస్ చేశాడు. ఇలాంటి బ్రిటిష్ సామ్రాజ్యపు "ప్రత్యేక శాసనం", ఉఫ్ అంటే ఎగిరిపోయే ఆంటీ హిందీవాలాలపై ఉపయోగించడాని కని ఉంచాలా? దానికి సాధారణ చట్టాలు చాలవా?

మరి యొక మాట మనం మఱచిపోరాదు. ఈనాడు మన 'నిజమైన' ప్రభుత్వం ఇంకా రాలేదు. ఫోర్టు సెంట్ జార్జి కోటపై ఇంకా బ్రిటిష్ పతాకం ఎగురుతూనే ఉంది. బ్రిటిష్ వారు నిర్మించిన రాజ్యాంగంలోని మేడిపండు వంటి స్వరాజ్యానికే మనం అధిపతులం. కాబట్టి మన లక్ష్యం చేరాలంటే బ్రిటిష్‌వారి నిర్బంధ చట్టా లన్నీ రద్దు చేయాలి. అంతే కాని ఆచట్టాలనే మనం ఉపయోగించి సామ్రాజ్య వాదులను బలపఱచరాదు. ఈనాడు ఇది మనకు 'ఆంటీ హిందీ' వారిపై ఉపయోగించవలసి వస్తే, రేపు బ్రిటిష్‌వారికి కాంగ్రెసువారి 'అల్లరు'లను అణచవానికి ఇదే ఉపయోగిస్తుంది.

ఇది ఉంటే మాత్రం నష్ట మేమిటి? దీన్ని కాంగ్రెసు మంత్రులు "బ్రుష్సు పట్టేటట్లు, మ్యూజియంలో పెట్టేటట్లు "చేయవచ్చును గదా అంటారు కొందరు. 11 రాష్ట్రాలలో 7 రాష్ట్రాలలోనే కాంగ్రెసు ప్రభుత్వం వచ్చింది. మిగిలిన నాల్గు రాష్ట్రాలలో ముఖ్యంగా పంజాబు బెంగాలులలో ఈ చట్టాన్ని ఉపయోగించి కొని దుర్భర నిర్బంధ విధానాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెసు రాష్ట్రాలలో ఈ చట్టాన్ని రద్దు చేయకుండుటే గాక, పైగా రద్దు చేయుటను ప్రతి ఘటించి, ఆ నాల్గు రాష్ట్రాలలోనూ, "మీరు ఈ చట్టాన్ని రద్దు చేయండయ్యా" అని ఏ మొగంతో ప్రశ్నిస్తాము? "మీరు దానిని ఉపయోగిస్తున్నారు మీ ప్రతి కక్షుల మీద, మేమూ మా ప్రభుత్వాన్ని పడద్రోయ దలచిన కాంగ్రెసు వారిమీద దీని నుపయోగించాం." అంటూ ఏ ఫజ్లుల్ హక్కో, ఏ సికందర్ హయత్ ఖానో ప్రశ్నిస్తే ఏమి జవాబు చెబుతాం? అంత దూరం ఎందుకు? కేంద్ర శాసన సభలో అపహాస్యాల పాలయినది ఇందువలననే గదా? "నా యిల్లు నేను తగలబెట్టు కొన్నాను, నీ యిల్లు కూడా తగలవితే నేనా బాధ్యుణ్ణి?" అంటే ఎంత అర్థ ముంటుందో, ఒక్క కాంగ్రెసు రాష్ట్రాలలో ఈ చట్టాన్ని ఉపయోగించక పోయినా, రద్దు చేయకపోతే, అంతే అర్థ ముంటుంది. తక్కిన రాష్ట్రాలలో ఆందోళన చేయటానికే అవకాశం లేకుండా పోతుంది.

పోనీ వైస్రాయి, గవర్నర్లు దీనికడ్డు వస్తారని భయం ఉందా? ఇదీ రాజకీయ ఖైదీల సమస్య వలెనే ఆందోళన చేసి నెగ్గించుకోవలసింది. ప్రజా బలం, ప్రజా ఆందోళన లేనిదే, ఈ నూతన రాజ్యాంగం క్రింద కాంగ్రెసు మంత్రులు ఒక్కక్షణం పదవులలో ఉండలేరు. ఏమాత్రం అభివృద్ధి కరమైన కార్యం చేయబోయినా, గవర్నర్ల వైస్రాయిల ప్రత్యేక అధికారాలు అడ్డు వస్తాయి. కాని ప్రజా బలానికి ఝడిసి, తను అంతర్జాతీయ రాజకీయ పరిస్థితుల ననుసరించి, వారు లొంగక తప్పదు. అలాంటప్పుడు ఈ క్రిమినల్ లా అమెండుమెంటు బిల్లును రద్దు పరచనీయకుండా ఉండటంలో కాంగ్రెసు ప్రభుత్వం అవలంచించిన వైఖరి ఏ మాత్రం తృప్తికరంగా లేదు.

"ఈనాడు మనం రద్దుపరుస్తాం. రేపు జస్టిస్‌వాళ్ళో, మరొకరో వస్తే ఇంత కంటే నిర్బంధ శాసనాలు గావించరా?" అని వేదాంతం బోధిస్తున్నారు కొందరు పెద్దలు. కాంగ్రెస్ మంత్రులు పోయాక తిరిగి నిర్బంధ విధానం చెలరేగుతుంది కదా? ఆనాడు మళ్ళా జైళ్ళకు వెళ్ళవలసి వస్తుంది కదా? ఈనాడే రాజకీయ ఖయిదీల విడవడం ఎందుకు? ఆనాడు మరల పత్రికలకు ధరావతులు కట్టవలెను గదా? ఈనాడే కృష్ణా పత్రికకు కాంగ్రెసు ప్రభుత్వం ధరావతు వాపసు చేయడం దేనికి? ఈ వాదంలో అర్థంలేదు. ఇపుడు మన కర్తవ్యం నిర్బంధ చట్టాలను రద్దు గావించి సామ్రాజ్యవాదుల్ని బలహీనపరచడం. రేపు తిరిగి ఇలాంటి శాసనాలే చేస్తా రంటారా, దిఅ ప్రజల్ని కావలసినంత చైతన్యపరుస్తుంది. "ఇదిగో, మే మానాడు రద్దుపరచిన ఈచట్టాన్ని ప్రజల సమ్మతి లేకుండానే మళ్ళీ ప్యాస్ చేస్తున్నారు. సామ్రాజ్య వాదుల నిరంకుశ విధానానికి చిహ్నం ఇదిగో" అంటూ ఆనాడు ప్రచారం చేయొచ్చు. ప్రజా పోరాటాన్ని వృద్ధిపఱచవచ్చు.

ఏవిధంగా చూచినా ఈ బిల్లును రద్దుపఱచక ఉండటంలో వాదం లేదు. అర్థము లేదు, వివేకమూ లేదు, దూరాలోచనా అంతకు ముందే కన్పించదు.

క్రొత్త పట్టణంపై నిషేధం తొలగించక పోవుటకన్న, వాల్లీ వాలాను అరస్టు చేయుటకన్న, గాంధిగారి రాజనీతి మంజరి వంటి పుస్తకలపై నిషేధం తొలగించక పోవుటకన్న, ప్రజా సేవకుల వెంబట సి. ఐ. డి. లను రద్దు చేయక పోవుటకన్న, క్రొత్తగా 'రష్యా విప్లవం' అనే గ్రంథాన్ని నిషేధించుట కన్న, ఈ క్రిమినల్ లా అమెండుమెంటును రద్దు పరచే బిల్లును కాంగ్రెసు మంత్రి వర్గం ఎదిరించుట విషాద కరం. విషాద కరమే గాదు ఆలోచింప వలసిన విషయం. పౌర స్వాతంత్ర్యం కోరే వారందరూ, కాంగ్రెసు క్షేమాన్ని కోరే వారందరూ ఆందోళన చేయాలి. ఈ చట్టాన్ని త్వరలో రద్దు గావించేటట్లు చేయాలి. కాని "అయ్యో, మంత్రి వర్గమా!" అని పెదవి విరచి మాత్రం ఊరుకుంటే లాభం లేదు,

మన రాజకీయాలు.

పంజాబులో ఘోరనిర్బంధ విధానం

అరెస్టులు—ఇంటర్న్‌మెంటులు—పత్రికలపై ధరావతులు
రైతు సంఘాలపై పోలీసు రిపోర్టు—కమలాదేవి అరెస్టు.

ఎందుకీ మెత్తదనం?

మదరాసు రాజధానిలో కాంగ్రెసు మంత్రులు అధికారానికి వచ్చి సంవత్సరం పైగా అయింది. 1937—38 వ సంవత్సరపు మదరాసు ప్రభుత్వ పరిపాలనా నివేదిక మొన్ననే ప్రకటించబడింది. ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘం వారి యాజమాన్యమున ఇంచుమించు ఆంధ్ర జిల్లా లన్నిటిలోనూ దిగ్విజయంగా సాగిన రైతు యాత్రను గురించి ఆ నివేదికలో చిత్రమైన లెక్కలూ, వాటిపై అంత కంటె చిత్రమైన అభిప్రాయాలు ఈయబడ్డాయి. ఈ యాత్ర ఆంధ్రదేశంలో 15 రోజులు సాగిందట! విశాఖపట్నం, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల యందలి "కొన్ని గ్రామాలలో" ప్రచారం చేసినదట! ఆ గ్రామాలలో ప్రజల దృష్టిని "కొంత" ఆకర్షించినదట! జమీందారీ విధాన నాశనం మొదలైన విప్లవకరమైన సంస్కరణలు "యీ యాత్ర"లో ప్రచారం చేయబడినవట! ఈ వివరాలన్నీ క్రిమినల్ రిపోర్టుగా ప్రకటించబడ్డాయి.

కాని, ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘంవారి నివేదిక ప్రకారం, రైతు యాత్ర ఉత్తర, దక్షిణ విశాఖపట్నం జిల్లాలలో 3-7-37 మొదలు 24-7-37 వరకును: తూ. గోదావరి జిల్లాలో 24-7-37 మొదలు 8-8-37 వరకును; ప.గోదావరిలో 9-8-37 మొదలు 23-8-37 వరకును; కృష్ణాజిల్లాలో 24-8-37 మొదలు 7-9-37 వరకును: గుంటూరు జిల్లాలో 10-9-37 మొదలు 23-9-37 వరకు (రెండు దళములు) ను; నెల్లూరు జిల్లాలో 25-8-37 మొదలు 1-10-37 వరకు మొదటి సారియు, 28-2-38 మొదలు 21-3-38 వరకు రెండవ సారియును; కర్నూలుజిల్లాలో 16-2-38 మొదలు 20-2-38 వరకును; చెంగల్పట్టు జిల్లాలో 21-3-38 మొదలు 26-3-38 వరకును, మొత్తం 130 రోజులు యాత్ర సాగింది. కాలి నడకను 1512 మైళ్ళు ప్రయాణం చేశారు. 525 గ్రామాలు స్వయంగావెళ్ళి, దాదాపు 25,000 ప్రజల సంతకాలు గల 800 దరఖాస్తులను యాత్రికులు పోగుచేసుకొని వచ్చారు. దా దా పు 4,50,000 మంది ప్రజలు వీరి సభలకు హాజరియారు.

పై వివరాలు 27-3-38 తేదీని రైతుయాత్రా దళాధిపతులు మదరాసు ప్రధానిగారికి సమర్పించిన మెమొరాండంలో ఈయబడి ఉన్నాయి. కాని, పరిపాలనా నివేదిక ప్రకారం యీ విషయాలన్నీ అబద్ధము లైనాయి. పోలీసు ఉద్యోగస్థుల రిపోర్టులే "నిఖార్సు" రిపోర్టులుగా ప్రభుత్వం నిర్ణయించింది. సి. ఐ. డి. శాఖవారు కాంగ్రెసు ప్రచారం విషయమై సరియైన ఇన్ఫర్మేషన్ యిచ్చుటకే వారి వెంట తిరుగుతారని రాజగోపాలాచార్యులుగారు చాలా సార్లు సెలవిచ్చారు. ఇట్టి రిపోర్టులే కాబోలు ప్రభుత్వానికి చేర వేసేది! ఈ ఇక శాఖను రద్దు చేస్తే మేలు.

కాని, దీని కంటె గమనించ వలసిన విషయం ఏమంటే, తమ దగ్గర రెండు రిపోర్టులను పెట్టుకొని, ఆంధ్ర జిల్లాలలో రైతాంగము యొక్క హక్కులకై నిరంతరము పోరాడుతూ, రైతు ప్రతి నిధులచే స్థాపించ బడిన ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘం వారి రిపోర్టును త్రోసిపుచ్చి, పోలీసు శాఖవారి తప్పుడు రిపోర్టులను నిజమని నమ్మట రాజగోపాలాచార్యులు గారికి తగని పని! పోలీసు శాఖ యెడల మొదటి నుంచీ వీరు చూపుతూన్న మెత్తదనం పోవాలి.

ఏ యే సభలకు సి. ఐ. డీ. లు వచ్చి రిపోర్టులు తీసుకోవాలి? అని శ్రీ దేవత శ్రీ రామమూర్తి గారు మదరాసు శాసన సభలో అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ, అట్టి ప్రశ్నలకు జవాబిస్తే ప్రజోపయోగమునకు భంగం వాటిల్లు తుంది కాబట్టి జవాబీయుటకు వీల్లేదని రాజాజీగారు చెప్పారు!

అన్నిటి కంటె విచిత్ర మేమంటే, యీ వివరాలన్నీ 'నేరముల శాఖ' నివేదికలో ఒక భాగంగా ప్రకటించడం.

పౌర స్వేచ్ఛ ఎక్కడ?

పంజాబులో, లూధియానా జిల్లా కలెక్టరు రాజద్రోహ నేరమునకు ఎరస్టు చేయబడ్డ మౌలానా హబీబ్—ఉల్—రహిమాన్ గారినీ, అయన కుమారుడు అజీజ్—ఉల్—రహిమాన్ గారినీ, శిక్షించక విడిచి పెట్టుచూ, రెండు వాక్యములు తీర్పులో వ్రాశాడు:

"ఉన్నత స్థానములలో ఉన్న వ్యక్తుల ఉపన్యాసములను సామాన్య పోలీసు కానిస్టేబిల్సు రిపోర్టు చేయుటవల్ల, వారి ఉపన్యాసాలకు తీరని అన్యాయం జరుగుతోంది. ఈ విషయాన్ని గవర్నమెంటు గుర్తించాలి."

ఆ జిల్లాకే చెందిన రతన్‌సింగుగారు రష్యాలో చాలా కాలం ఉండి, స్వదేశానికి వారం రోజుల క్రితం తిరిగి వచ్చాడు. వెంటనే రైలు స్టేషన్‌లో ఆయన్ని పోలీసులు ఎరస్టు చేశారు. జైలు కోటలో ఉంచి, ఎవరినీ చూడనివ్వటం లేదు.

లూధియానా జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి అయిన కామ్రేడ్ హరిసింగ్ ఖండా గారు జాతీయ పతాకోత్సవం జరుపుటకు 'నభా'కు వెళ్ళగా, రైలు స్టేషన్‌లో ఆయనను పోలీసులు ఎరస్టు చేశారు.

పోలీసులను కొట్టి నారనే నేరమునకై జలంధర్ జిల్లా నివాసులైన ముగ్గురు కాంగ్రెసు ప్రచారకులకు కలెక్టరు ఒక్కొక్కరికి 1½ సంవత్సరం కఠిన శిక్ష విధించాడు. శిక్ష విధించాక ఆ ముగ్గురూ కోర్టులో సోషలిస్టు నినాదము లిచ్చారు.

అమృతసర్‌లో రాజద్రోహ నేరం మీద గుర్బాన్ సింగు అను ఆయనకు 6 నెలల కఠిన శిక్ష విధించ బడింది.

లాహోర్‌లో ప్రకటించ బడుతూన్న "అకాలీ పత్రిక" పంజాబ్ రైతుల సత్యాగ్రహాన్ని గురించి 4 వ్యాసములు వ్రాసినందుకు 1000 రూపాయల డిపాజిట్‌ను ప్రభుత్వంవారు స్వాధీన పరచుకొన్నారు. వెంటనే ప్రచురణ కర్త, ప్రెస్ యజమాని ఒక్కొక్కరు రు. 3000 ల చొప్పున తిరిగి సెక్యూరిటీలను డిపాజిట్ చెయ్య వలసిందని నోటీసులు జారీ చేశారు.

పోలీసుల ఉత్తర్వులను ధిక్కరిస్తూ రైతు యాత్రలు సాగించి నందుకు అమృతసర్ స్పెషల్ మెజస్ట్రేటు సర్దార్ తేజాసింగు, ముహార్‌సింగు, సర్దార్ మోహన్ సింగు, ఆశా సింగు గారలకు ఒక్కొక్కరికి ఒక్కొక్క సంవత్సరం జైలు శిక్ష విధించారు.

పంజాబ్ రైతు సంఘ కార్యదర్శి కర్తార్ సింగుగారు 24 గంటలలోగా అమృతసర్ నగరం విడిచి వెళ్ళి పోవాలనిన్నీ, స్వగ్రామం వదలి 12 నెలల వరకూ ఎక్కడికీ కదలకూడదనిన్నీ నోటీసు జారీ చేశారు.

క్రిమినల్ లా అమెండ్‌మెంటు చట్టం (1935) కింద లాహోరు శిక్కు నాయకుడైన సర్దార్ ఇషార్ సింగు గారిని పంజాబ్ పోలీసులు ఎరస్టు చేశారు. ఇది పంజాబు ప్రభుత్వ నిర్బంధ విధానం.

శ్రీనగరం (కాశ్మీర్ సంస్థానం) నుండి వెలువడుతూన్న "హం దరద్"అనే పత్రికలో వ్రాయబడిన ఒక వ్యాసానికి ప్రచురణ కర్త రు. 1500 లూ, ప్రెస్ యజమాన్ని రు. 750 లూ సెక్యూరిటీ చెల్లించవలసినదని నవాబు గారి ప్రభుత్వం ఆర్డరు జారీ చేసింది.

రాజకోట సంస్థాన ప్రజలు సంస్థాన ప్రభుత్వం యొక్క నిరంకుశ పరిపాలనను ఖండించుటకు ఊరేగింపులూ, బహిరంగ సభలు జరుపుకుంటే, లాఠీచార్జి చేసి, 36 గురిని ఎరస్టు చేశారు. 80 మందికి బలమైన గాయాలు తగిలాయి.

ఇందూర్ సంస్థాన ప్రజల పౌరసత్వ హక్కులను సంస్థానాధీశ్వరుడు గుర్తించే వరకు హజారిలాల్ జా డియా అను ఆయన నిరశన వ్రతం చేస్తానని 20 రోజుల నుంచి చేస్తున్నారు.

కట్టక్ (ఒరిస్సా) లో మెడికల్ విద్యార్థులు సాగిస్తూన్న సమ్మె సందర్భంలో పోలీసులు హాస్టల్‌లో ప్రవేశించి, విద్యార్థుల గదులు సోదా చేశారు. కాని "ఉంచుకోరాని" వస్తు వేదీ దొరకలేదు.

మిడ్నపూర్ జైలులో సురేంద్రనాథ బాగ్, ఘటా నాధ్ మన్నా అనే యిద్దరు బెంగాల్ రాజకీయ ఖయిదీలు 15 రోజుల నుంచి నిరాహార వ్రతం చేస్తున్నారు.

బెంగాల్ జైళ్ళలో ఇంకా 316 మంది టెర్రరిస్టు ఖయిదీలు ఉన్నారని శాసన సభలో, ప్రభుత్వ సభ్యుడు తెలియజేశాడు.

సరిహద్దులో బాంబుల వర్షం.

భారత దేశపు పశ్చిమోత్తర సరిహద్దులలో బ్రిటిషువారి సైన్యాలు, నిరంతరంగా తుపాకులూ ఫిరంగులూ ఉపయోగించి, ప్రజల్ను తొంగదీయుటకు

(మిగతా ప్రక్క పేజీలో)

మన రాజకీయాలు.

(5 వ పేజీ తరువాయి)

ప్రయత్నిస్తున్నారు. గ్రామస్థులపై విమానములనుండి బాంబులు వర్షిస్తున్నారు. బ్రిటిషు ప్రభుత్వ సిపాయిలు చూపుతూన్న "ధైర్య సాహసముల"కు ప్రభుత్వం మెచ్చి, బహుమానములు కూడా యిస్తోంది.

గత సంవత్సరం ఇండియా ప్రభుత్వం బడ్జట్ నుండి సుమారు 2 కోట్ల రూపాయలు యిందుకై ప్రత్యేకించింది. ఇది గాక, సరిహద్దు నాయకుల కీయ వలసిన కప్పముతో మొత్తం ప్రతి యేటా 4 కోట్ల రూపాయలు యిందుకు ప్రత్యేకంగా ఖర్చు చేయబడు తున్నాయి.

సరిహద్దు ప్రజలను లొంగదీయుటకు బ్రిటిషు వారు సుమారు 50 సంవత్సరముల నుంచి ప్రయత్ని స్తున్నారు. కాని, సాధ్యపడ్డం లేదు. అక్కడి ప్రజ లకు ప్రాణముల కంటె స్వాతంత్ర్య మంటే తీపి యెక్కువ!

"సరిహద్దు ప్రజలపై బాంబులు ప్రయోగించు టలో ఇండియా గవర్నమెంటు అంతర్జాతీయ న్యాయ శాస్త్రానికి విరుద్ధంగా పోతోంది. బ్రిటిషు ప్రధాని చైనాలో జపాను వారి బాంబు ప్రయోగాలను ఖండించాడే గాని, భారత సైన్యం సరిహద్దు ప్రజలతో గిల్లి కజ్జా తెచ్చుకొనుటను, లేక బ్రిటిషు వారి ప్రాణాలను రక్షించడానికో ఉపయోగించబడుతోంది. భారతీయుల రక్షణకు ఏమాత్రమూ ఉపయోగపడ్డం లేదు." అని అబ్దుల్ ఖయూం (సరిహద్దు ప్రతినిధి) గారు కేంద్ర శాసన సభలో పలికారు.

ఈ మధ్య "హిందూ"పత్రిక తరఫున, స్పెషల్ విలేఖరి ఒకాయన సరిహద్దుకు వెళ్ళి, స్వయంగా పరి స్థితులు పరిశీలించి, అయిదారు వ్యాసములు వ్రాశాడు. ప్రస్తుతం ప్రభుత్వం అవలంబిస్తూన్న దౌర్జన్య విధానం వల్ల యేమాత్రమూ ప్రయోజనం కలుగుట లేదని నిరూపిస్తూ ఆయన అభిప్రాయ మిచ్చాడు.

లండనులో ప్రకటించ బడుతూన్న "మ్యాన్చెస్టర్ గార్డియన్" వంటి మితవాద పత్రికలు సహితం ప్రభుత్వ విధానం యెడల అసంతృప్తి తెలియ జేస్తు న్నాయి. ఆ పత్రిక యీ క్రింద విధంగా వ్రాసింది:

"రష్యా ఏదేశముపైనను దుముకుటకు నేడు పూనుకోలేదు. సైనిక బలంతోనూ, కప్పముల పద్ధతి తోనూ మిళితము చేయబడ్డ విధానం (బ్రిటిషు) పూర్తిగా విఫలమే అయింది. అంతే గాక, ఆఫ్ఘని స్థానం నేడు శాంతియుతంగాను, స్నేహ భావంతోను పోతోంది."

ఈ వాక్యాల యందలి భావం యిప్పటికైనా ఇండియా గవర్నమెంటు గ్రహించి, బాంబుల వర్షంతో సరిహద్దు ప్రజలకు "నాగరికత"ను నేర్పే ప్రయత్నం విడిచిపెట్టితే మంచిది. యీ ధనం, యీ ప్రాణములు భారతీయుల రక్షణకు కాక, బ్రిటిషు సామ్రాజ్యాన్ని బలపరచుకోడానికే, సరిహద్దు ప్రజల స్వాతంత్ర్యాన్ని ధ్వంసం చేయడానికే ఉపయోగ పడుతోంది. కాబట్టి, యీ విషయమై ప్రజలంతా ఆందోళన ప్రారంభించి, ప్రభుత్వ విధానాన్ని ఖండించవలసి యుంటుంది.

కమలాదేవి గారి ఎరస్టు.

తిరువాన్కూరు ప్రభుత్వం యీమధ్య నిర్బంధ విధానానికి నాయకమణి అయింది. శ్రీమతి కమలాదేవి గారు త్రివేండ్రంలో జరుగబోవు అఖిల తిరువాన్కూరు యువజన మహాసభకు అధ్యక్షత వహించడానికి తన సమ్మతిని తెలియజేయగా, 15 రోజుల వరకూ రాకూడదని సంస్థాన ప్రభుత్వోద్యోగులు నిషేధాజ్ఞ ఇచ్చారు.

ఈ మహాసభను యేర్పాటు చేసేవారు బాధ్యత లేకుండా దౌర్జన్యం ప్రోత్సహించే వారు కాబట్టి యిట్టి ఆజ్ఞ జారీ చేయబడుతున్నదని తెలియజేసింది ప్రభుత్వం.

నిత్యమూ దౌర్జన్యాలతో మునిగి తేలుతూన్న తిరువాన్కూరు ప్రభుత్వానికి యెక్కడ చూచినా దౌర్జ న్యమే గోచరించడంలో ఆశ్చర్యం లేదు. కొద్ది రోజు లలో విదేశాలకు ప్రయాణం కాబోతూన్న కమలాదేవి గారు మాత్రం యీ నిరంకుశ ఉత్తరువును ఉల్లంఘిం చడానికే నిశ్చయించుకొని త్రివేండ్రం ప్రవేశించారు. వెంటనే పోలీసులు ఎరస్టు చేశారు. ఆమెను ఆహ్వా నించుటకు వచ్చిన వేలకొలది ప్రజలు "దౌర్జన్య ప్రోత్సా హకులు"గా ప్రభుత్వానికి కనపడక పోవడం నిజంగా ఆశ్చర్యమే! యువజన మహా సభ మాత్రం దిగ్విజ యంగా సాగిపోయింది.

విచారణకు పూర్వం, కమలాదేవిగారు తిరు వాన్కూరు సంస్థాన సరిహద్దులు విడిచిపెట్టి వెళ్ళిపోతే కేసును ఉపసంహరించు కుంటారని మేజస్ట్రేటు



శ్రీమతి కమలాదేవి

తెలియ జేశారు. కాని, ఆమె అందుకు నిరాకరించగా, యిక యేమి లాభం లేదని కనిపెట్టి, సంస్థాన పోలీసులు బ్రిటిష్ ఇండియాలో తిరునల్వేలి పట్టణంలో విడిచిపెట్టి, తిరిగి వచ్చారు! అక్కడి నుంచి శ్రీ కమలాదేవిగారు యువజన మహా సభకు సందేశం పంపుతూ, యీ విధంగా చెప్పారు.

"తీవ్రమైన నిరంకుశ విధానం, ప్రజాఉద్యమాన్ని అణచుటకు ప్రభుత్వం అనుసరిస్తూన్న అసహ్యాకరమైనట్టియు, అనాగరికమైనట్టియు పద్ధతులు—యివి ఉద్యమానికి ద్విగుణీకృతమైన బలం యిస్తున్నాయి. కాని, ఏ ఉద్యమంకూడ ఒక నిర్ణీత కార్య విధానం లేనిదే స్వాతంత్ర్యం సంపాదించ లేదు. అది యింకా స్వరూపం పొంద లేదని చెప్ప వచ్చు. ఇది విచారించ వలసిన విషయం ..."

శ్రీమతి కమలాదేవి గారి సందేశాన్ని ఆచరణలో పెట్టుటకో అన్నట్లుగా, తిరువాన్కూరు సంస్థాన కాంగ్రెసు ప్రభుత్వంపై శాసనోల్లంఘనోద్యమం నడుపుటకు నిశ్చయించినట్లు తెలుస్తోంది. ప్రజాసామాన్యం లోకి యీ ఉద్యమాన్ని తీసుకుపోతే, తప్పకుండా స్వాతంత్ర్య పోరాటం సఫలం అవుతుంది.

కట్టమంచివారి "దేశభక్తి"

ఆంధ్ర విశ్వ విద్యాలయానికి వైస్ ఛాన్సెలర్ పదవిలో ఉన్న కట్టమంచి రామలింగారెడ్డిగారు యీ మధ్య మదరాసులో కాలేజీ విద్యార్థుల సభలో ఉపన్యసిస్తూ సోషలిస్టు, కమ్యూనిస్టు సిద్ధాంతాలను గురించి యీ విధంగా అభిప్రాయ మిచ్చారు.

"సోషలిస్టు సిద్ధాంతాలను ఆచరణలో పెట్టే సోషలిస్టు లెవరూ దేశభక్తులుగా ఉండలేరు....కమ్యూనిజం అనగా, దేశభక్తి లేక పోవడమే."

దేశ భక్తిని గురించి మనం రెడ్డి గారి నుంచి నిజంగా పాఠాలు నేర్చుకోవాలసిందే! ఆయన నిరుటి సంవత్సరం ఆంధ్ర విశ్వ విద్యాలయపు లైబ్రరీలో నుంచి సోషలిస్టు పుస్తకాలు, కమ్యూనిస్టు పుస్తకాలు విద్యార్థుల కందకుండా తన యింటికి తీసుకు పోయి, వెలుతురు సోకకుండా దాచి, యిచ్చివేస్తానని వాగ్దానం చేసి కూడా ఈయక, తన అపారమైన "దేశభక్తి" ని వెల్లడించారు.

ఆ ఉపన్యాసంలోనే శ్రీ రెడ్డి గారు జపాను సామ్రాజ్యవాదులు చైనాపై చేస్తున్న దాడిని సమర్థిస్తూ భారతీయులు చైనాప్రజలయెడల సానుభూతిని చూపుట వల్ల ఎట్టి ప్రయోజనం కలుగదని సెల విచ్చారు. గుంటూరు విద్యార్థుల యెదుట ఈయన ఈ మధ్యనే ఉపన్యసిస్తూ పై ధోరణిలోనే మాట్లాడారు. ప్రపంచ మందలి శాంతికాము లంతా ఏక కంఠంతో జపాన్ వారి ఆక్రమణను, చైనాలో నేడు వారు జరుపుతూన్న దౌష్ట్యాలనూ ఖండిస్తూంటే, జపాన్ యొక్క "నాగరికత"ను స్తుతించడానికి ఈయన ఒక్కడే "దేశభక్తుడు" బయలుదేరాడు! చైనాలో జపాన్‌వారి బాంబు ప్రయోగాలను బ్రిటిషు ప్రధాని ఖండించనైనా ఖండించాడు; కాని రెడ్డి గారు అదీ లేదు. దీనినే ఇంగ్లీషులో More loyal than the king himseef (రాజు గారి కంటె మిన్నగా రాజభక్తి కలిగియుండుట) అంటారు. ఈయనే కాంగ్రెసులో చాలాకాలం సభ్యుడుగా ఉండి, ఆ సంస్థ యొక్క ఆశయం ఏదో తెలుసుకోలేకపోతినని రాజీనామా యిచ్చారు! ఇట్టి వీరు నేడు "దేశభక్తి" ని గురించి నిర్వచనం చేస్తు న్నారు.

కేరళలో ఫెడరేషన్ ప్రతికూలోద్యమం.

కేరళ రాష్ట్రంలో కాంగ్రెసు కమిటీలు, కార్మిక సంఘాలు మొదలైన 16 సామ్రాజ్య ప్రతికూల సంస్థల ప్రతినిధులు తెల్లిచేరీలో సమావేశమై, ఫెడరేషన్‌కు ప్రతికూలంగా తీవ్రమైన ప్రచారం చేయడానికి ఒక ఉప సంఘాన్ని ఎన్నుకొన్నారు. దాని యాజమాన్యమున అనేక బహిరంగ సభలు జరుగుతున్నాయి. క్యాలికట్‌లో వరుసగా నాలుగు బహిరంగ సభలలో ఫెడరేషన్‌కు ప్రతికూలంగా సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకులు చక్కని ఉపన్యాసము లిచ్చారు.

ఫెడరేషన్ రాకుండా దేశమంతటా రాష్ట్ర, జిల్లా కాంగ్రెసు కమిటీలు ప్రచారం చేయవలసిందని హరిపూర్ కాంగ్రెస్ తీర్మానం ఒకటి ఉన్నప్పటికీ, ఒక్క కేరళ రాష్ట్రంలోనే రాష్ట్ర, జిల్లా కాంగ్రెసు కమిటీలు యితర సంస్థలతో కలసి యిందుకు గట్టిగా కృషి చేస్తున్నాయి. యితర రాష్ట్రాలలో కూడా యిందుకు పూనుకోవలసియుంది.

సాగ్జేనాగారి విజ్ఞప్తి.

కేంద్ర శాసన సభలో ప్రభుత్వ సభ్యునిచే ప్రతిపాదింప బడిన యుద్ధ ప్రతికూల ప్రచారపు బిల్లు యెడలనూ, ఇతర విధములుగా ప్రభుత్వం చేస్తూన్న యుద్ధ సన్నాహముల యెడలను అసంతృప్తిని తెలియపరచుటకు యీ నెల 28 వ తేదీ "అఖిల భారత సామ్రాజ్య వాద యుద్ధ ప్రతికూల దినం"గా ప్రకటించ వలసినదని సుభాష్ బోసుగారికి విజ్ఞప్తి చేస్తూ యు. పి. రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు మోహన్ లాల్ సాగ్జేనా గారు టెలిగ్రాం యిచ్చారు.

ఈ విజ్ఞప్తిని బోసుగారు అంగీకరించి, అట్టి దినము ఒకటి ప్రకటించ వలసిన అవసరం నేడు చాలా ఉందని తెలియ జేయాలి.

ప్రాథమిక విద్య నిర్బంధం చేయాలి!

జాతీయ విషయాలు బోధించే విధానం కావాలి!!

బొంబాయి ప్రాథమిక విద్యా చట్టంపై ఒక విమర్శ

శ్రీ పోలేపెద్ది నరసింహమూర్తి

బొంబాయి మంత్రిత్వము క్రిందటి యెసెంబ్లీ సెషన్సులో కొన్ని సవరణలతో కూడుకొనిన 1923 సంవత్సరపు ప్రాథమిక చట్టమును అమల్లోకి తీసుకొని వచ్చినది. ఆ సవరణలను జాగ్రత్తగా పరిశీలించిన ట్లయితే, అవి అతి స్వల్ప సంస్కరణలు మాత్రమే అని విశద మవుతయి. ఆ సంస్కరణలు 1923 సంవత్సరపు చట్టం కంటె అభివృద్ధి దాయకం అని చెప్పు కోబడుతున్నప్పటికీ, దురదృష్టవశాత్తు అవి ప్రజాసామాన్యం యొక్క విద్యా సంబంధమైన కొరతలను తీర్చటమే లేదు.

ఈ చట్టంలోని ప్రధాన బలహీనత యేమిటంటే, నిర్బంధ ప్రాథమికవిద్యకు అవసరమైన యెట్టి స్కీమును గాని ప్రవేశపెట్ట లేదు. అంతే కాకుండా, ఎప్పటికి ప్రాథమిక విద్యా లక్ష్యాన్ని పొంద గల్గుతామో, దానికి సంబంధించిన నిర్ణీతకాల పరిమాణాన్ని కూడ చెప్పి యుండ లేదు.

ఈ విద్యా చట్టమును సమర్థిస్తూ ఉండే నిర్బంధ పద్ధతి, తమ కుఱ్ఱవాళ్ళు యేదో ఒకపని చేసుకొని బత కాలనుకునే తల్లి తండ్రులను అసంతృప్తి పరులను గావించి వారినివ్యతిరేకపరుస్తుందిఅని కొందరంటారు. విద్యలేమి, అవివేకం, యివి రెండును అపాయకరమైన జాడ్యాలు కాబట్టి, వాటి యొక్క నష్టమును, అజ్ఞాన కారణంచేత తెలుసుకోలేని ప్రజలు వ్యతిరేక మవుతారనే అపాయాన్ని కూడ లక్ష్యపెట్టకుండా ఆ విద్యాలేమిని, అజ్ఞానాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు గట్టి ప్రయత్నాలు చేయవలసి యుంది.

ప్రాథమిక విద్యను గరిపే పద్ధతిని గురించి యీ చట్టము పూర్తి మౌనం వహించింది. అక్షర జ్ఞానాన్ని వ్యాపింప చేసేందుకు, చాల సంక్షిప్త పద్ధతితో బ్రిటిషు యింపీరియలిజం యొక్క ప్రాశస్త్యాలను గురించి, దాని లాభదాయక లక్షణాలను గురించి బాలురకు బోధించుట— యీ లక్ష్యాలతో మాత్రమే యింత వరకు ప్రాథమిక విద్య బోధించబడుతున్నది. ఈ పద్ధతంతా లోపభూయిష్టమనియు, తీవ్రంగా మార్చివేయ వలసిన అవసర మున్నదనియు అందరు ఒప్పుకుంటారు. ఈ పనిని కొనసాగించలేక పోయింది యీ నూతన చట్టం. విద్యాశాఖకు రూల్సును తయారు చేసే అధికారా లున్నయి. కాని, రూల్సును తయారు చేసే పద్ధతులలు తెలుపక పోవటం వల్ల, ప్రాథమిక విద్యలోని ప్రధాన సూత్రాల్లో మార్పులేమి చేయబడలేవేమో అని భయపడాలసి వస్తున్నది.


ఈ చట్టం క్రింద ప్రభుత్వానికి సలహా నిచ్చే పనికిగాను ఒక బోర్డు యేర్పరుప బడాలని నియామకం చేశారు. నియామక సూత్రం భద్రంగా ఉంచ బడ్డది. ప్రభుత్వం బోర్డు సభ్యులుగా నలుగురిని నియమిస్తుంది. ఇది కూడ ప్రజా స్వామ్యానికి విరుద్ధమైన ఆచరణ. విషపూరితమైన కుల తత్వ సూత్రం అంగీకరించ బడినది. బోర్డులోని కొంత మంది సభ్యులు కొన్ని ప్రత్యేక తెగలకు చెందియుండాలి అన్నది.

ఈ చట్టం ప్రాథమిక విద్యకు సంబంధించిన లోకల్ బోర్డు అధికారములను లాగేసి ప్రభుత్వానికి అప్పగించింది. నిస్సంశయంగా, ప్రస్తుత దినాలలో విద్య ప్రభుత్వంయొక్క గుత్త (monoply), నిజమైన ప్రజా స్వామ్య విధానంలో అది విద్యార్థునికి సర్వతో ముఖాభి వృద్ధికి తీసుకొని పోవు విజ్ఞానాన్ని గరపటమే కాకుండా, సాంఘిక న్యాయం (social justice) ద్వారా స్వేచ్ఛ, శాంతి, అభివృద్ధి మొదలగు ఉన్నత సూత్రాలను వ్యాపింప చేస్తుంది. కాని యింపీరియలిజం కింద ప్రజామోదం బడసిన మంత్రిత్వముకూడ ఈ ఉన్నతాదర్శములను లభ్య పర్చ లేదు. కనుక, ఈ చట్టం కింద ప్రాథమిక విద్య కేంద్రీకరించ బడవలసి వచ్చి నప్పుడు, కాంగ్రెసు మంత్రివము అధికారం నుంచి తొలగవలసి వచ్చి నట్లయితే, తరువాత అధికారంలోకి వచ్చు మరి యే యితర రియాక్షనరీ ప్రభుత్వమైనను ప్రాథమిక విద్యను అభివృద్ధి, ప్రజా స్వామ్య సూత్రములనుంచి మరల్చి మరల సంకుచిత విధానంలోనికి తీసుకొని వెళ్ళి పడవేయ వచ్చు. ఇంతే కాకుండా యీ చట్టం కింద మునిసిపాలిటీలు ప్రభుత్వ సలహా మీద ఎడ్మినిస్ట్రేటివ్ ఉద్యోగీయులను నియమించవలసి యుంటుంది. ఈ పద్ధతి వాటి రెవిన్యూల మీద అదనపు భారాన్ని పడవేస్తున్నది. ఖర్చు పెట్టిన ధనానికి తగిన లాభము యిదివరకుకంటె యెక్కువ పుంటుందా ఉండదా అనే సంశయం కలుగు తున్నది. ప్రాథమిక విద్యా విధానంలో ప్రస్తుతంలో అధికంగా ఉన్న వృథా ఖర్చును తీసివేయ కల్గుతుందా అనేది కూడ సంశయంగా ఉన్నది.

బొంబాయి కాంగ్రెసు మంత్రిత్వము యీ చట్టములోని లోపములను పూర్తిగా సరి చేయ వలెను. ప్రస్తుత చట్టము, యీ లోపములతోనె ఉండనిచ్చినట్లయితే, కాంగ్రెసు యెన్నిక ప్రణాళిక పూర్తి కాజాలదు. కాంగ్రెసు మంత్రిత్వము కాంగ్రెసు ఆదర్శమును కుంటువడ చేస్తున్నదనే అపఖ్యాతి పొందవలసి యుంటుంది.

యు. పి. కాంగ్రెసు మంత్రిత్వము తన రాష్ట్రములో చాలా చోట్ల ఉచిత నిర్బంధ ప్రాథమికవిద్యను అమలు జరుపుతున్నది. ఈ సమస్యలో ఇది చాల ముందంగ వేస్తున్నది.

మద్రాసు కాంగ్రెసు మంత్రిత్వపు వైఖరిని కన్నులారా గాంచుదాం. దీని విషయంలో బిల్లును ప్రవేశ పెట్టే నిర్ణయం యింకా కలగలా మన మంత్రిత్వానికి, ఇంకా ఉపన్యాసాల ద్వారానే తమ దృక్పథాన్ని, అభిప్రాయాలను వెల్లడించుకోటంలోనే సంతృప్తి చెందు తున్నారు. మన ప్రధానిగారు కొద్ది రోజుల కిందటనే యిచ్చిన ఒకానొక ఉపన్యాసములో చాల అపూర్వమైన అసామాన్యమైన భావ ప్రకటన గావించారు. వారి యుద్దేశ ప్రకారం ప్రాథమిక విద్య



ఖేర్

బొంబాయి ప్రధాన మంత్రి

యీ విధంగా ఉండాలి. గ్రామాల్లోని గ్రామ వాసులకు ప్రాథమిక విద్య గరపటం చాలా చులకన చేశారు. వారుపయోగించే నానా రకపు వస్తువుల ప్రక్కన వాటి పేర్లు రాస్తే చాలన్నారు. ప్రాథమిక విద్య యెంత మూఢునికైనా చాల అలకనగా వచ్చేస్తుం దన్నారు. దీనినే ప్రాథమిక విద్య అంటే, మసి పూసిన నేరేడు కాయ వేరే అక్కర లేదు. కాంగ్రెసు యెన్నిక ప్రణాళికలో పేర్కొనబడిన ప్రాథమిక విద్యకు ప్రధాని గారి దృక్పథం సూచిస్తున్న ప్రాథమిక విద్యకు హస్తిమశకాంతరం ఉన్నది. ప్రధాని గారు యెన్నిక ప్రణాళికలో ఉన్న ప్రాథమిక విద్యా సూత్రమును పోల యుండేటట్టుగా తన దృక్పథాన్ని మార్చుకుంటే కాంగ్రెసు ఆదర్శమును పాటించటం అవుతుంది. ఇటువంటి సమస్యలపై మన మంత్రిత్వము చాల ముందంగ వేయుటకు పూనుకొనవలెను. ధైర్యముతోటి ముందంగ వేస్తున్న ... మంత్రిత్వాలన్ను అనుసరించవలెను.

యూనివర్సిటీ అధికారులు తీర్చని కోర్కెలు

ఆంధ్రవిద్యార్థులు ఆందోళన జేయవలసిన విషయాలు

శ్రీ యం. బసవపున్నయ్య

"ఆంధ్ర విద్యార్థులకే కష్టాలు లేవు" అని యీ మధ్యనే గుంటూరులో రాజాజీ అన్నారు. ఆయన ఆగ్రహించి చేసిన దీనికి పెద్దలు ముఖ్యంగా విద్యార్థుల కష్టాలు తెలియజేస్తే మంచిది. విద్యార్థులకు మిక్కిలి త్వరలో నివారించ వలసిన కష్టాలు యీ క్రింద వివరించ బడినవి.

(1) విద్యార్థులకు యూనివర్సిటీ గవర్నమెంటు పరీక్షలు ఎండలు తీవ్రముగా నుండు వేసవికాలములో జరుగుచున్నాయి. ప్రొద్దుటి పూట 10 నుండి ఒంటిగంట వరకు, మధ్యాహ్నం 2 నుండి 5 వరకు పరీక్ష పత్రాలు వ్రాయుట చాల కష్టమైన పని. పరీక్షలలో కావలాకాయు "వాచర్స్"కే 6 గంటలు ఒకే రీతిగా కూర్చొనుట దుర్లభముగా నుండును. ఇదికాక ఒక్కొక్క ప్రశ్నా పత్రమునకు వ్రాయవలసిన జవాబులు కనీసము 500 పేజీల సారాంశమైన ఉండును. విద్యార్థుల మనోబలము హరించిపోయి యున్నది. నాల్గు కాలేజీలలోని విషయమును, యేళ్ళ తరబడి విద్యార్థులు బోధించు ఉపాధ్యాయులు కూడ, ఒక గంట నేర్పైనను చదివికొనిన గాని మరుసటి రోజున తరగతిలో చెప్పలేరు. ఇది ప్రతి ఉపాధ్యాయుని అనుభవములోని విషయమే. ఇట్టి పరిస్థితిలో ఒక సంవత్సరము, లేక రెండు సంవత్సరములు చెప్పిన పాఠముల సారాంశము అంతయు జ్ఞాపకముంచుకొని దానిని సంతయు 6 గంటలలో కాగితముల మీద పెట్టుట దుష్కరమైన పని. ఈ కష్టమునకు తోడు పరీక్షా సమయమున నుండు భయంకరమైన ఎండలు విద్యార్థి మనోబలమును హరించి నాశనము చేయును. పరీక్షా కాలమును యింకొక ఋతువునకు మార్చుటయే కాక దినమున కొక పరీక్ష యుంచుట వలన యూనివర్సిటీ అధికారులు విద్యార్థులకు ఎంతో సౌఖ్యమును కూర్చినవారగుదురు. పరీక్షా ఫలితములు హెచ్చు వృద్ధి కావచ్చునని నా నమ్మకము. ఈ విషయమును గూర్చి విద్యార్థులీవరకు చాల ప్రయత్నములు చేసినారు. విద్యార్థులకివి యేమాత్రము ఇష్టములేవని తెలిసియున్నను అధికారులీ పద్ధతిని యింకను ఉంచుట చాల శోచనీయము. ధన వ్యయమని రెడ్డిగారు యీ విషయమును రెండు మూడు సార్లు 'సెనేటు'నందు త్రోసిపైచినట్లు తెలిసినది. [అసలు కావలాకాయు (Watchers) వారికి దినమునకు 4 రూ. చొప్పున రెండేసి పరీక్షలు జరుపుట కష్టము రెండు పరీక్షలకు రెండు రోజులకు 8 రూ. చొప్పున ఖర్చగునని వారి యభిప్రాయము] దీనిని గురించి ఒక విషయము తెలిసికొన వలసి యున్నది. కావలాకాయుట, వైస్ ఛాన్సలర్ పదవివలె గౌరవనీయమగు పనియేగాని జీతములతో ఉంచవలసినది కాదు. కాని ఆంధ్రా యూనివర్సిటీయందు రెండు పదవులకును జీతములుంచుట పరిపాటిగా నున్నది. ఇట్టి పరిస్థితులలో కావలా కాయువారికి ఒక దినమునకు 6 గంటలకు యిచ్చు జీతమే రెండు దినములకు ఆరు గంటలకు యిచ్చి విద్యార్థుల యొక్క కష్టములను బాపవలయును.

(2) ప్రశ్నా పత్రముల కూర్పు (Setting of question Papers) చాల అసంతృప్తిగా జరుగుచున్నది. విద్యార్థులకు నిర్ణయించబడిన స్టాండర్డును మించి అనేకసార్లు ప్రశ్నలు కూర్చబడినవి. ఈవిషయము యింతవరకు మేము పత్రికలలో అధికారులకు నివేదించుచున్నను ఏ మార్పు కూడ జరుగలేదు. విద్యార్థుల జ్ఞానాభివృద్ధి ఒక్క సంవత్సరము లోనే గొప్ప స్థితిలోనికి వచ్చుననుకొనుట పొరపాటు. జ్ఞానము క్రమాభివృద్ధి చెందును.

ఈ ప్రశ్నలు కూర్చుట యందు "బి. ఏ. టెక్నికలు" వారికి తగిన లోపము కలుగుచున్నది. జామెట్రీ సిలబస్ ప్రకారం 20 థీరమ్స్ జరుగవలసి యుండ దాదాపు 80 థీరమ్సునుండి ప్రశ్నలు కూర్చబడుచున్నవి. ఈ విషయమును యూనివర్సిటీ అధికారులు ఆలోచించి తప్పక కష్టములు పోగొట్టవలయును. కళాశాలలలోను పాఠశాలలలోను ఉన్న ఉపాధ్యాయులు ప్రశ్నా పత్రములు కూర్చక యితరులు కూర్చుచున్నందున యీ కష్టములు తఱచు కలుగుచున్నవి.

(3) పరీక్షకు పంపక పోవుట (detention) అనే పద్ధతి మన యూనివర్సిటీ యందు చాల విచారకరమైన విషయము. మొట్టమొదట డిటైన్ చేయబడి పిదప ఆ పరీక్షకే పంపబడిన వారు చాలా మంచి మార్కులతో ఉత్తీర్ణులగుట చాల మందికి తెలిసిన విషయము. సంవత్సరపు జీతము పరీక్షకు పంపని యెడల వృధాయైన దన్నమాటే. ఈ కొరడాతో భయపెట్టు పద్ధతిని మన యూనివర్సిటీ ముఖ్యముగా నిర్మూలింప జేయవలెను. ఈ పద్ధతి యుండుట మూలమున గురువునకు శిష్యుని మీదగల బాధ్యత పూర్తిగా తొలగింపబడుచున్నది. జీతపు రాళ్ళకొఱకే ఉపాధ్యాయులుండుట చాల విచారకరము. ఇదికాక యీ కొరడా మూలమున యింకొక అరిష్టము కూడ కలదు. విద్యాలయాధికారులు కొంత మంది యీ కొరడాతో భయపెట్టి విద్యార్థుల స్వతంత్రాభిప్రాయములను అరికట్టుచున్నారు. జాతీయ పొద్దను పోషించుకొనుటకై కాలేజీల పెట్టుబడిదారీ వర్గమునకు, వారి దేశద్రోహాది ప్రాయములకు తలయొగ్గి భావి భారత పౌరులు కాబోవు విద్యార్థుల స్వతంత్రాభిప్రాయముల నరికట్టుట చాల దుర్మార్గము. ఇట్టి పరిస్థితులలో గురుకుల వాతావరణమెట్లు పోసగునో రైట్ ఆనరబుల్ శాస్త్రిగారికే తెలియును యువకుల వేడిరక్తమును శీతలము గావించుచే నేటియూనివర్సిటీల పనియై యున్నట్లున్నది. ఈ దుర్వ్యాపారమును అధికారులు తప్పక పోగొట్టవలెను. లేనియెడల నేటి యుపాధ్యాయుల బానిస తత్వమే విద్యార్థులకు కూడ అంటుకొని వదలిపెట్టదు.

(4) నేటి ఆంధ్రా యూనివర్సిటీ పరీక్షలు కొలత పాత్రలవలె నున్నవి. ప్రతి వత్సరము నూటికి 45 మందినో లేక 50 మందినో కృతార్థులను చేయవలెనట. ఎప్పుడైన విద్యార్థులలో చాల మంది కృతార్థులైన వారిలో కొంత మందిని తప్పక పరీక్షలో తప్పించవలయునని వారి యభిప్రాయము కాబోలు. ఇట్టి కొలతపాత్ర పద్ధతి చాల తెలివితక్కువ యైనది. ఈ పద్ధతిని మన యూనివర్సిటీ నుండి తక్షణమే తొలగించవలెను. విద్యార్థుల కృతార్థతనుబట్టి కృతార్థతా సంఖ్య (Percentage of passes) ఉండవలెనుగాని, యింకొక రీతిని బట్టి యుండరాదు.

(5) కాలేజీలలో తెలుగు, యింగ్లీషు పుస్తకముల ధర చాల ఎక్కువగా నున్నది. తెలుగు ఇంగ్లీషు పుస్తకములను చాల చౌకగ ముద్రించి యిప్పటికంటె చాల తక్కువ ధరలకు విక్రయించవచ్చును. సాధారణాదాయము గల విద్యార్థికి నేటి ధరలు అందుబాటులో లేవు. ఈ విషయమును గూర్చి యూనివర్సిటీ అధికారులు తగు తీవ్రచర్య తీసుకొని విద్యయొక్క ఖరీదును తగ్గింప ప్రయత్నించవలెను.

(6) నేడు విద్యార్థులకు పరీక్షా వేతనములు (Examination fees') చాల అధికముగా నున్నవి. కావలా కాయువారికి జీతములిచ్చుట అనవసరము. ఇంకను ఖర్చులలో అనేక దుర్వ్యయములగుచున్నవి. ఈ అనవసర ఖర్చులన్నిటిని తొలగించి పరీక్షా వేతనములు తక్కువ నుండునట్లు చేయవలయును.

(7) హిందూదేశమున చాల విశ్వవిద్యాలయములలో మిలిటరీ శిక్షణ (University Training corps) ఉండుటయు ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు లేకుండుటయు చాల విచారకరము. ప్రతి యువకునికి సైనిక శిక్షణ మిక్కిలి యవసరమని నేటి హిందూదేశ పరిస్థితులలో చెప్పనవసరము లేదు. ఈ విషయమును గూర్చి యింతకు పూర్వము కొలది ప్రయత్నములు జరిగినవి. కాని ఏమియు ఫలము లేకపోయినది. దీనిని గూర్చి యూనివర్సిటీ అధికారులు తీవ్రమైన ప్రయత్నము చేయవలెను. విద్యార్థులందరు కూడ యీ విషయమున బాగుగ ప్రయత్నముచేసి ఆంధ్ర విశ్వ విద్యాలయమునకున్న లోటును పోగొట్ట ప్రయత్నింపవలెను.

(8) కాలేజీల యధికారుల పరిపాలనలో చాల చోట్ల లోపములు అన్యాయాచరణలు ఉన్నట్లు తెలియుచున్నది. విద్యార్థులు నిస్సహాయులు. వారేమి చేసినను తప్పుగ పరిగణింపబడుచున్నది. అధికారుల అన్యాయములు బయల్వెట్టుటకు ప్రయత్నించిన "ప్రవర్తన చెడ్డది" (conduct bad) అని సర్టిఫికేటు కట్టిని ప్రయోగించిరి. ఇట్టి విషయములనేక కళాశాలలో జరిగినవి. విద్యార్థికి ఉపాధ్యాయుని యందు గురుభావము కలుగునట్లు ప్రయత్నింపవలెను. కాని బానిసతత్వము నవలంబింప చేయుట చాల చెడ్డ పని. ఇట్టి అవకతవకలు కాలేజీ పరిపాలనలో ఉండకుండ జేయుటకు యూనివర్సిటీ అధికారులు సహాయము చేయగలరని మా నమ్మిక. కాని యింతకుముందు వైస్-ఛాన్సలరుగారికి విద్యార్థుల కష్టములను అన్నీ నివేదింపగా కాలేజీల పరిపాలనలో తమకు జోక్యము లేదన్నారట. ఇకనుండి యైనను పరిస్థితుల నట్లుండనీయక యూనివర్సిటీ అధికారులు కాలేజీ పాలనమున జరిగెడి అన్యాయములను తొలగించుటకు ప్రయత్నించవలెను.

ఈ మధ్య సి. ఆర్. రెడ్డిగారు గుంటూరు వెళ్ళినపుడు అచటి ఏ. సి. కాలేజీ విద్యార్థులు యిలాటి కష్టాలను నివేదించు కొన్నారట. అందుమీద రెడ్డిగారు కోపగించి, తమకు యీ విధముగా కష్టములను నివేదించుట అమర్యాద చేయుట అని చెప్పినారట. యూనివర్సిటీ యధికారి యగుటచే యూనివర్సిటీ యందలి ప్రతి విషయమును తెలిసియే యుండును. ఇట్టి పరిస్థితుల యందు రెడ్డిగార్కి అమర్యాద జరిగిన దెట్లో సాధారణ జ్ఞానుల కెవ్వరికిని బోధపడదు. గుంటూరు విద్యార్థులకు రెడ్డిగారికి అమర్యాద చేయవలెనని తలంపేమియు లేనటుల వారి ప్రవర్తన మూలముననే తెలియును. ఇంకనైనను తామన్నమాటం సామరస్యమును రెడ్డిగారు యింకొకతూరి యాలోచించ కొనవలయునని ప్రార్థన.

సెప్టెంబర్ 1 అఖిల భారత దినోత్సవము.

రైతులహక్కులను ఆనాడు వెల్లడించాలి.

ప్రతి పల్లెలో రైతు సభలు జరగాలి.

మూడవ అఖిలభారత రైతు దినోత్సవమగు 1—9—1938 వ తేదీ సమీపించుచున్నది. అది యావద్భారత రైతాంగమునకు పండుగ దినము. తన దుర్భర దారిద్ర్య స్థితిని పోగొట్టుకొనుటకు భారతదేశ రైతాంగ మంతయు దీక్ష వహించవలసిన దినము: ఐకమత్యంతో తమ ఆర్థిక — రాజకీయ స్వాతంత్ర్య సంఘమును పూరించు దినము. ఆనాడు రైతులెల్లరు గ్రామ గ్రామమున సభలు జరిపి, తమ హక్కులను గూర్చియు, అత్యవసర కోర్కెలను గూర్చియు వెల్లడి చేయవలసి యున్నది. మనకు నేడు అత్యవసరమైన కనీసపు కోర్కెలను రాష్ట్రీ రైతు యాత్రాదళము వారిచే ప్రధాన మంత్రిగారికి సమర్పింపబడిన మెమోరాండంలో వివరింపబడినవి. రాష్ట్రీ కాంగ్రెసు కమిటీవారు కూడా జమీందారీ రైతుల కనీసపు కోర్కెల విషయంలో మనతో ఏకీభవించు చున్నారు. కాబట్టి కాంగ్రెసు కమిటీల సహాయం కూడా మనకు లభింపగలదు. మన కృషియైననే మన మంత్రివర్గము వారి సహాయం కూడా ఆధారపడి యుండును.

కాబట్టి, సెప్టెంబరు 1 వ తేదీని ఆంధ్ర జిల్లాల యందలి రైతు వెల్లరు సభలలో యీ క్రింది తీర్మానములను, రైతు సంఘ కార్యాలయమునకు, కాంగ్రెసు కమిటీ కార్యాలయమునకు, మదరాసు ప్రభుత్వ కార్యదర్శికి పంపగోరెదను.

1. "ది 27-3-38 వ తేదీని ఆంధ్ర రాష్ట్రీ రైతు రక్షణ యాత్రాదళము వారిచే ప్రధాన మంత్రిగారికి సమర్పింపబడిన మెమోరాండం లోని రైతుల యొక్కయు, వ్యవసాయ కూలీల యొక్కయు కనీసపు కోర్కెలను యీ సభవారు పూర్తిగా ఆమోదించుచూ, సదరు కోర్కెలను వెంటనే చట్టరూపకంగా నెరవేర్పవలెనని మద్రాసు ప్రభుత్వం వారిని కోరుచున్నారు."

2. "ఆం. రా. కాంగ్రెసు ఉపసంఘము వారిచే ప్రభుత్వమునకు నివేదింపబడిన ఎస్టేటు ల్యాండ్ ఆక్టు సవరణ సూచనలతో యీ సభవారు సంపూర్ణముగా ఏకీభవించుచూ, యీ మార్పులను కనీసము నవంబరు ఎసంబ్లీ సమావేశములోనైనా చట్టరూప మొనర్చి, జమీన్ రైతుల కోర్కెలను సఫల మొనర్చవలెనని యీ సభవారు ప్రభుత్వమును కోరుచున్నారు."

3. (ఏ) "తగిన పరపతి సౌకర్యాలు లేక పోవుటచే, మదరాసు ఋణ సహాయచట్టం యొక్క ప్రయోజనమును రైతులు పొందలేక పోవుటేగాక, పరపతి కొరకు అనేక కష్టములకు లోనగుచున్నారు గాన, వెంటనే ప్రభుత్వం వారు స్వయముగా రైతుల అప్పులను తీర్చి తరువాత రైతుల వద్దనుండి వాయిదాలపై రాబట్టుకొనుటకు ఏర్పాటు గావించవలెను."

(బి) జిల్లాలలో ఏర్పరచబడోవు ఋణ పరిష్కార సంఘాలలో రైతు సంఘ ప్రతినిధులు కూడా ఉండునట్లు చూడవలెను.

(సి) ఋణ సహాయ చట్టాన్ని మినహాయింపు ప్రదేశాలకు (excluded areas) కూడా వర్తింప జేయాలనియు, వ్యవసాయ కూలీల ఋణములను కూడా పూర్తిగా రద్దుచేయుచు నవంబరు ఎసంబ్లీ సమావేశంలో శాసనము చేయవలెననియు:

మద్రాసు ప్రభుత్వంవారిని యీ సభవారు కోరుచున్నారు".

4. "ప్రత్యేకాంధ్ర రాష్ట్రీ నిర్మాణమునకై జరుగుచున్న ప్రయత్నములకు యీ సభవారు ఆమోదమును తెల్పుచూ, బ్రిటిషు ప్రభుత్వం యిందుకు వ్యతిరేకమైనను, మద్రాసు ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రీమునుండి వచ్చు రివెన్యూను ఆంధ్ర జిల్లాలకే వినియోగించి, ఆంధ్రుల వాంఛను దీర్చి, తద్వారా ఆంధ్రరాష్ట్రీ నిర్మాణమును పూనుకొనవలెనని మద్రాసు ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు."

కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి.

బెజవాద. అధ్యక్షుడు.

20-8-38. ఆంధ్రరాష్ట్రీ రైతు సంఘం.

కాళీపట్నం.

జమీందారు భూములనుండి తొలగించబడ్డ కాళీపట్నం (ప॥ గోదావరి) రైతుల స్థితి నానాటికి అధోగతి పాలవుతోంది. తినడానికి తిండి, కట్టడానికి గుడ్డలేని హీనస్థితిలో ఉన్నారు. జమీందారుగారు రైతులపై 144 వ సెక్షన్ ప్రయోగింపజేసి అనేక బాధలు పెట్టుచున్నారు.

ఈ సమస్యను గురించి తీవ్రమైన ఆందోళన చేయుటకు కాళీపట్నంలో కాంగ్రెసు శిబిరం ఏర్పాటు చేయబడింది. కామ్రేడ్స్ అల్లూరి సత్యనారాయణ, జొన్నకద్ద రామలింగయ్య, కలిదిండి బంగారం గారలు యితర కాంగ్రెసు వాదులతో కలసి ప్రచారం చేస్తున్నారు. ప్రతిరోజూ చుట్టుపట్ల గ్రామాలలోని ప్రజలలో తీవ్రమైన ప్రబోధం చేస్తున్నారు. యితర గ్రామాలలోని రైతులు కాళీపట్నం రైతుల యందు సంపూర్ణమైన సానుభూతితో ఉన్నారు. పారపాడు అనే గ్రామంలో ఈ నెల 12 వ తేదీన 12 గంటలకు రైతు గీతాలు పాడుకుంటూ సుమారు 500 వందల మంది రైతులు ఊరేగింపును, తరువాత బహిరంగ సభయు జరిపారు. సభకు వేయిమందికి పైగా వచ్చారు. అల్లూరి సత్యనారాయణగారు, జొన్నలగడ్డ రామలింగయ్యగారు, కలిదిండి బంగారంగారు సభలో ఉపన్యసిస్తూ రైతాంగములో ఐకమత్యమును గురించి ఏపులంగా బోధించారు.

మునగాల.

ప॥ కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీవారి యాజమాన్యమున మునగాల ఎస్టేటులో కాంగ్రెసు శిబిరం స్థాపించబడి, జయప్రదంగా సాగుతోంది. శిబిరాన్ని నడుపుటలో శ్రీ ఉప్పల రామయ్య, వెంకట్రామ నర్సయ్యగారలు శ్రద్ధతో పనిచేస్తున్నారు. జిల్లా యువజన సంఘ కార్యదర్శి కాట్రగడ్డ రాజగోపాలరావు, వేములపల్లి ఆంజనేయులు, మోటూరి పరంధామయ్య, యార్లగంటి రామచంద్రరావు గారలు కాంగ్రెసు ప్రచారం తీవ్రంగా చేస్తున్నారు. ప్రజల యిబ్బందులను గురించి ప్రభుత్వోద్యోగులకు అర్జీల మూలంగా తెలియజేయబడింది. అందుపై, ఈనెల 7, 9, 9 తేదీలలో డివిజనల్ డిప్యూటీ సూపరిన్టెంటుగారు మునగాలలో మకాంచేసి, కొన్ని కేసులను విచారించి, స్టేట్మెంట్లు తీసుకొని వెళ్ళిపోయారు. సర్కిల్, సబ్ యిన్స్పెక్టర్లు గ్రామాలలో రైతుల యిబ్బందులను గురించి విచారించ వలసినదిగా పంపారు. కాని, డిప్యూటీ సూపరిన్టెంటుగారు 3 రోజులు మకాంచేసి నప్పటికే, ఒక కేసును గురించి కూడా తీర్పు చెప్పలేదు. పోలీసు ఉద్యోగస్థులు గ్రామాలలో సంచారం చేసేటప్పుడు ఎస్టేటు ఇలాకా మనుష్యుల యిండ్లలో మకాం చేస్తున్నారు. అయినప్పటికీ రైతులు ధైర్యం వహించి సాక్ష్యం యిస్తున్నారు. కాంగ్రెసువారు ప్రచారం ప్రారంభించి నప్పటి నుంచీ రైతులు వందల కొలది కాంగ్రెసులో సభ్యులుగా జేరి, వెట్టిచాకిరీలు చేయుటకు నిరాకరిస్తున్నారు. ఈ కసికొద్దీ జమీందార్లు, మొఖాసాదార్లు కాంగ్రెసు ప్రచారకుల పైనను, ప్రజల పైనను దౌర్జన్యం చేస్తున్నారు. 15-8-38 వ తేదీని, సాయంకాలం 7 గంటలకు నేలమర్రి గ్రామంలో రైతుల ఊరేగింపు జరుగుతోంచే. సుమారు 40 మంది మొఖాసాదార్లు వారిచే నియమింపబడ్డ తుంటరులు బూతులు తిట్టుకుంటూ, వెర్రికేకలు వేస్తూ, లాఠీలతో వచ్చి ప్రజలమీద పడ్డారు. శ్రీ ఆంజనేయులుగారి చేతిలో ఉన్న జాతీయ పతాకాన్ని, సంచినీ మొఖాసాదార్లు పట్టి, గుంజి, చంపుతామని గట్టిగా గెంటివేశారు. మిపాకులు కూడా తీసుకు రావలసిందని కబురు పంపారు, దానితో ప్రజలు భీతిల్లి చెదరిపోయారు. ఆ రాత్రి ప్రాణములు కూడా దక్కవన్నంత అదురు పుట్టింది. మరునాడు మునగాలకు వచ్చి, అక్కడి పోలీసు స్టేషనులో జరిగిన విషయమంతా రిపోర్టు చేశారు, కాని పోలీసులు విచారణ చేయడానికి పోలేదు. అయినప్పటికీ రైతులు భయపడలేదు. 17-8-38 వ తేదీని నేలమర్రి గ్రామములోనే బహిరంగ సభ జరిగింది. మొదటి రోజున ఏ ప్రదేశంలో మొఖాసాదార్లు-తుంటరులు వాలంటీర్లను ప్రజలను హింసించిరో, ఆ ప్రదేశంలోనే సభ ఏర్పాటు చేశారు. కొన్ని వందల మంది సభకు హాజరయ్యారు. ఎదురుగా మొఖాసాదార్లు, వారి తుంటరులు ఉండి భయపెట్టుచున్నప్పటికీ, రైతులు, కూలీలు తండోపతండములుగా వచ్చి, కాంగ్రెసు వారి సందేశమును విన్నారు. రెండు, మూడు గంటలసేపు సభ దిగ్విజయముగా జరిగింది.

రామాపురం, మునగాల ఎస్టేటు లోనిది. ఈ గ్రామానికి నైఋతిమూలన ఉన్న చెఱ్ఱువులో పూర్వంనుండి రైతులు తమ పశువుల్ని మేపుకుంటున్నారు. కాని యిప్పుడు చెరువులో మేసే పశువుల్ని దొడ్లో పెట్టించి రైతులు దౌర్జన్యముగా తన చెరువును మేపుతున్నారని రైతుల మీద జమీందారుగారు కేసు పెట్టేరు. విచారణ నిమిత్తం సర్కిల్ యినస్పెక్టరుగారు రాగా, గ్రామస్థులంతా తమ పశువులు తమ తాతలనాటి నుండి ఆ చెరువులో మేస్తున్నాయని అది వారి హక్కుఅని యేకగ్రీవంగా చెప్పారు.

కాని యిప్పుడు 31 మంది రైతులపై 144 సెక్షను ప్రయోగించి 4 గురు పోలీసుల్ని కావలా ఉంచి పశువులు చెరువుకు వెళ్ళకుండా చేస్తున్నారు.

రైతులు యెంత మొర పెట్టుకున్నా లాభం లేకపోయింది. అందుచేత రైతులు తమ హక్కులను కాపాడు కొనడానికి యీనెల 25 తేదీ సాయం కాలం 5 గం॥ల లోగా రైతులకు చెఱువులో పూర్వము నుండియున్న హక్కును యిప్పించి పశువులు దొడ్లో పెట్టబడినందువల్ల తమకు కలిగిన రు 82-8-0-ల నష్టమును యిప్పించ వలసిందని తమ హక్కులకై పోరాడ నిశ్చయించినామని మునగాల జమీన్ రైతు సంఘాధ్యక్షులైన శ్రీయుత నల్లపాటి వెంకట్రామ నర్సయ్యగారు మరి 49 మంది రైతులు జిల్లా కలెక్టరు, మేజస్ట్రేటుగార్లకు తెలియబరచారు.

కృష్ణాజిల్లా రైతుసంఘం.

పై సంఘం యొక్క తృతీయ వార్షిక నివేదికలో జిల్లారైతుల ఇరిగేషన్ యిబ్బందులను గురించి; జమీందారీ రైతుల కష్టములను గురించి; పెనాల్టీ శిస్తులు, రైతుల ఋణగ్రస్తత ఉద్యోగుల లంచగొండి తనమును గురించి; ఆయకట్టు నజరానా, సొముదాయిక భూముల ఆక్రమణలు, భూమి తనఖా బ్యాంకులు మొదలైన సమస్యలను గురించి, అనేక విషయాలలో కృష్ణాజిల్లా రైతు సంఘం విశేషమైన కృషి చేసింది. ఈ సంఘంలో మొత్తము 12,394 గురు ప్రాథమిక సభ్యులున్నారు. సుమారు 300 గ్రామ రైతు సంఘములు గత సంవత్సరములో స్థాపించబడ్డాయి. ఆంధ్రజిల్లాలలో కృష్ణాజిల్లా రైతు సంఘములోనే ఎక్కువ ప్రాథమిక సభ్యులున్నారు. సంఘాధ్యక్షులైన శ్రీ కామినేని వెంకటప్పయ్యగారు, కార్యదర్శి శ్రీ [illegible] సూర్యనారాయణగారు కృష్ణాజిల్లా రైతు సంఘమునకు చేస్తున్న సేవ ప్రశంసనీయము.

శ్రీకాకుళం.

మా గ్రామరైతులు పన్నుల నిరాకరణోద్యమాన్ని ప్రారంభింప నున్నారని విని శ్రీకాకుళం సబ్ కలెక్టరు అక్కడికివెళ్ళి, రైతులతో సంప్రదించాడు. పాలుపనుండి పి. డబ్ల్యు. డి. అధికార్లు నీటిని సరిగా ఈయనందున, [illegible] యకరములకు 125 యకరములలో మాత్రమే ఊడ్పుట(నాటుట)జరుగుతూన్నారని రైతులు మొఱపెట్టుకున్నారు. దానిపైన సబ్ కలెక్టరు [illegible] ఉన్న పి. డబ్ల్యు. డి. ఉద్యోగస్థులతో [illegible] కావలసిన నీటి సప్లయి [illegible] [illegible]

పాలస్టయిన్ స్వాతంత్ర్య యుద్ధం.

పాలస్టయిన్‌లో ఇపుడు జరిగేదంతా 'అల్లరులు' కాదు. ఆ దశ దాటిపోయింది. బ్రిటిష్ వారు ప్రతి ప్రజా పోరాటాన్ని "అల్లరులనీ, ఘటనలనీ" పిలవడం మామూలే. ఇపుడది ఒక యుద్ధ స్వరూపం దాల్చింది. 'బందిపోటులనీ'; 'దారి దొంగలనీ' పిలువబడే అరబ్బు స్వాతంత్ర్య వీరులు, దిన దినమూ బ్రిటిషు విమాన బలానికి సైనిక బలానికి ఆహుతి యగుచున్నారు.

పాలస్టయిన్ విభజనం.



ఇది విభజనమా? తెగ నరకడమా?

మళ్ళా తలయెత్తిన పాలస్టయిన్ స్వాతంత్ర్య ఉద్యమం ప్రారంభమయి ఆరు నెలలయింది. ఆరు నెలలలోనూ 147 గురు హత్య చేయబడ్డారు. 1062 మంది గాయపడ్డారు. ఒక్కొక్క హత్యకు ఎంతమంది ఉరికంబాల కేగారో? ఒక్కొక్క కలహానికి ఎందరు తుపాకిగుండ్ల కెర అయ్యారో?

మామూలుగా బాంబుల వేయడంవల్ల మరణించే వారి సంఖ్య అలా ఉంచండి. కార్మెల్ పర్వతం వద్ద సైనికులకు, ప్రజలకు జరిగిన యుద్ధంలో, 18 మంది మరణించారు. ఒక అరబు పోలీసును హత్యచేసినందులకు మరొక యూదుడు (పోలీసు) ఉరితీయబడ్డాడు. మరొకడు తన దగ్గర బాంబు ఉంచు కొన్నందుకే ఉరితీయబడ్డాడు. బాంబు ఉంచుకోవడం నేరమైతే ఈ నాడు, ఫ్రాంటియర్‌లో ఎంత మంది బ్రిటిష్ వారిని ఉరి తీయాలో? కాని బ్రిటన్ తాను సమర్థించు కొంటుంది. శత్రువులవద్ద బాంబులు ఉంచరాదు. సత్రువుల నణచడానికి తమవద్ద ఉంచుకోవచ్చు. ఇందులో ఏమీ విపరీతం లేదు. కాని పాలస్టయిన్‌లో బ్రిటిష్ వారి నిరంకుశత్వాన్ని తెలియ జేస్తుంది ఇది.

అరబ్బులు ఎకీర్ వద్ద ఒక యూదుల కుటుంబాన్ని పట్టుకొన్నారు. అందుకోసం బ్రిటిష్ సైనికులు విమాన బలంతో తయారయ్యారు. యుద్ధం సాగింది. ఇంతే గాదు. నేబ్లస్ వద్ద బ్రిటిష్ ఆయుధాలను, ఒక బ్యాంకిని దోచారు. ఆక్రి వద్ద కూడా తీవ్ర యుద్ధం జరుగుతూనే ఉంది. మామూలుగానే హైఫా, జాఫాలలో బాంబుల ప్రేలుడు విన వస్తుంది. కర్ఫ్యూ ఆర్డర్లు జారీ చేయబడినాయి. ఆక్రీ యుద్ధంలో 49 మంది చనిపోయారని ఒక వార్త. కనీసం 60 మంది మరణించి యుంటారని ఇంకొక వార్త. అరబ్బులతో యుద్ధం చేసే సమయంలో, ఒక బ్రిటిష్ విమానం కూలి పడింది. కొందరు చచ్చారు.

రాత్రిపు ముఖ్య పట్టణాలలో కర్ఫ్యూ ఆర్డరును జారీచేశారు. కొన్ని బ్యాంకులను దోచు కొంటారనే భయంవల్ల మూసివేశారు.

హెబ్రాన్‌వద్ద బ్రిటిష్ సైన్యం వృద్ధి చేయబడింది. పర్వత ప్రాంతాలనుండి సాయుధులైన అరబ్బులు బ్రిటిష్ సైనికులను ఎదుర్కొంటున్నారు. ఒక పోస్టాఫీసును తగలబెట్టి ఒక బ్యాంకును దోచుకున్నారు.

ఆక్రి నుంచి సాఫెద్‌కుపోయే దారిలో ముగ్గురు అరబ్బులు హత్య చేయబడ్డారు. టెలావివ్ నగరంవద్ద బస్సుపైన తుపాకి పేలుడం వలన ఒక యూదుడు చనిపోయాడు.

జులై 8వ తేదీన బస్సుపై బాంబు విసిరావని, 12 ఏండ్ల ఒక యూదుబాలికను, మరో 17 ఏండ్ల యూదు యువకుని అరెస్టు చేశారు.

ఈ విధంగా హత్యలు సాగుతూనే ఉన్నాయి తీవ్రయుద్ధం సాగుతూనే ఉంది. అయినా అరబ్బుల స్వాతంత్ర్యం నాశనం చేస్తున్న బ్రిటన్, పాలస్టయిన్ విభజన కమిటీ సమావేశాలు జరుపుతున్నది.

లండన్‌లో పాలస్టయిన్‌ను "విభాగంచేసే సంఘం" కలిసికొంది. ఎరల్‌లిప్టన్ గారినుండి సాక్ష్యం తీసికొంది. కాని బ్రిటన్ ఈ విభజన పద్ధతే మానివేసి, స్వాతంత్ర్యయుద్ధాన్ని ఆపి శాంతి నెలకొల్పడానికై, పాలస్టయిన్‌ను ఒకదెబ్బన దిగమ్రింగే ఉపాయం ఆలోచించు తున్నట్లు తెలుస్తుంది. దీనికి కారణాలు లేకపోలేదు.

పాలస్టయిన్‌వల్ల బ్రిటన్‌కు లాభాలు చాలా ఉన్నాయి. పాలస్టయిన్ ప్రాముఖ్యతకు కారణాలు (1) "మోసల్" ఆయిల్-పైప్ లైను ఉన్న మధ్యధరా సముద్ర అంతిమభాగం ఉంది (2) సూయజ్ కెనాల్ ప్రాముఖ్యత (3) ప్రాచ్య మధ్యధరా సముద్రంలో "బేస్"గా ఉపయోగ పడుతుంది.

అందుకోసమే ఈ నిరంకుశ విధానం తాండవించుచున్నది.

అయితే ఈ నిరంకుశ విధానానికి సామ్రాజ్యంలో అంతటా ఆందోళన హెచ్చింది. ముస్లిం జన సామాన్యం బ్రిటన్ యెడల అసమ్మతి చూపుతున్నది. బ్రిటిష్ సామ్రాజ్యంలో మొత్తం 1000 లక్షల ముస్లిములున్నారు. 'యాంటీ-బ్రిటిష్, పాన్-ఇస్లామిక్' ఉద్యమములో గలిసి ఫ్రెంచి, ఇటలీ, టర్కిష్ ముస్లిముల సహకారంతో బ్రిటన్‌ను గడగడలాడించవచ్చు.

ఈజిప్టు పూర్వపు ప్రధాని నాషాపాషా ఏమీ విప్లవకారుడుకాదు. అయినా ఈయన ఈమధ్య "అరబ్బుల సహాయనిధి" అంటూ మొదలెట్టి 100 పౌనులు గాదోలు తాను చందా ఇచ్చాడు. వాఫ్దిస్టులందరూ ఇదే మాదిరి సహాయం చేయసాగారు.

ఇటలీ సహాయం చేయడం అంటే నిజమయిన సహాయం కాదు. బ్రిటన్‌ను బెదిరించడానికే. ఈ మధ్య బ్రిటన్‌తో సంధి చేసికొన్న ప్రకారం పాలస్టయిన్‌లో ప్రచారం మానివేసింది ఇటలీ. కాని ఈజిప్టులో ఈ ప్రచారం సాగుతోంది. 850 కైరో పోలీసుల "అగ్ని:నాశనము" అనే నిషేధింపబడ్డ, ఫేసిస్టు కరపత్రాలను పట్టుకొన్నారు. ఇలా ఫేసిస్టులు కూడా, పాలస్టయిన్ విషయంలో తమ స్వలాభం కోసం ఆందోళన గావిస్తున్నారు.

మన హిందూదేశంలో కాంగ్రెస్ ఇదివరకే ఎన్నోసార్లు బ్రిటిష్ సామ్రాజ్య తత్వాన్ని ఖండించి, పాలస్టయిన్ స్వాతంత్ర్య యోధులకు సానుభూతి చూపింది. ముస్లిం ప్రజాసామాన్యం కూడ తీవ్రంగా బ్రిటన్‌ను నిరసించు చున్నది. కాని ముస్లింలీగ్ తగిన నాయకత్వం వహించడం లేదు. ఊరు ఈనెల 26 వ తేదీన పాలస్టయిన్ దినము జరుపుకొమ్మని చెప్పింది కాని, తన కార్యక్రమం ఏమిటో చెప్పలేదు. అల్లా బాదు పాలస్టయిన్ కమిటీ తరఫున ముస్లింలు ఇచ్చిన స్టేటుమెంటు చాలా బాగా ఉంది. వారు బ్రిటిష్ వస్తువులను కొనరాదని, బ్రిటిష్ సైన్యాలలో చేరకుండా ప్రబోధం చేయాలని, దర్బారును బహిష్కరించాలని, కార్యక్రమము ఇచ్చారు. కాని ముస్లింలీగ్ ఈ ముస్లిం కమిటీ సలహాలను పాటించలేదు.

అయినా రేపు 26 వ తేదీన జరుగబోయే పాలస్టయిన్ దినోత్సవ సందర్భాన ముస్లిం లీగువారితో, సామ్రాజ్య వాద వ్యతిరేకులందరూ కలిసి బ్రిటిష్ దుర్నీతిని ఖండించాలి. పైన చెప్పిన కార్యక్రమాన్ని బోధించి, పాలస్టయిన్ స్వాతంత్ర్యోద్యమాన్ని, మన ఉద్యమాన్ని పెంపొందించాలి.

ఆంగ్లో — ఇటాలియన్ సంధి భగ్న మయినట్లేనా?

పాలస్టయిన్ స్వాతంత్ర యుద్ధం—3 ఏండ్లలో జపాను ఓటమి—జకోస్లొవేకియా సమస్య—హంగేరీ అలజడి—ఫ్రాంకో జవాబు—ఆంగ్లో-ఇటలీ ఒడంబడిక గతి.

అపజయాలు పాలవుతున్న జపాన్

హాంకోపై దాడి సల్ప దలచిన జపాను కోర్కెలు ఫలించడం లేదు. పైగా 3 వారాల నుండి జపానుకు అద్భుత విజయ చిహ్నమే లేదు. ఈ విషయం జపానులో తగినంత అలజడి కల్గించింది.

చూ—దే.



గోరిల్లా యుద్ధాలలో ప్రవీణుడు.

ఈమధ్యనే జపాను మంత్రివర్గం కలిసింది. అందులో జంగ్-కై-షేక్ ప్రభుత్వాన్ని నాశనం గావించాలనీ. ఆసియాలో అపుడే 'శాంతి' నెలకొల్పబడు తుందనీ తీర్మానించారు. ఇక జపాను జాతీయ శక్తినంతా ప్రోగుచేసి చైనాను జయించడానికి నిశ్చయించారు.

ఇన్నాళ్ళ నుండీ చైనా వారిచే ఆపబడిన జపాను సైనికులు యాంగెట్సీ నదీ దక్షిణతీరాన తీవ్రంగా అగ్నివర్షం కురిపించి, చైనా సైనికులను చీల్చడానికి ప్రయత్నించారు. కాని ప్రయత్నాలు విఫలమయాయి. షెన్సీ, యూనాన్ సరిహద్దుల దాటి లుంఘే రైల్వే పడమట భాగాన్ని కొట్టాలని కూడా, మరొక ప్రయత్నం జపాను గావించింది.

హ్యాంకింగ్ వద్ద కొన్ని వారాల నుండి యుద్ధం సాగుచున్నది. అయినా జపాను చాల నష్టంతో వెనుదిరిగి పోతున్నది.

ఈ నష్టాలే గాక జపాను ఆర్థిక పరిస్థితి కూడా అధ్వాన్నంగా ఉన్నది. మళ్ళా అప్పులు గావాలని జపాను ప్రకటించింది 17 ఏండ్లలో అప్పు తీర్చురాట! నూటికి $3\frac{1}{2}$ వడ్డీ ఇస్తారట! 3970 లక్షల 'యెన్ను'లు అప్పు కావాలట.

గత 5 ఏండ్లలోనే మంచూకోలోనే 30,000,000, ప్రజల జీవనానికై జపాను ఖర్చు దుర్బరమైంది. ఈనాడు ఉత్తర చైనాలో 80,000,000 మంది ఉన్నారు. ఇక ఇక్కడ చలామణీ అయ్యే కరెన్సీకి విలువేలేదు. ఈ విధంగా జపాను ఆర్థిక దుస్థితి విపరీత మౌతున్నదంటానికి సందేహంలేదు.

చైనాలో అమెరికన్ ప్రదేశాలలో తిరుగుచున్న ముగ్గురు జపాను మారు వేషగాండ్రను అరెస్టు చేశారు. దీనికి అమెరికాకు జపాను క్షమాపణ వేసుకొంది.

నేటి ప్రపంచం

కాంటన్-హాంకో నగరాల మధ్యనున్న, హెంగ్‌యాంగ్‌పై జపాను విమానదాడి ప్రారంభించింది. 36 విమానాలు బాంబుల గురిపించాయి.

షాంఘైవద్ద గోరిల్లా యుద్ధం సాగింది. జపాను సైనికులను కొంతమందిని చంపారు. ఇదివరకు జరిగిన గోరిల్లా యుద్ధాలను గురించి చైనా ఒక ప్రకటన గావించింది. దాని ప్రకారం జులై 5, ఆగస్టు 6 వ తేదీలలోగా గోరిల్లా యుద్ధాలవలన జపాను సైనికులు 13 వేల 3 వందల మంది చనిపోయారు. 4600 మంది గాయపడ్డారు. 60 వేల మంది మంచూకో సైనికులు పట్టుబడ్డారు.

కాని ఈ మధ్య "పూచౌ" జపానుకు వశంగావడం కొంత నిరుత్సాహ కరమైన విషయమే. షెన్సీని తిరిగి ఆక్రమించాలని చైనా ప్రయత్నిస్తున్నది. ఆ ప్రయత్నం దీని వలన సఫలం కాక పోవచ్చు. ఇదీగాక ఉత్తరాన్నుండి, లుంఘే రైల్వే పడమటి భాగాన్ని జపాను కొట్ట వచ్చుననే భీతికూడా దీనివల్ల ఏర్పడుతుంది. జపాను చీహాసీనును కూడా చుట్టవేసింది.

హోనాన్‌కు ఒక లక్షల మంది చైనా సైనికులను పంపించారు. హాంకోనుండి శత్రుభయంవల్ల వెళ్ళిపొమ్మని చెప్పినా, ఇంకా కొంతమంది వదలటం లేదు. 364 మంది విదేశ స్త్రీలు, 80 మంది పిల్లలు అచటనే ఉంటానికి నిశ్చయించారట!

హాంకోకు 140 మైళ్ళ దూరంలో ఉన్న కియూకియాంగ్ వద్ద జపాను సైన్యాలు ఆపబడినాయి.

సింగెట్సీని జపాను ఆక్రమించుకొన్నది. ఇది కియూకియాంగ్ సమీపాన ఉన్న ముఖ్య ప్రదేశం. కాని చైనా కూడ ఎదురు దాడి సాగించింది. లంగె టింగ్ డియాషన్ పర్వతాన్ని పట్టుకొంది.

చైనా తప్పక జయించుతుందని కమ్యూనిస్టులకు (గోరిల్లా యుద్ధాలలో ప్రవీణులు) ధైర్యం ఉంది. చూ-తేహ, కుడిభుజం అనదగినవాడు చౌ-ఎన్-లై అనే కమ్యూనిస్టు నాయకుడు. అతనికి 'లిటిల్ నెపోలియన్' అని కూడా పేరు ఉంది. 3 ఏండ్లలో జపానును ఓడించగలమని చెప్పాడు. అప్పటికి జపానులో రాజకీయ విప్లవం తప్పదన్నాడు.

చౌ వయస్సు 38 ఏండ్లే. ఇతడు చైనా కమ్యూనిస్టు పార్టీని ఫ్రాన్సులో సృష్టించిన వారిలో ఒకడు. జర్మనీ జపానులలో కూడ చదివాడు.

ఇలాంటి అభిప్రాయాలనే మా-సి-యంగ్—చైనా కమ్యూనిస్టు నాయకుడు, కూడా చెప్పాడు.

ప్రస్తుత పరిస్థితులను చూస్తే జయము చైనాదే అనడంలో సందేహం లేదు.

ఫ్రాంకో జవాబు.

స్పానిష్ యుద్ధాన్ని గురించి అడిగితే రోజూ చెప్పేదేమున్నది? "ఇరుపక్షాలు తీవ్రంగా పోరాడుతున్నాయి. ఇద్దరూ విజయం తమదే నంటున్నారు. మరో బ్రిటిష్ నౌక మున్గింది. మరి కొంచెం తీవ్రంగా బ్రిటన్ అసమ్మతి తెలియజేసింది." అంటూ సాధారణంగా జవాబు వస్తుంది.

శాంతి ప్రియులు కొందరు స్పెయిన్ యుద్ధంలో ఖైదీలను ఒకరి నొకరికి మార్చి, ఎక్కువ హత్యలు జరగకుండేందుకు ప్రయత్నిస్తున్నారు. వారికొక కమిటీ ఉంది. అది బ్రిటిష్ వారిది. ఈ కమిటీ ప్రయత్నాలకు స్పానిష్ ప్రభుత్వం సంతోషం వెలిబుచ్చింది, ఇది టౌలౌజ్ వద్ద ఉండి, విద్రోహుల, ప్రభుత్వ పక్షీయుల, యుద్ధ ఖైదీలను మార్చడానికి ప్రయత్నిస్తూ ఉంటుంది.

ఇలాంటి శాంతిప్రియులో జార్జి లాన్సుబరీ ఒకడు. ఆయన యుద్ధాలకు మూలకారణాలను తొలగించడానికి అనేకదేశాలలో అనేకమందితో మాట్లాడాడు. ఇపుడు, సోఫియా, బుచారెస్టు, బెల్‌గ్రేడ్ బుడాపెస్టులకు పోతాడట. ఈయన హిట్లర్ ముసోలినీలతో కూడ మాట్లాడాడు.

కాని వీటివలన లాభం ఉండదు. పట్టి "ఫేసిస్టు" ప్రయత్నాలచే యుద్ధాలు తొలగవు. దానికి కారకులయిన వారిని, ఆ సమాజాన్ని నశింపజేయాలి.

వలన్షియాపై బాంబుల కురిపించడంవల్ల బ్రిటిషువారి "నోయిమి జూలియా" నౌకలో యిద్దరు గాయపడ్డారు, మరోచోట ఒకడు మరణించాడు.

స్పెయిన్‌లో ఈ మధ్య ఇద్దరు మంత్రులు రాజీనామా ఇచ్చారు. కాని వారి స్థానే ఇద్దరు సోషలిస్టులు నియమింపబడ్డారు. నెగ్రిన్ ప్రధానిగానే ఉంటున్నారు. ఈ మార్పులవల్ల స్పెయిన్ ప్రభుత్వానికి నష్టం ఏమీ కలుగలేదు.

గంఢేసారు దక్షిణ్యా పొండాల్సు వద్ద విద్రోహులను ప్రభుత్వం తరిమింది. మాడ్రిడ్‌లోని ఒక గనిని పేల్చి విద్రోహులను నష్టపరచింది.

బాంబుల వేయుటను పరీక్షించడానికి ఒక బ్రిటిష్ కమీషన్ ఏర్పడింది. ప్రభుత్వపు కోర్కైచే ఈ మధ్య బాంబుల పాలయిన, ఆలికాంటే, గ్లేన్సులను సందర్శించడానికి వారు వెళ్లుతారు. కొందరు సభ్యులు బార్సిలోనా వెళ్ళారు. అక్కడ స్వయంగా తమకే అనుభవం కల్గింది. వారు చూస్తుండగా 3 దాడులు బార్సిలోనాపై సాగాయి. బాంబులు వేసి 14 గురిని చంపారు. విద్రోహులలో 90 మందిని గాయ పరిచారు.

ఎబ్రోనదీ తీరాన్నే యిప్పుడు యుద్ధం తీవ్రంగా సాగుచుంది. విద్రోహులు అగ్నివర్షం కురిపిస్తున్నారు. విద్రోహులే తీవ్రంగా చొచ్చుకు పోతున్నారని కడపటి వార్తలు తెలియుచున్నాయి.

ఛాంబర్లేను జీవిత పరిణామం.



టోరీ పక్షీయుడగు ఛాంబర్లేను 1938 నాటికి హిట్లర్ పక్షపాతి అయినాడు. 1939 నాటికో? పూర్తిగా నాజీ పక్షియుడే అవుతాడని ఈ చిత్రం యొక్క అభిప్రాయం. (న్యూమాసెస్)

వలంటీర్లను 'ఏతత్రా' చేసే సమస్య అందరినీ పీడించుతూ వచ్చింది. ఇది పరిష్కారం అయితేనే గాని ఆంగ్లో-ఇటాలియన్ ఒడంబడిక పూర్తికాదు. ఈ విషయమై ప్రభుత్వం ఎన్నడో జవాబు చెప్పింది కాని ఫ్రాంకో ఇన్నాళ్ళు ఆలస్యం చేసి ఇప్పటికి జవాబు చెప్పాడు.

కాని ఇదివరకే ఆంగ్లో ఇటాలియన్ ఒడంబడిక ననుసరించి ఫ్రాన్సుపై బ్రిటన్ ఒత్తిడి తెచ్చింది. వలంటీర్ల సమస్య పరిష్కారం కాకపోయినా జకోస్లొవేకియా భయంవల్ల ఫ్రాన్సు ముందుగానే, జూన్ నెలలో పైరెనీస్ సరిహద్దును మూసివేశారు. దానివల్ల ప్రభుత్వానికి పోయే సహాయం ఆగిపోయింది. ఇటలీ మామూలుగా సరఫరా చేస్తూనే వచ్చింది. నోయెల్ ఛార్లిస్ (బ్రిటిషు రాయబారి) అడిగిన ప్రశ్నకు సమాధానం ఆగి ఆగి ఇటలీ జవాబు చెప్పింది. తాము సహాయం చేస్తున్నది అబద్ధమట! కాని స్పెయిన్‌లో నున్న ఇటలీ వారికి కావలసిన పరికరాలను మాత్రమే పంపుతున్నదట. దీని అర్థం అందరికీ-ఒక్క చాంబర్లేనుకు తప్ప-తేట తెల్లమే. ఆ పరికరాలు ఆయుధాలే.

ఒక ప్రక్క ప్రభుత్వంపై ఆంక్ష. ఇంకొక ప్రక్క ముస్సోలినీ ఉల్లంఘనము. మరొ ప్రక్క నాన్ ఇంటర్వెన్షన్ ద్రోహం స్పెయిన్ ప్రభుత్వాన్ని నాశనం చేస్తున్నాయి.

చెప్పక చెప్పక ఫ్రాంకో జవాబు చెప్పాడు. దానిలో ఏమున్నది? వైరివర్గాలకు ముందే ఆయుధాలను కొనుక్కొనే హక్కివ్వాలట. వలంటీర్లను తాను ఇతర దేశాలతో సమానంగా తగ్గిస్తాడట! దీని అర్థం ఏమిటి? స్పెయిన్‌లో ప్రభుత్వ పక్షానకన్నా ఎన్నోరెట్లు విదేశీయులు ఫ్రాంకో కున్నారు. అలా తగ్గించితే ప్రభుత్వ బలం తగ్గుతుందే గాని తన బలం తగ్గదు.

ఇంతేగాక ఇటలీ విదేశాంగమంత్రి కియానో చెప్పిన జవాబు కూడ తృప్తికరంగా లేదు. మొదట తక్కినవాళ్ళు తగ్గిస్తేనేగాని తనవారిని తగ్గించడట.

దీనిని బట్టి, ఇటలీ కోరేది, ఫ్రాంకో కోరేది ఒకటే! మొదట స్పెయిన్‌ను సర్వనాశనం చేయడం, తర్వాత ఇంగ్లో ఇటలీ ఒడంబడిక. ఫ్రాంకో జవాబుకు ఆంగ్ల పత్రికలు అసంతృప్తి తెలిపాయి. ఫ్రాన్సు రష్యాలు అసమ్మతి తెలిపాయి.

ఇప్పటికైనా ఛాంబర్లేను తన విధానం మార్చుకోవాలి. కాని స్పెయిన్‌ను ఎలాగైనా హతమార్చి దాని బూడిదమీద ఆంగ్లో ఇటలీ సంధికి ప్రయత్నించరాదు. స్పెయిన్ ప్రభుత్వం పైన ఆంక్ష పోవాలంటే ఫ్రాంసు, బ్రిటన్‌లలో ఒత్తిడి తెచ్చి, అవసరమయితే తమ దేశాల ప్రభుత్వ ఆజ్ఞను ఉల్లంఘించి, స్పెయిన్ ప్రభుత్వానికి సహాయం చేయడానికి ప్రజాసామ్య ప్రియులు తయారు కావాలి.

ఫ్రాంకో యొక్క ఈ జవాబు వల్ల, ఆంగ్లో ఇటాలియన్ ఒడంబడిక భగ్నమయినట్లే. అది భగ్నమే అయితే, ఛాంబర్లేను మంత్రివర్గ పతనం కూడ ఎన్నాళ్ళో పట్టదు.

హంగేరీ అలజడి.

అన్నిచోట్లా తీవ్రయుద్ధ ప్రయత్నాలే సాగుచున్నాయి. హిట్లర్ "మెనోవర్" అని వంక పెట్టి ఎంతో యుద్ధ సన్నాహం గావించుతున్నాడు. ఇది జక్ సమస్య తన కనుకూలంగా పరిష్కరించడానికి హిట్లర్ చేసే "బ్లఫ్" అని కొందరంటారు.

ఇక ముస్సోలినీ కూడా తన సైన్యాన్నంత రివైజ్ చేశాడు. బెల్జియంలో సైతం "మెనోవర్సు" సాగుతూనే ఉన్నాయి. పోలండ్ "నానాజాతి సమితి" నుండి తొలగి పోవాలని ప్రయత్నిస్తున్నదని వినికిడి. అంటే లిథూనియా, లాట్వియా, ఎస్థోనియా లపై దాడి గావించి రష్యాను దెబ్బగొట్టాలని యన్నమాట. పోలండు మాటి మాటికి రష్యా ఆఫీసర్లతో తగాదాలు తెచ్చుకోవడం మానలేదు.

చుట్టూ ఉండే పరిస్థితుల ననుసరించి, స్విట్జర్‌లండ్‌లోని కమ్యూనిస్టులూ, సోషలిస్టులూ తమ ఎత్తుగడలు మార్చివేశారు. ఆగస్టు ఒకటిన పండుగ వస్తుంది. అది జాతీయ స్వాతంత్ర్యతకు సంబంధించినదే. ఆయితే ఇది 1291వ సంవత్సరం నాటిది. దీనిలో ఇదివరకు పాల్గొనని వీరు ఈ సంవత్సరం పాల్గొని "ఫేసిస్టులకు వ్యతిరేకంగా శాంతిమైత్య్ర సంఘటనా వశ్యకతను" గురించి ప్రబోధించారు.

హంగేరిలో అలజడి ప్రారంభమయింది. కొందరు నాజీలను అరెస్టు చేశారు. ఈ అలజడికి జక్ సమస్యకూ సంబంధం ఉన్నది. జక్‌లోని హంగేరియన్లను లేవగొట్టాలని హిట్లర్ ప్రయత్నిస్తున్నాడు. హంగేరిని ఎలాగైనా "న్యూట్రల్ బ్లాకు"లో చేర్చి మాటవరసకైనా, నాన్ ఎగ్రెషన్‌కు (ఇతరుల మీద దండ

ముసోలినీ ఆర్య రూపంలో....



ఈ మధ్య! హిట్లర్ లాగానే ముసోలినీ యూదులపై దండయాత్ర సాగించి 'ఆర్య' పక్షం వహించాడు. దీనిపై "న్యూ మాసెస్" అనే అమెరికా కమ్యూనిస్టు పత్రిక ఈ వ్యంగ చిత్రం వ్రాసింది.

యాత్ర మానడం) ఒప్పించాలని "లిటిల్ ఎంటెంట్" ప్రయత్నిస్తోంది. ఇలాంటి సమయంలో హంగేరీ ప్రధాని ఇంరెడీ హిట్లరును కలిసికోబోతున్నాడు. హిట్లర్ ఆహ్వాన ప్రయత్నాలు ఇదివరకే జరుపుచున్నాడు. ఇంరెడీ! ఇదివరకు ఇటలీ కూడ వెళ్ళివచ్చాడు. ప్రపంచ యుద్ధంలో పోయినవన్నీ తిరిగి సంపాదించాలనీ హంగేరియా ప్రయత్నం. దీనికి రుమేనియా అడ్డం వస్తున్నది. అందుకోసం ఇటలీ సహాయ మపేక్షించడమా, ఆస్ట్రియా ఆక్రమణలో సరిహద్దులోకి వచ్చిన జర్మనీతో ఒడంబడిక గావించుకోవడమా అనేదే హంగేరికి ప్రశ్న?

ఇదిచూచి హంగేరీలో నాజీలు అలజడి కావిస్తున్నారు. ఇది హిట్లరుకు సహాయపడుతుంది.


జకోస్లొవేకియా సమస్య

సంధాషణ ఇంకా పూర్తిగాలేదు. ప్రభుత్వ సూచనలు జర్మనులు ఒప్పుకొనేటట్లు లేదు. అపుడే రన్సిమన్ సహాయం ఇరుపక్షాలకు కావలసి వచ్చింది. రన్సిమన్ చేసిన సూచనలు బ్రిటన్ కుట్రను బయట పెడుతున్నది. జకోస్లొవేకియా రక్షింపబడాలంటే ఫ్రాంసులో ప్రజాస్వామ్య పక్షాలు, సమ్మె చేస్తున్న కార్మికులు, ఆంగ్లో సోవియటు సంధి భగ్నం గాకుండా ఒత్తిడి తేవాలి. రన్సిమన్ ఛాంబర్లేను కుట్రను తిరస్కరించేటట్లు తమ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

దేవదాసు

రచయిత

శరత్ బాబు



పూర్వ కథ

నారాయణ ముఖర్జీగారి అబ్బాయి దేవదాసును మధ్యాహ్న భోజనానికైనా వదలిపెట్టకుండా పంతులు గోవింద పండి దు చదువు చెప్పేవాడు. పంతులుగారు నిద్ర పోతుండగా ఒడిపెద్ద భోలాను చెప్ప . చెప్పమనే మిషతోవచ్చి సున్నపు రాశిలో పడేశాడు దేవదాసు. వెంటబడ్డ పుత్రాళ్ళను రాళ్ళతో కొట్టాడు. ఈ అఘాయిత్యాన్ని పంతులు నారాయణగారికి విన్నవించితే, ఇంటికి వచ్చాక ఏదో ఒకటి చేస్తానని పంతుల్ని పంపించాడు.

నారాయణగారి నౌకరు ధర్మదాసు. దేవదాసు కోసం వెదుకుతూంటే పార్వతి కన్పెద్దది. పార్వతి, ముఖర్జీగారి ఇంటి ప్రక్కనేవున్న నీలకంఠ చక్రవర్తిగారి కుమార్తె. దేవదాసు ఎక్కడ వున్నదీ తన కొక్కర్తెకే తెలుసనీ, తాను సాయం కాలానికి దేవదాసును తీసుకొస్తాననీ పార్వ తి ధర్మదాసుకు చెప్పి పంపింది.

వెదురు గుమ్మలో పొగ త్రాగుతున్న దేవదాసుకు పార్వతి తినుబండారాలు తెచ్చి ఇచ్చింది. మిఠాయి కావాలన్నాడు. లేదన్నది. నీళ్ళు తెమ్మన్నాడు. ఈలోగా పారిపోతాడేమో నని పార్వతి వేసన్నది. దేవదాసు వాదాను.

నారాయణగారి వద్దకువెళ్ళి దేవదా సు కొట్టాడనీ పొగ త్రాగాడనీ పార్వతి చెప్పింది. కాని ఏనిమిదేండ్ల పిల్లయినా వి వేకం గలది కాబట్టి మిత్రునిమీద చాడీలు చెప్పినందుకు ఆ రాత్రి పార్వతి దుఃఖించింది. సరిగ్గా అన్నం తినలేదు.

ఆ త ... వాత

౨

ప్రొద్దున్నాటి దేవదాసును బాగా కొట్టారు. ఆ పగ లంతా గదిలో పెట్టి తాళం వేశారు. వాళ్ళ అమ్మ చాలా ఏడ్చి గోల చేసిన మీదట వాడిని వదిలి పెట్టారు. మూడోనాడు తెల్లవారక ముందే తప్పించుకొని పార్వతి ఇంటి దగ్గరకు వచ్చి, కిటికీ దగ్గర నిలబడి— "పారూ!" అన్నాడు.

పార్వతి రెండో పిలుపుకు కిటికీ తెరచి— "దేవదా?" అన్నది.

"ఆఁ, నేనే! త్వరగా రా." అని దేవదాసు చేయి ఊపాడు. ఇద్దరూ కలుసుకున్నాక— "నేను హుక్కా తాగుతా నని ఎందుకు చెప్పావు?" అని అడిగాడు.

"నువ్వు నన్నెందుకు కొట్టావు?"

"నువ్వు నీళ్ళు తేడాని కెందుకు పోలేదు?"

పార్వతి మాట్లాడ లేదు.

"నువ్వొక గాడిదవు. ఇకెప్పుడూ చెప్పమాక!" అన్నాడు దేవదాసు.

"ఇక చెప్పను చెప్పనులే!" అన్నది పార్వతి.

"అయితే పద, గాలం వేసుకొద్దాము—ఇవ్వాళ చెరువులో చేపలు పట్టాలి."

వెదురు గుమ్మకు దగ్గరగానే గానుగ చెట్టు ఒకటి ఉన్నది. దేవదాసు అది ఎక్కి చాలా కష్టంతో వెదురు బొమ్మ ఒకటి వంచి పార్వతిని పట్టుకోమని ఇచ్చి— "జాగ్రత్త, దాన్ని వదిలి పెట్టేవు? నేను క్రింద పడతాను." అన్నాడు.

పార్వతి ప్రాణా లన్నీ బిగబట్టి ఆ కొమ్మ పట్టుకొన్నది. దేవదాసు అది పట్టుకుని గానుగ కొమ్మ మీద కాళ్ల పెట్టి బొమ్మ కోస్తూ ఉన్నాడు.

"ఇక బళ్లోకి రావా, దేవదా?" అని పార్వతి క్రింద నుంచి.

"ఉహూఁ."

"పెద బాబు నిన్ను పంపకపోయినా?"

"నాన్నే ఇక పోవద్దని చెప్పాడు—పంతులే ఇంటికి వస్తా డట."

పార్వతి కొంచెం ఆలోచనలో పడింది.

'రేపటి నుంచి, ఈ ఎండాకాల మల్లా ప్రొద్దుట పూట బడి పెడతా రట—నే నిక పోతాను.' అన్నది పార్వతి కాసేపు ఉండి.

దేవదాసు పైనుంచే 'వెళ్లకూడదు!' అని గద్దించాడు.

పార్వతి ఈ సమయంలో కొంచెం అన్య మనస్కురాలయి చేతిలో బొమ్మ వదిలి పెట్టింది. బొమ్మ పైకి పోవటమూ, దేవదాసు క్రింద పడటమూ ఒక్కసారే జరిగాయి. ఎక్కువ ఎత్తు లేకపోవటంచేత దెబ్బలు తగుల లేదు కాని ఒంటి మీద చాలాచోట్ల గీసుక పోయింది. దేవదాసు మండిపడుతూ లేచి, ఎండు పుల్ల ఒకటి తీసుకొని, పార్వతి వీపు మీదా చెంపల మీదా—అందిన చోటల్లా ఇష్టం వచ్చినట్టు కొట్టి— 'పో, నా ఎదటనుంచి!' అని హుంకరించాడు.

మొదట పార్వతి చాలా సిగ్గు పడింది. కాని దెబ్బలు ఎక్కువ తగిలిన కొలది అభిమానంతోనూ, కోపంతోనూ ఆ పిల్ల కళ్ళు నిప్పులు క్రక్కినవి. ఏడుస్తూనే— 'నేను పెద బాబు దగ్గరికి పోతున్నా!' నని బెదరించింది.

'పో, ఇప్పుడే చెప్పుకో, పో,' అని దేవదాసు ఇంకో దెబ్బ వేశాడు.

పార్వతి వెళ్ళిపోయింది. కొంత దూరం పోయాక దేవదాసు పిలిచాడు. కాని పార్వతి విని కూడా వినిపించుకో లేదు. ఇంకా త్వరగా వెళ్లి పోసాగింది.

'ఓ పారూ! ఒక్క మాట విని పో!' అని దేవదాసు మళ్ళీ కేక వేశాడు.

పార్వతి జవా బివ్వలేదు. దేవదాసు విరక్తుడై కాసేపు ఏమేమో వాగి— 'పోయి చావు!' అని మనస్సులో ఒట్టుకున్నాడు. పార్వతి పోయాక ఒకటి రెండు బొమ్మలు నరికాడు కాని అతని మనస్సు మాత్రం బాగోలేదు.

పార్వతి ఏడుస్తూ ఇంటికి వచ్చేసింది. చెంప మీద దెబ్బలు నీలి రంగుకు వచ్చాయి. వాళ్ళ నాయనమ్మ చూసి— 'అమ్మయ్యో! ఎవరే ఇలా కొట్టింది పారూ?' అని అడిగింది.

'పంతులు గారు.' అన్నది పార్వతి కళ్లు తుడుచుకొంటూ.

నాయనమ్మ పిల్లను చంకను వేసుకొని—"పద, ఒకసారి నారాయణ దగ్గరికి వెళ్ళి వద్దాము—ఎలాంటి పంతులో, అహా! పిల్ల ప్రాణాలు తీశాడే!" అన్నది.

పార్వతి నాయనమ్మ మెడ వాటేసుకుని—"పద!" అన్నది.

పార్వతి నాయనమ్మ ముఖర్జీ దగ్గరికి వచ్చి పంతులు గారి పూర్వీకుల నందరినీ, వైనాల వారీగా ఎత్తి, వారికి పార లౌకిక అశుభం కోరింది. తర్వాత గోవిందుని నానా తిట్లు తిట్టి—"చూడు నారాయణా! వాడి స్పర్థ! శూద్రుడై కూడా బ్రాహ్మణ పిల్ల మీద చెయ్యి వేశాడు. ఎలా కొట్టాడో చూడు ఒకమాటు!" అని బుగ్గ మీది దెబ్బలను, మహా వేదన పడుతూ ముసలిది చూపించ నారంభించింది.

'ఎవరు కొట్టారు పారూ?" అని నారాయణబాబు ప్రశ్నించాడు.

పార్వతి మాట్లాడ లేదు. అప్పుడు నాయనమ్మ — 'ఇంకెవరు? మన గొడ్డుమోతు పంతులే!' అని చీత్కారం చేసింది.

"ఎందుకు కొట్టాడు?"

పార్వతి ఈ మాటు కూడా మాట్లాడ లేదు. ముఖర్జీ గారు పార్వతి ఏవో తప్పు చేసి ఉంటుందని ఊహించారు. అయినా ఇలా కొట్టటం భావ్యం కాదని తన అభిప్రాయం వెల్లడించారు వారి మాట విని పార్వతి — "ఇక్కడ కూడా కొట్టాడు." అని చొక్కా ఎత్తి వీపు చూపించింది.

వీపు మీద దెబ్బలు ఇంకా స్పష్టంగానూ, ఇంకా బలంగానూ ఉన్నాయి. అందుచేత వా రిద్దరికీ మహా కోపం వచ్చింది. ముఖర్జీ గారు పంతులును పిలిపించి సంజాయిషీ తీసుకుంటానని చెప్పారు. ఇలాంటి పంతులు దగ్గిరికి ఇక పిల్లలను పంపటం కూడా మంచిది కాదని తీర్మానించారు. తీర్మానం విని పార్వతి, నాయనమ్మ చంక ఎక్కి సంతోషంతో ఇంటికి వచ్చేసింది. కాని ఇంటివద్ద తల్లి క్రాస్‌చేయ ప్రారంభించింది.

"ఎందుకు కొట్టాడో చెప్పు?"

"ఊరకనే కొట్టాడు."

"ఊరకనే కొడతారా?" అని పార్వతి తల్లి చెవి మెలేస్తూ అడిగింది.

పార్వతి నాయనమ్మ ఆ గది ముందుగా పోతూ ఇది చూచి ఆగి— "అది కాదే పిల్లా, తల్లివై ఉండి నువ్వు కొడతన్నావు కాని ఊరక, ఇక ఆ ముండా కొడుకు చెయి చేసుకో లేదే!" అన్నది.

"ఉత్త పుణ్యానికి ఎప్పుడూ కొట్టడు. ఇంత బుద్ధిగల అమ్మాయి— ఏమి చేసిందో, అందుకే దెబ్బలు తిన్నది."

"సరే, అలాగే అనుకో. కాని, నేను మాత్రం ఇక దాన్ని బళ్ళోకి పోనివ్వను."

"ఇక రాత కోతలు నేర్చుకోదా?"

"ఎందు కమ్మీ అంత చదువులు? కాస్త ఉత్తరం గీకటం, రెండాకులు రామాయణం చదవటం వస్తే సరిపోయే. పారూ ఏమన్నా ప్లీడరు కామోతున్నదా, జడ్జీ పని చేయబోతుందా?"

తల్లి ఇక మాట్లాడ లేదు. ఆ రోజున దేవదాసు చాలా భయపడుతూనే ఇంటికి చేరాడు. పార్వతి తప్పక అంతా చెప్పి ఉంటుందని అతని నమ్మకం. కాని ఇంట్లో ఆ లక్షణాలేవీ కనపడలేదు. పైగా, ఇవ్వాళ పంతులు పార్వతిని చావచితక కొట్టాడనీ, రేపటి నుంచి ఇక బళ్లోకి పోదని, తల్లి దగ్గర విని మహా సంతోషంతో ఆ పూట సరిగా అన్నం కూడా తినలేదు. ఎలాగో రెండు మెతుకులు ముక్కూ నోటా కుక్కుకొని, పార్వతి దగ్గరికి రొప్పుకుంటూ పరుగెత్తికొచ్చి—"పారూ, నువ్విక బళ్లోకి పోవటగా!" అని అన్నాడు.

"పోను."

'ఎందుచేత?'

'పంతులుగారు కొట్టారని చెప్పాను.'

దేవదాసు పక పక నవ్వుతూ పార్వతి వీపు చరచి, ఆమె వంటి బుద్ధి మంతురాలు ఈ ప్రపంచంలో ఇక ఎక్కడా లేదని, యోగ్యతా పత్రం ఇచ్చాడు. తర్వాత నిమ్మళంగా, పార్వతి బుగ్గమీద దెబ్బలు జాగ్రత్తగా పరీక్షించి—'అబ్బా!' అని నిట్టూర్చాడు. పార్వతి అతని వంకచూసి మందహాసం చేస్తూ—"ఏమిటి?" అని అడింగింది.

'దెబ్బలు బాగా తగిలాయి ... దు పారూ!'

'ఊఁ.' అన్నది పార్వతి తల ... తిప్పుతూ.

'నువ్వలా ఎందుకు చేశావు ... ? అందుకనే నాకు కోపం వచ్చి కొట్టాను.'

పార్వతి కళ్లలో నీరు తిరిగిం ... ది. ఏం చేశానని అడగాలనుకున్నది. కాని అడగలేక పోయింది. దేవదాసు ... పార్వతి తల నిమురుతూ—'ఇక అలా చేయకు—ఏమంటావు?' అన్నా ... డు.

'చేయను.' అన్నది పార్వతి ... తల తిప్పి.

దేవదాసు ఇంకోమాటు పార్వ ... తి వీపు చరచి—'శభాస్, ఇక నేను నిన్నెప్పుడూ కొట్టను!' అని బరవాసా ... యిచ్చాడు,

౩

రోజులు గడచిపోతూ ఉన్నవి. ఈ బాలబాలికల, ఇద్దరి ఆనందానికి హద్దులేదు. పగలంతా ఎండలో తిరగటం, సాయంత్రం వచ్చి దెబ్బలు తినటం; మళ్ళీ ఉదయాన్నే లేచి పోవటం, తిరిగి తిట్లు తినటం మామూలయి పోయింది. రాత్రి ఏమీ ఒదుదుడుకు లేకుండా, నిశ్చింతగా నిద్రపోయేవారు. మళ్ళీ, తెల్లవారగానే ఊరిమీదపడి అల్లరీ అగమూ చేస్తూ తిరిగేవారు. వీళ్లకు ఇక స్నేహితులుకూడా ఎవ్వరూ లేరు—వారి అవుసరం కూడా లేదు. ఊరంతా ఉపద్రవాలు చేస్తూ తిరగటానికి.

ఆ నాడు వీరు ప్రొద్దు పొడచిన తర్వాత పోయి చెరువులో దిగి రెండు ఝాముల వరకూ బయిటికి రాలేదు; నీళ్లన్నీ కెలికి, గుడ్డలన్నీ బురద కొట్టుకొని తాము పట్టిన పదిహేను బురద మట్టలూ యోగ్యతానుసారంగా భాగం వేసుకుని, ఎఱ్ఱటి కళ్లతో ఇంటికి తిరిగి వచ్చారు. పార్వతిని, యథోచితంగా సత్కరించి గదిలో పెట్టి తలుపు బిగించింది తల్లి. దేవదాసు సంగతి సరిగా తెలియదు; ఎందుకంటే వాడిలాంటి సంగతులేవీ బయట పెట్టడు. పార్వతి గదిలో కూర్చుని ఏడుస్తూ ఉండగా,—మధ్యాహ్నం రెండూ, రెండున్నర గంటలకు-దేవదాసు గదికిటికీ దగ్గరకువచ్చి— "పారూ, ఏయ్! పారూ!" అని నెమ్మదిగా పిలిచాడు. పార్వతి బహుశా ఇది విని ఉంటుంది. కాని కోపంచే జవాబివ్వలేదు. ఇక ఆవాళంతా దేవదాసు పిరింటి దగ్గర ఉన్న చంపా వృక్షంమీదనే గడిపాడు. సాయంకాలం, ధర్మదాసు చాలా బలవంతాన వాడిని చెట్టునుంచి క్రిందికి దించి ఇంటికి తీసుకుపోయాడు.

అది ఆ వేళనే. మర్నాడు ఉదయాన్నుంచీ పార్వతి దేవదాసు కోసం ఆతురతతో ఎదురుచూస్తూ ఉన్నది. కాని దేవదాసు రాలేదు. ఆహ్వానం వస్తే తండ్రివెంట ప్రక్క గ్రామానికి వెళ్లాడట. పార్వతికి ఏమీ తోచక ఇంటినుంచి బయలుదేరింది. నిన్న దేవదాసు చెరువులో దిగేటప్పుడు పార్వతి చేతికి మూడు రూపాయలు ఇచ్చాడు.—జేబులోనుంచి జారి పోతవని, అవి ఇంకా కొంగుననే ఉన్నవి. పార్వతి కొంగు తిప్పుకుంటూ తాను కాసేపు ఏకాకిగానే తిరిగింది. తోడెవ్వరూ దొరకలేదు—అప్పుడు బడి ఉదయం పెట్టుతున్నారు. పార్వతి పడమట బజారుకు పోయింది. మనోరమ ఇల్లు అక్కడనే. ఆ పిల్లకూడా బడిలోనే చదువుతూ ఉన్నది. వయస్సులో కొంచెం పెద్ద—పార్వతి సఖి. చాలా రోజులనుంచి ఒకరి నొకరు చూసుకో లేదు.

'మనో—ఇంట్లో ఉన్నదా?' అని వాకిట్లోకి పోయి పిలిచింది.

మనోరమ మేనత్త బయటకు వచ్చింది—'పారూ?'

'ఆఁ, నేనే! మనో ఎక్కడ అత్తయ్యా?'

'బళ్లోకి పోయింది—నువ్వు పోవడంలేదా—'

"పోవటంలేదు—దేవదాసుకూడా పోవటంలేదు."

"నువ్వు పోవటం లేదు సరే. దేవదాసుకూడా పోవటం లేదా?" అని అడిగింది నవ్వుతూ.

"ఉహూఁ. మే మెవ్వరం పోవటం లేదు."

"అయితే మంచిదే—మా మనో బళ్లోకి వెళ్లింది."

మనోరమ మేనత్త కూర్చోమన్నది కాని పార్వతి తిరిగి వచ్చింది. దోవలో రసికపాల్ దుకాణం వద్ద ముగ్గురు వైష్ణవ స్త్రీలు ఊర్ధ్వ పుండ్రాలు పెట్టుకొని, కంజరి చేత పట్టుకొని బిచ్చం అడుక్కుంటున్నారు. పార్వతి వారిని కేక వేసింది:

"ఓ అమ్మ మీకు పాటలు వచ్చా?"

అందులో ఒక వైష్ణవి తిరిగి చూచి—"ఎందుకు రావు తల్లీ?" అన్నది.

"అయితే పాడండి."

అప్పుడు ముగ్గురూ తిరిగి చూశారు. అందులో ఒక వైష్ణవి— "ఊరక పాడం తల్లీ, బిచ్చం వేయాలి. మీ ఇంటికి పోదాము పద—పాడతాము" అన్నది.

"కాదు, ఇక్కడే పాడండి."

"కానీ ఇవ్వాలి తల్లీ"

"కానీ లేదు, రూపాయి ఉంది." అని పార్వతి కొంగున మూట చూపించింది. మూట చూసి వాళ్లు దుకాణం వదిలి కొంచెం దూరంవచ్చి కూర్చున్నారు. కంజరి వాయిస్తూ ముగ్గురూ స్వరం కలిపి పాడారు. ఏమి పాడారో, దానికి అర్థం ఏమిటో—పార్వతికి బొత్తిగా తెలియలేదు. తెలుసుకోవాలని ప్రయత్నించినా తెలుసుకోలేదు. అసలు మనస్సే అక్కడ లేదు. దేవదాసు దగ్గరకు ఎప్పుడో పరుగెత్తింది.

పాట పూర్తిచేసి—"ఏదీ, బిచ్చం వేయి తల్లీ!" అని వాళ్లు అడిగారు.

పార్వతి కొంగున ఉన్న మూట విప్పి మూడు రూపాయలు వాళ్ల చేతిలో పెట్టింది. వాళ్ళు ముగ్గురూ విస్తుపోయి ఆ పిల్ల ముఖం వంక చూస్తూ ఉండి పోయారు.

ఈ "రూపాయలు ఎవరివి తల్లీ?" అని ఒకతె అడిగింది.

"దేవ దాదావి."

"నిన్ను కొట్టడా?"

పార్వతి కొంచెం ఆలోచించి—"కొట్టడు" అన్నది.

"నూరేళ్లు బ్రతకవమ్మా!" అని ఒకతె ఆశీర్వదించింది.

పార్వతి నవ్వుతూ—"మీ ముగ్గురికి భాగాలు చక్కగా కుదిరాయి కాదూ?" అని అడిగింది.

"ఆఁ, కుదిరాయి." అని తల తిప్పి తర్వాత—"రాధా కృష్ణులు నిన్ను కాపాడతారుతే తల్లీ!" అని ఆశీర్వదించారు. ఈ దాన శీల దెబ్బలు తినకుండా ఉండాలని వాళ్ల కోరిక. పార్వతి ఆ వేళ పెందలాడే ఇంటికి తిరిగి వచ్చింది. మర్నాడు ప్రొద్దునే దేవదాసు కనిపించాడు. వాడి చేతిలో దారపు కండె ఉన్నది—గాలి పటం లేదు. అదిప్పుడు కొనాలి.

"పారూ! రూపాయలు తే." అని పార్వతిని అడిగాడు.

పార్వతి ముఖాన నెత్తురు చుక్క లేదు— "లేవు." అన్నది.

"ఏమయినై?"

"వైష్ణవ స్త్రీల కిచ్చాను—పాడితే."

"అన్నీ ఇచ్చావా?"

"అన్నీ ఎన్ని? మూడేగా ఉన్నవి."

"పో, దెయ్యమా? అన్నీ ఇవ్వవచ్చా?"

"బాగా ఉంది. వాళ్ల ముగ్గు రుంటిరి! మూడు రూపాయలు ఇవ్వకపోతే వారికి భాగ మెలా కుదురుతుంది?"

దేవదాసు గంభీరంగా— "నే నయితే రెండు రూపాయ లిచ్చే వాడిని.' అని దారపు కండెతో నేల మీద లెఖ్ఖ వేసి— 'అలాగైతే వారికి ఒక్కొక్కరికి పది అణాల అర్ధణా అరకానీ వచ్చేది!" అన్నాడు.

పార్వతి కొంచెం సేపు ఆలోచించి— "వాళ్ళకు నీ మాదిరిగా మణుగు లెఖ్ఖలు వచ్చా పంచుకోటానికి?" అని అడిగింది.

దేవదాసు మణుగు లెఖ్ఖలు కూడా నేర్చుకున్నాడు. పార్వతి మాట అతనికి ఆనందం కలిగించింది— "అదీ నిజమే." అన్నాడు.

పార్వతి దేవదాసు చేయి పట్టుకొని—"నన్ను కొడతా వనుకున్నాను, దేవదా!" అన్నది.

"ఎందుకు కొడతాను?" అన్నాడు దేవదాసు విస్మయంతో.

"వైష్ణవులు చెప్పారుగా నువ్వు కొడతా వని."

ఈ మాట అతనికి మహా ఆనందం కలిగించింది. పార్వతి భుజాన భారం వేసి— "ఛా, తప్పు చేయకపోతే ఎందుకు కొడతాను!' అన్నాడు.

పార్వతి చేసిన ఈ పని తన పీనల్‌కోడ్‌లో ఏ సెక్షన్ క్రిందికీ రాదని బహుశా దేవదాసు భావించి ఉంటాడు. ఎందు కంటే మూడు రూపాయలు కాబట్టి ముగ్గురు చక్కగా పంచుకో గలిగారు. పాఠశాలలో మణుగుల లెఖ్ఖలు కూడా నేర్చుకోనటువంటి వైష్ణవ స్త్రీలకు మూడు రూపాయలకు బదులు రెండు రూపాయ లివ్వటం, వారిని బాధించటమేయని ఇతను ఎంచాడు. తర్వాత దేవదాసు దారపు బంతి వెదురు గుమ్మలో దాచి వచ్చి, పార్వతి చేయి పట్టుకొని గాలిపటం కొంటానికి కోమటింటికి బయలు దేరాడు.

కొయ్యకాలు దొరకుతుందా బాబూ?

"దొరికితే మళ్ళా స్పెయిన్ పోతాను."

స్పానిష్ యుద్ధ భీభత్స దృశ్యాలు.

దేవ్ మార్లో.

నౌఖరు వచ్చి మా స్నేహితురాలి చెవులో ఏదో చెప్పి వెళ్ళిపోయాడు. ఆమె నవ్వింది.

"ఆ కాఫీ తొందరగా తాగండి" పూర్తి చేసి, హోటలునుండి బయటికి వచ్చాం నేనూ మాస్నేహితులిద్దరం కలసి.

"రాత్రి ఒక రైలు జనం వచ్చారు వాళ్ళు. ఇంకా చాలామంది ఆస్పత్రిలోనే వున్నారు" అని చెప్పింది.

"సిగరెట్లు పట్టుకు వస్తాను" సిగరెట్టు పెట్టెలు. జేబు నిండా కుక్కుకొని మోటారు ఎక్కి ఆస్పత్రికి ఆమె, నేనూ వెళ్లాం.

కుంటుతూ ఒక పోర్చుగీసు అతను మమ్మల్ని లోపలికి తీసుకు వెళ్ళాడు.

చల్లటి గది. అన్నీ మంచాలు వరసగా ఉన్నాయి. ఎండ తీక్ష్ణణం లోపలికి రాకుండా వుండేటందుకు కిటికీ తలుపు లన్నీ వేసే వుంచారు. గది నిండా గాయపడ్డవారే. మొత్తం 20 మంది వున్నారు.

కొందరు పడుకొన్నవారు కొందరు కళ్ళు లేని వాళ్లు. కొందరు అలసియున్నవాళ్లు ఇల్లా వున్నారంతా.

మొదటి మంచం దగ్గరకు వెళ్ళాం అతని పేరు "ఆంగియాస్" అన్నాడు కుర్రాడు.

చేతికి కట్టిన కట్టు మరకలు పడి వుంది. మొండి కాలు పైకి కనిపిస్తోంది. 40 ఏళ్ళ వయస్సుంటుంది. షేక్‌హాండు ఇచ్చాం. అతని శుష్క వదనంలో చిరునవ్వు తాండవించింది.

"ఇంగ్లీషువాడివా?" అన్నాను.

"అవును. కాస్టైలులో పుట్టాను."

"అక్కడున్నావా?" అని స్పెయిన్‌కేసి చేయి చూపించాను.

"ప్రారంభమైనప్పటినుంచీ అక్కడే వున్నాను" అన్నాడు.

చేతికేసి చూపి "ఇదెక్కడ?"అన్నాను.

"టెరూల్‌లో"

"దారుణం! సరిహద్దుకు రావటం చాలా రోజులు పడుతుందా?"

"మేం రైలులో పది రోజు లున్నాం. నిన్న రాత్రి 3 గంటలు వరుసగా మా రైలు మీద బాంబులు వేశారు."

"నీకు దెబ్బ ఎల్లా తగిలింది?"

మూలుగుతూ,'దురదృష్టం. యుద్ధరంగంలో 3 నెల లున్నాను. గుడ్డలన్నీ ధ్వంసమై పోయాయి. మేము కొందరం వెనక్కి వచ్చాము. కొత్త గుడ్డలు పోగుపడి ఉన్నాయి. మంచి డ్రస్సు వేసుకున్నా. నా జీవితంలో ఎప్పుడూ అల్లాంటి గుడ్డలు వేసుకో లేదు. నమ్ముతావా? ఒక గంట అయిందో లేదో! చొక్కా అంతా తూట్లు పడి పోయింది. బూట్లు ఎగిరి పోయాయి. జబ్బ గూడు ఇవతలికి వచ్చి వేసింది. చొక్కా కూడా చింపుకు వచ్చి వేసిం దివతలికి. కించిత్ భోగమే వనుకున్నాను.'

'స్పెయిన్ ఎల్లా వెళ్ళావు?'

'యుద్ధం ప్రారంభ మయ్యేసరికి నేను ఫ్రాంసులో వున్నాను. అక్కడినుండి కొందరు వెళ్ళుతోంటే నేనూ వెళ్ళాను. పిరన్నీస్ ఎక్కాం. ఏం ప్రయాణమండి! 15 గంటలు. పైన శిఖరం మీద మంచు! గాలి భయంకరంగా వుంది. యమ యాతన ప్రయాణం! అయినా బాగానే వెళ్ళిపోయాం.'

'అవును మరి' అన్నాను.

'మాడ్రిడ్‌లో మొదటిసారి యీ ఫల ప్రదానం దొరికింది': అని లాగూ కాలిమీంచి ఒత్తిగించి చూపించాడు. గోధుమ వర్ణపు మచ్చలు: తూట్లు పడి, మానింది కాలు. "ఆస్పత్రికి వెళ్ళేటప్పటికి మా చిన్న తమ్ముడు ప్రత్యక్ష మయాడు అక్కడ. వాడసలు స్పెయిన్‌లో ఉన్నట్టే తెలియదు నాకు.'

'ఇప్పు డేం చేస్తావు?'

'ఏం చేస్తాను! బాగుపడితే మళ్ళీ వెడతాను అక్కడికి. నేనేం పనికిరానని తెలుసు. కానీ! అబ్బ ఎటువంటి దేశమండీ! ఉండి తీరాలి. పెద్దవాళ్ళా! ఎంత మంచి వాళ్లు! ఇంక పిల్లలా! ఎంత సరదా అయినవాళ్ళండీ!' (ఇతని కింకా చాలలేదు అనుకున్నాను) ఈగ వాలింది అతని మీద. దాన్ని ఒక్క చరువువేసి 'వెధవ యీగలు పీకేస్తున్నాయండీ!' 'అది ఈవెనింగ్ స్టాండర్డ్‌లోయొక్క వ్యంగ్యచిత్రం చూచి ఎన్నాళ్ళయిందో!'

ఆ మంచం దాటి ఇంకో మంచం దగ్గరకు వెళ్లాం.

20 ఏళ్ల కుర్రాడు. రెండు దౌడలూ తుపాకి దెబ్బకి ఊడి పోయాయి. ఆర్డర్లీ కట్టు కడుతున్నాడు. ప్రక్కనే ఇంకొక మంచం మీద కదలిపోయిన మానవ స్వరూపం వుంది. తల నెత్తురు ముద్దలా వుంది. కుడి చేయి లేదు: కుడి కాలు ఉండవలసిన చోటు అంతా పరుపే. ఇంకేమీలేదు.

ప్రక్క మంచంమీద వున్న కుర్రాడొకడు నన్ను చూసి మెల్లిగా నవ్వాడు. దగ్గరగా ఒంగున్నాను. ఏదో మెల్లిగా అన్నాడు నా ప్రశ్నకు. మాట్లాడలేని స్థితిలో ఉన్నాడని యింకో చోటు దగ్గిరకు వెళ్లాను - అక్కడ ముగ్గురు నాకేసి అదే చూపు చూస్తున్నారు.

"అదుగో! వచ్చాడు" అన్నాడు ఆనందంతో నవ్వుతూ. ఏమిటీ! వీళ్ల ఆనందానికి కారణం యీ స్థితిలో! అనుకొని,"ఎల్లా వున్నారి"న్నాను-నా మొహం వాళ్లని చూస్తూనే ఎల్లా వున్నారని అడగడం ఏమిటి? నేను, వాళ్ళ ముఖాలమీద ఆశా, ఆనంద జ్యోతులు వెలుగు తున్నాయి. యింకేమీ లేదు-

'మీ దేవూరయ్యా!' అన్నాను. ఒక అయన కెనడా దేశస్థుడు. ఇద్దరు అమెరికా దేశస్థులు.

'అక్కడ చాలా రోజుల నుంచి వున్నారా?' అని కెనడా దేశస్థుణ్ణి అడిగా,

'12 నెలల నుంచి, కాలు నద్దుకొని,' అబ్బా ఇది వేపించుకు తినేస్తోంది. నెల్లాళ్ళ నుంచి దీనితో వేగలేక పోతున్నా.'

'మళ్ళీ కెనడా వెడతారా?'

'కొన్నాళ్లు ఇంగ్లాండులో వుంటా. లండన్‌లో మా చుట్టాలున్నారు.'

'ఇబ్బందేమీ లేదు లేవోయ్' అన్నాడు అమెరికా సోదరుడు. నేను అతని కేసి చూచాను వయసు 25 లో వుంటాయి. ఎర్రటి ఉంగరాల జుట్టూ, తెల్లటి కళ్లూ, కళ్ల కింద నల్లటి రంధ్రాలూ,పాలిపోయిన శరీరం. ఇవి లేక పోతే అతడు సలక్షణంగానే వున్నాడు.

'నీకు దెబ్బ ఎక్కడ తగిలింది?' పక్కన నవ్వాడు. దుప్పటీ ఒత్తిగించి చూపించాడు. కుడి కాలు తొడవరకూ పూర్తిగా ఊడి పోయింది.

'అబ్బే! టెరూల్ పక్కనే'

'అది పోతే తక్కుగా లేదూ!' తల ఊపి: 'అలవాటయి పోయింది. మావాళ్ళంత ఎక్కువగా నాకు తగలలేదు. అతన్ని చూడండి. కళ్లు పోయాయి. కాలూ పోయింది.' అని జర్మనీ దేశస్థు డొకడి వైపు చూపించాడు. 'నా కేమిటి లెండి. ఎల్లాగైనా సద్దుకో గలను. ఫ్రాంస్‌లో కొయ్య కాలు దొరుకుతుంది కాదూ!'

'దొరకవచ్చు.'

'దొరికితే: మళ్ళీ వెళ్లిపోవచ్చు: బలే.'

'ఏమిటీ! స్పెయినా?'

'అవును! ఇల్లాంటి కాళ్లు పెట్టుకొని అక్కడ ఒకరిద్దరున్నారు నాలాంటి వాళ్లు.

నాకు నోటిమాట రాలేదు ఒక నిమిషం వరకూ. తరువాత ఆ పక్క వాడిని గురించి అడిగాను.

'బలేవాడు! ఏం యోధుడనుకున్నారూ! మా కంపెనీ కంతకీ అతను మెషీన్ గన్ పేల్చడంలో ఫస్టు, అత్నికి ఊపిరి తిత్తుల్లో తగిలింది దెబ్బ. దెబ్బ తగిలిన రెండు రోజుల వరకూ కనిపించ లేదు. వాతం కమ్మేసింది. టైఫాయిడ్ కూడా తగిలింది.' అన్నాడు కెనడా దేశస్థుడు.

'టైఫాయిడా!'

'మరే, మాకూ వచ్చింది కాని తగ్గిపోయింది.'

పక్కనే ఇంకో మనిషికి పెదిమలు తుడుస్తు ఆర్డర్లీ. మొగమంతా పీడా కారంగా ఉంది. వెరిగుడ్లేసి చూస్తున్నాడు.

'అతనికి చాలా జబ్బుగా ఉన్నట్టుందే'

'అతను ఒక పోల్' బలేసూటి గాడైనవాడు. పొట్టలో గుండు దూరింది. గాంగ్రీన్ కూడా వచ్చింది. అట్టే రోజులు వుండడు ఇంక.'

పై మైపోయింది. సిగరెట్లు ఆఖరి పెట్టె తీసి అందరికీ పంచిపెట్టుకుంటూ వచ్చేశాం.

కలవు పుచ్చుకుంటానని అన్నా. అందరూ చేతులు ఊపారు ఆనందంతో.

నేను జాలిపడవలసినది అనుకుంటాను. కాని జాలి అనేదే లేదు.

మహాత్ములను చూస్తే జాలేస్తుందా? భక్తి కలుగుతుంది. నమ్రుడ నయ్యాను.

(న్యూ స్టేట్సుమన్ అండ్ నేషన్ పత్రికనుండి)

వివిధ ప్రదేశాలలో కార్మికోద్యమ విజృంభణ.

ఆంధ్ర రాష్ట్రంలో

మోటారు పనివాండ్ర కష్టాలు

ఆంధ్ర రాష్ట్రంలో మోటారు రాదారీ ఒక ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించింది నానాటికి క్రమంగా రైలులోనూ నడిచే మోటార్ల సంఖ్య హెచ్చిపోతోంది. అనేక ప్రాంతాలలో రైల్వే లైనులలో తీవ్రముగా పోటీ చేస్తోంది.

మోటారు పనివాండ్ర గోడు కూడా రెట్టింపు అయింది. మోటారు కార్మికులలో నిరుద్యోగం చాలా ఎక్కువగా నున్నది. పనిలోనున్న డ్రైవర్లకు పని నియామకంలేదు. ఉదయం 4 గంటలు మొదలు రాత్రి 9 వరకు కారుమీదే ఉంటున్నాడు. జీతాలు చాలాస్వల్పం. జబ్బు చేసినప్పుడు సెలవులు లేవు. కారు పని అంతయు (క్లీనింగు వగైరా మరమ్మతులు) డ్రైవరే స్వంత బాధ్యతపై చూచుకోవాలి, దురాశచే యజమానులు పెద్ద పట్టణాలలోతప్ప ఇతరచోట్ల ఓవర్లోడ్ చేయిస్తారు. దానికై యజమానికి జరిమానాపడినా డ్రైవరు లైసెన్సుకు మాత్రం ముప్పుతప్పదు. ఓవర్లోడ్ చేయుటకు డ్రైవరు నిరాకరిస్తే వానిని యజమాని పనిలోనుండి తొలగిస్తారు. డ్రైవర్లకు పని ఉంటుంది అనే గ్యారంటీలేదు, ఎప్పుడు యజమానికి ఆగ్రహంవస్తే అప్పుడు డ్రైవరు కారుదిగి పోవలసినదే.

ఇక పోలీసులు పెట్టేబాధలు అపారం. జనం కారులలో ఎంతమంది ఉన్నాసరే పోలీసు అధికారికి మాత్రం ఎక్కడపడితే అక్కడ అడిగినంత సేపు ఆపుచేసి చోటు ఇవ్వవలసినదే. లేకపోతే ఓవర్లోడ్ కేసో, రేష్‌డ్రైవింగు కేసో పెట్టి డ్రైవరు దుంపతెంచుతారు. ఇది కాక.పోలీసులకు ప్రతి స్టాండింగులోనూ కొంత సొమ్ము ముట్టచెపుతూ వుండాలి.

ఈబాధలనుంచి తప్పించుకోడానికి మోటారు పనివారు అన్ని ప్రాంతాలలోనూ సంఘాలు ఏర్పరచుకొని ఆందోళన చేస్తున్నారు. మద్రాసు మంత్రివర్గానికి మహజర్లు, మెమోరాండంలు కూడా సమర్పించు కొన్నారు.

స్థానికంగా బలమయిన సంఘాలున్నవి. యజమానులు, పోలీసు అధికారులు, వారిని చీలదీయుటకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఈ స్థితిలో నిరుద్యోగులను కూడా సంఘములో చేర్చుకొని, ఒక రాష్ట్ర సంఘం ఏర్పరచుట అత్యవసరం. ఈ విధంగా మోటారు డ్రైవర్లు ఆత్మ విశ్వాసాన్ని వృద్ధి చెందించుకో గలుగుతారు.

డ్రైవర్లు యీ స్థితికితోడు యజమానులకు కూడా బ్రిటిషు ప్రభుత్వము నుండి తీరని అన్యాయం కలుగుతోంది. మోటారు వెహికిల్సు ఆక్టుద్వారా, వీరికి ప్రభుత్వం తీరని అర్థిక బాధను కల్పించుచున్నది. ఈ ఆక్టును తగ్గించుటకు ఆందోళన రావాలి. ఒకరోజు ఆక్టుపట్ల అసమ్మతిని వెలిబుచ్చుచు హర్తాళు ఆంధ్రదేశమంతటా జరుపుట మంచిది. ఈ కోరికతో బాటు మోటారు డ్రైవర్ల ఇబ్బందులను కూడా తొలగించుచు శాసనరి చేయవలసిన దనియు, తమకు కూడా రైల్వే కార్మికులకు వలెనే సదుపాయాలు ఏర్పాటు చేయించ వలసినదని ఆందోళనను జరపవలెను. ఆనాడు ప్రతి కేంద్రమునందును డ్రైవర్లు మొదలగువారు ఊరేగింపులు సభలు జరిపి తమ అవసరాలను ప్రజాబాహుళ్యానికి వెల్లడించాలి. ఈ ఊరేగింపులలోనికి పైపైనా కాపు దయివర్లు, నిరుద్యోగులనువారు కూడ వచ్చుటకు కృషి చేయవలయును. యీ విషయాలలో మోటారు డ్రైవర్లు గట్టిపట్టు పట్టవలెనంటే చాలా శాంతముగా యీ హర్తాళు జరుగాలి. దీనిని భగ్నం చేయాలనియు, హింసకు పురి కొల్పాలనియు, నారి వ్యతిరేకులు తీవ్రముగ కృషి చేస్తారు. వాటికి ఏమాత్రమును లొంగకుండ జాగరూకతతో ఉండాలి.

ఈ హర్తాళుకు ముందుగా ప్రతి మోటారు కార్మిక సంఘమున్ను కొన్ని పర్యాయములైనను సమావేశమయి యిందును గూర్చి చర్చించి, సంఘంలో సభ్యులుగానున్న కొద్ది మంది యైనను నిలచి యుండునట్లు కట్టుదిట్టములు చేసుకోవాలి.

ఇంతవరకూ ధైర్యం చాలక దూరముగా నుండేవారికి సంఘంపై యీ ప్రదర్శనం ద్వారానే ఎక్కువ విశ్వాసాన్ని కలిగించ గలుగుతాం.

ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్ బెజవాడ.

సాధారణ సమావేశము.

ది 14-8-38 వ బెజవాడ ప్రెస్ వర్కర్సు యూనియన్ ఆఫీసులో యల్లూరి తాతయ్యగారి అధ్యక్షతక్రింద సభ జరిగెను.

తీర్మానములు.

1. స్థానిక ప్రెస్ వర్కర్సు యూనియన్లు మన కనీసపు కోర్కెలు ప్రతి ప్రెస్ యజమానికి పంపి తమ యితర ప్రజా సంఘ ప్రతినిధుల సహాయములో యజమానులతో మాట్లాడి స్థానిక అధికారులకు తెలియజేసి తీవ్రమైన ఆందోళన జేయవలసినదిగా తీర్మానించట మైనది.

2. ఆంధ్ర రాష్ట్రములో అనేక పట్టణములలో జరిగిన ప్రెస్ కార్మికుల సమ్మెల సందర్భములో మద్రాసు నుంచి కార్మికులు పోటీగా వచ్చి పనిచేయుచున్నారు గాన వారు రాకుండా తీవ్రమైన ప్రయత్నం చేయవలసినదిగా మద్రాస్ ప్రెస్ కార్మిక సంఘమువారిని యీ సభవారు కోరుచున్నారు.

3 (ఏ) ఏలూరు మంజువాణీ ప్రెస్‌లో పని చేయుచున్న కార్మికులు నెల రోజులనుండి పట్టుదలతో శాంతముగా, వారి కనీసపు హక్కుల కొరకు సమ్మె సాగించుచున్నందుకు వారిని అభినందించుచూ, సదరు ప్రెస్ యజమాని చర్యను గర్హించుచున్నారు.

(బి) మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గంవారు మంజువాణీ ప్రెస్‌లో జరుగుచున్న సమ్మె విషయములో జోక్యము కలుగజేసుకొని కార్మికులకు న్యాయము కలుగునట్లు చేయవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు:

4. ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియను 1926 ట్రేడు యూనియన్ ఆక్టు ప్రకారం రిజిష్టరు చేయించుటకు రాష్ట్ర కార్యదర్శియైన సి. వెంకటేశ్వర్లుగారికి అధికారము యివ్వటమైనది.

5 (ఏ) కేంద్ర శాసనసభలో ప్రొఫెసర్ యన్. జి. రంగాగారు ప్రవేశపెట్టుచున్న కార్మిక బిల్లును యీ సభవారు బలపర్చుచూ, యీ బిల్లుకు యేవిధమైన సవరణలు లేకుండా ఆమోదించ వలసినదిగా కేంద్ర శాసన సభ్యులను, ముఖ్యముగా కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ వారిని కోరుచున్నారు.

(బి) మద్రాసు రాష్ట్ర ప్రభుత్వమువారు కాంగ్రెసు యెన్నికల ప్రణాళికలో సూచించిన కార్మికుల హక్కులను ఇచ్చుచూ వెంటనే కార్మిక శాసనములు జేయవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.

6. సెప్టెంబరు 25 వ తేదీ ఆదివారము ఏలూరులో ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు తృతీయ మహాసభ జరుపుటకు తీర్మానించడ మైనది. ప్రతి పట్టణమునుంచి స్థానిక ప్రెస్ వర్కర్సు యూనియన్ మహాసభకు చందాలు విరివిగా వసూలుచేసి పంపవలసినదిగా యీ సభవారు ప్రార్థించుచున్నారు.

తెనాలి ప్రెస్ పనివారి కష్టాలు.

రామకృష్ణ ప్రెస్సులో పనివారికి కొందరికి 2 నెలలది, కొందరికి 3 నెలలది జీతము ఇవ్వవలసి వున్నారు. ఎన్నిసార్లు అడిగినా, రేపు, ఎల్లుండి అని కాలం గడుపుచున్నారు. ఈ విషయమును పనివారు 21-8-38 వ తేదీని స్థానిక ప్రెస్ వర్కర్సు యూనియన్ సమావేశములో చెప్పిరి. దీనిని గురించి యూనియన్ శ్రద్ధగా పనిచేయుటకు తీర్మానించుకొనెను. ఒకవేళ ముందు సకాలములో జీతములు ఇవ్వనిచో పనివారు సమ్మె చేయవలసిన పరిస్థితులు ఏర్పడవచ్చును.

కార్మిక సమస్యలు

కలకత్తా.

బెంగాల్‌లోని కార్మిక సంఘాలలో ప్రవేశించుచున్న కార్మికులందరును కలసి, ప్రతి మిల్లు ప్రాంతమందును బెంగాల్ లేబరు పార్టీ శాఖలను ఏర్పాటు చేయుటకును, పెట్టుబడిదారీ వర్గాన్ని ఎదుర్కొనేటప్పుడు పరస్పర సహకారమును చూపుకోవాలనియు తీర్మానించు కొన్నారు.

ఫ్యాక్టరీ ఆక్టును అమలు జరుపనందుకు ప్రెస్ యజమానికి జరిమానా.

స్టాండర్డు డ్రగ్ ప్రెస్ మేనేజరుపై కలకత్తాలో కేసు తేబడింది. ఆయన ప్రెస్‌లో (1) ప్రథమ చికిత్సకు వలయు సామగ్రిని ఉంచక పోవుటచేతను, (2) పనిచేయు నిబంధనలను, పనిచేయు కాల పరిమితిని జీతాల వివరాలను తెలిపే ప్రకటనలను స్పష్టముగా కనుపించే ప్రదేశములో కట్టక పోవుటచేతను, యీ కేసు తేబడింది. మొదటి కారణానికి రు 75-0-0 లు లేనిచో 6 వారాలు విడిఖైదు విధించ బడింది. రెండవ దానికి రూ 40-0-0 జరిమానా లేనిచో 4 వారాలు విడిఖైదు శిక్ష విధించబడింది.

అస్సాము.

నివాస సౌకర్యాలు. నీటి సదుపాయాలు, గ్రాట్యూయిటీ, పింఛనులు, పనిచేసే గంటలను బట్టి కూలి నియామకము, ఎట్టిషరతులు లేకయే సంఘాన్ని గుర్తించుట, మొదలగు కొన్ని షరతులను వెంటనే నెరవేర్చవలసినదని శిర్సనాయిలు గనిలో పనిచేసే కార్మికులు యజమానులకు నోటీసిచ్చారు. ఆగస్టు 17 వ తేదీని ప్రభుత్వం పరిష్కార సంఘాన్ని నియమించింది.

కడలూరు

నెల్లికుప్పం, పంచదార ఫ్యాక్టరీలో కార్మికులు గ్రేడ్‌పద్ధతి కార్మికులకు ఏర్పాటు చేయాలనియు, బోనస్‌లు పెన్షన్లు గ్రాట్యూయిటీ మొదలగు సౌకర్యాలు ఏర్పాటు చేయాలనియు, 8 వ తేదీ నుండియు సమ్మె జేయుచున్న 189 మంది కార్మికులను పనిలోనికి తీసుకోవాలనియు, సంవత్సరము పొడుగునా పనిచేయని కార్మికులకు నెల 15 15 రోజులైనను పని చూపించాలనియు యజమానులను కోరుతూ, యివి నెరవేర్చక పోయినచో 21 వ తేది నుండి సమ్మె జేస్తామని యజమానులకు 13 వ తేదీన్ని నోటీసిచ్చారు. సీజనల్ కార్మికులకు ప్రతినెలా 15 రోజులకు పైగా పనిచూపుటకును,వచ్చే జనవరి నెలనుండి గ్రేడ్ పద్ధతిని ప్రారంభించుటకును, అనారోగ్యంచేత తమంత తాము పని మానివేసే వారికి గ్రాట్యూయిటీ యిచ్చుటకును యజమానులు అంగీకరించిరి. అందుచే సమ్మె నోటీసును కార్మికులు ఉపసంహరించుకొన్నారు.

సిల్చార్.

ఇక్కడ టీ తోటలలో 2 లక్షల కార్మికులు పని చేస్తున్నారు. వీరి స్థితి బానిసత్వమునకు దరిదాపులో నున్నది. కార్మికులకు సౌకర్యాలు ఇవ్వవలసిన దనియు, న్యాయము జరుపాలనియు నినాదాలతో కార్మికులు పెద్ద ఊరేగింపును జరిపారు.

మదరాసు ప్రభుత్వ రిపోర్టు.

1937 లోని మద్రాసు రాష్ట్ర పోలీసు పరిపాలనా నివేదికలో "నేరాలు" అనే శీర్షిక క్రింద ఈ విషయాలు ప్రకటింపబడిద్దాయి.

1936 లో కార్మిక తగాదాలు 22 జరిగాయి. 1937 లో 68 జరిగాయి. "వీటిలో మూడవ వంతు పూర్తిగా కార్మికులకే జయం మూడవ వంతు సందర్భాలలో హక్కులను యిస్తామని యజమానులు అంగీకరించిన మీదట ఆగిపోయాయి. మిగిలినవిఅపజయంపొందాయి." అనగా,మొత్తంమీద మూడింట రెండు పాళ్ళు కార్మికులకే విజయం కలిగింది. సమ్మె పోరాటాలు కూడా 3 రెట్లు పెరిగాయి. కార్మికుల పోరాట శక్తి, సంఘీభావం వృద్ధి పొందాయి అని స్పష్టమవుతోంది.

సమ్మె కార్మికుల సామాన్య హక్కుగా కాంగ్రెసుపరిగణిస్తే,శ్రీరాజాజీగారి పోలీసు శాఖ దానిని నేరాల లిస్టులో ప్రకటించింది!

సంపూర్ణ స్వరాజ్య సంపాదనకై కార్మికులింకను తమ పోరాట శక్తిని వృద్ధి చేస్కుకొనుటకు పని చేయాలి.

బొంబాయి "టెనన్సీ బిల్లు"

రైతులకు ఇంకా కొన్ని సౌకర్యాలు కావాలి

శ్రీ కంభంపాటి సత్యనారాయణ, ఎం. ఏ.

బొంబాయి కాంగ్రెసు మంత్రి వర్గంవారు యీ మధ్య రైతాంగమునకు సంబంధించిన బిల్లు ఒకటి ప్రకటించారు. చాలా కాలం క్రితమే బొంబాయి రివెన్యూ మంత్రి అయిన మురార్జీ దేశాయిగారు రైతులకు నిజంగా మేలు చేసే బిల్లును ప్రతిపాదించ దలచుకొన్నారు. కాని, రాజధాని యందలి భూస్వాములందరూ మంత్రి వర్గాన్ని బెదరించి, యితర విధాల బలమైన ఒత్తిడిని తీసుకు వచ్చారు. ఈ ఒత్తిడికి దేశాయిగారు లొంగిపోయి, అనేక మార్పులతో బిల్లును బయట పడ వేశారు.

రైతు భూస్వామికి చెల్లించవలసిన మగతా రేట్లు యెలా ఉండాలో కొన్ని మాసముల క్రితం గుజరాత్ రాష్ట్ర కాంగ్రెసు కమిటీవారు ప్రభుత్వానికి సూచించారు. భూస్వామి ప్రభుత్వానికి ప్రతి యేటా చెల్లించవలసిన పన్ను కంటె రెట్టింపుకు మించి తన రైతు వద్ద మగతా పసూలు చేయకూడదనియు, లేదా మొత్తం పంటలో మూడవ పంతుకు మించి మగతా ఉండ రాదనియు రాష్ట్ర కమిటీవారు సిఫార్సు చేశారు. మహా రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కూడా యించుమించు యిట్టి సూచనయే చేసింది. పై తీర్మానం ప్యాసు చేయబడి నప్పుడు రివెన్యూ మంత్రి మురార్జీ దేశాయిగారు గుజరాత్ రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి అధ్యక్షత వహించి యుండెనని మనం జ్ఞాపకము ఉంచుకోవలసిన విషయం.

కాని, కొత్తగా తయారు చేయబడిన బిల్లులో మగతా రేటును గురించి లేనే లేదు. ఈ బిల్లు ప్రకారం రక్షణ పొందుటకు హక్కు గలిగే రైతు తన భూస్వామి కీయవలసిన మగతా మొత్తం యిరు పక్షములును అంగీకరించినదై యుండాలి. తర తరముల నుండి పేదరికంచే కృంగిపోయే రైతు ఎంత తక్కువ తనకు గిట్టినా మగతా చేస్తాడు. భూస్వామి ఆర్థికంగా పెత్తనం కలిగియుండడంవల్లను, బీదరైతులలో పోటీ ఎక్కువగా ఉండడం వల్లను, సహజంగా తన భూమిని చాలా యెక్కువ మొత్తానికి మగతా కీయగలుగుతాడు. ఇది మిద్ద మని మగతా రేటు శాసన బద్ధం చేయబడ లేదు. అందువల్ల, రైతు యిప్పటి స్థితిలోనే ఉంటాడు.

రివెన్యూ మంత్రి గారు చేసిన మొదటి ప్రధాన సూచనలలో ఒక్కటి కూడా బిల్లులో చేర్చబడ లేదు. భూమి శిస్తు విధానం ఇజాకంటాక్సు పద్ధతివలె, క్రమాభివృద్ధి సూత్రముపై నిర్మించబడవలె ననే సూచన పూర్తిగా విడిచిపెట్టబడింది. 7 సంవత్సరముల లోపు కాలంలో, భూస్వామిచే రైతు భూమినుండి తొలగించబడకుండా మొదటి బిల్లులో రక్షణ ఈయబడింది. కాని యిప్పుడో? పూర్తిగా వదలివేయబడింది.

ఎంతమందికి వర్తిస్తుంది, ఈ బిల్లు?

బొంబాయి రాజధానిలో, గవర్నమెంటు లెక్కల ప్రకారం మొత్తం 22.91,415 పట్టాలు గలవు. వాటిలో 100 యకరములకు మించిన పట్టాలు 21,110 మాత్రమే. అనగా, 100 కి 1 పట్టా కంటె ఎక్కువ లేదు. ఈ 21,110 పట్టాలలోను పట్టాదార్లు సొంత వ్యవసాయం చేయకుండా, రైతులకు మగతా కిచ్చే భూములు 9,849 పట్టాలలోనే ఉన్నాయి. ఇప్పుడు మంత్రి వర్గం వారు ప్రతిపాదించ నున్న "రైతాంగపు" బిల్లు ఈ 9,849 పట్టాలకు చెందిన భూములకే వర్తిస్తుంది. యకరముల లెక్కలో చెప్పవలసి వస్తే, బొంబాయి రాజధాని యందలి మొత్తం భూ వైశాల్యం 100 కి 9 యకరములకే యీ బిల్లు వర్తిస్తుంది. మొత్తం భూస్వాములలో 100 యకరములకంటె అధికంగా కలిగియుండి, తమ భూమిని మగతా కిచ్చే వారు 100 కి 0.43 వంతున, లేక 1000 మందిలో యించు 4 గురు వంతున ఉన్నారు. ఈ 4 గురు భూస్వాముల క్రింద మగతా చేసే రైతులకే బిల్లు "రక్షణ" యిస్తోంది.

బిల్లులోని ప్రధానాంశములు.

1—1—38 వ తేదీకి పూర్వం 6 సంవత్సరములు వరుసగా భూమిని దున్నే రైతు, బిల్లు ప్రకారం ఆ భూమినుండి తొలగింప బడ కూడదు. కాని కొన్ని షరతులకు లోబడి అతదు సాగు చేయాలి. (1) సదరు రైతు, డిసెంబరు 1938 నాటికి బాకీ పడి యున్నట్లయితే, ఆ బాకీ నంతటిని నాలుగు సంవత్సరముల లోగా, సంవత్సర వాయిదాలతో, భూస్వామికి పూర్తిగా చెల్లించి వేయాలి. (2) ప్రతి సంవత్సరం, మే 15 వ తేదీ నాటికి మగతా సొమ్మును ఎప్పటి కప్పుడు, తప్పకుండా చెల్లించి వేస్తూ ఉండాలి. (3) రైతు సాగు చేసే భూమి ఎల్లప్పుడూ వ్యవసాయార్హమై యుండాలి. (4) సదరు భూమిని వినాశ కరమైన పనులకు ఉపయోగించ కూడదు. (5) భూమిని తాను స్వయంగా సేద్యం చేయాలి, ఇతరులకు కవులుకీయ రాదు.

ఆరేసి సంవత్సరములు వరుసగా సేద్యం చేసే రైతుల లెక్కలు లేవు గాని, అట్టివారు చాలా తక్కువ మంది ఉండి యుండాలి. ఎందువల్లనంటే, భూస్వామి తన రైతు వద్ద ఎక్కువ మగతాను రాబట్టుకోవటానికి మాటి మాటికి అతన్ని భూమినుండి తొలగించి, కొత్త రైతును లెచ్చుకోవడం ఆంధ్ర జిల్లాలలో కూడా మనం చూస్తూనే ఉన్నాం. ఆరు సంవత్సరములకు బదులు ఒక సంవత్సరం అని బిల్లులో చేరిస్తే రైతుకు నిజమైన రక్షణ కలిగి యుండేది.

అంతే గాక, పైన పేర్కొనబడ్డ 5 షరతులు చూస్తే, యీ బిల్లు భూస్వాములకు ప్రతి యేటా రావలసిన మగతాను బకాయి లేకుండా రైతు చెల్లించేటట్లు ఉపయోగపడుతుంది. పాపం రైతు తాను దున్నే భూమిని శాశ్వతంగా రక్షించుకొందామనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం భూస్వామికి మగతాసొమ్ము చెల్లించి వేస్తాడు. కాని, తన కుటుంబఖర్చు గాని, మార్వాడీలకు చెల్లించవలసిన వడ్డీ గాని, వచ్చే సంవత్సరానికి వ్యవసాయపు పెట్టుబడి గాని యేమూల వెదకినా కనపడదు. వీటికిమళ్ళాయెక్కడో ఋణం చేయవలసినదే!

మన రాజధానిలో కూడా ఋణ పరిష్కార చట్టంలో రైతు తన జమీందారుకు చెల్లించవలసిన 1347, 1346 ఫసలీల బకాయిని పూర్తిగా చెల్లించి, అనగా 2 సంవత్సరముల శిస్తు పూర్తిగా చెల్లిస్తే, అప్పుడు పూర్వపు బకాయిలన్నీ రద్దుచేయ బడతాయి. ఇదిగాక 1348 ఫసలీ వస్తోంది. ఇవన్నీ చెల్లించే స్థితిలో రైతు ఉంటే, అసలు బాకీ పడేవాడు కాడు.

బీహార్‌లో కూడా రైతాంగపు బిల్లు ఒకటి శాసనం చేయబడింది. అక్కడ కూడా కాంగ్రెసు మంత్రులే అధికారంలో ఉన్నారు. అయినప్పటికీ వారు జమీందార్లతో ఒడంబడిక చేసుకొని, రైతులకు చేయాలిసినంత ఉపకారం చేయలేక పోయారు.

బొంబాయిలో కూడ యిదే ఘోరం జరుగుతున్నది, కాంగ్రెసు మంత్రి వర్గంవారు. భూస్వాములకు రైతులీయ వలసిన మగతా మొత్తాలు బాకీ పడకుండా, ప్రతి యేటా చెల్లించి వేసే ఉపాయం ఈ రోజున ఏర్పడింది.

రైతుకు "రక్షణ"

ఈ అన్ని "రక్షణ" లకూ మించిన "రక్షణ" రైతులకు ఒకటి బిల్లు ప్రసాదిస్తోంది. రైతులకు, పైన షరతులను మీరక తప్పకుండా రైతు భూమిని సాగు చేస్తున్నప్పటికీ, భూస్వామి ఒక సంవత్సరం నోటీసు యిచ్చి రైతును తొలగించుట కధికారం కలిగియుంటాడు. కాని, అ భూమిపై సొంత వ్యవసాయమైనా చేయాలి. లేదా వ్యవసాయేతర పనులకైనా వినియోగించాలి. మూడు సంవత్సరముల కాలంలో మరొక రైతుకు ఆ భూమిని మగతా కిచ్చుటగాని, పై రెండు విధములైన పనులకు తాను భూమిని వినియోగించ నప్పుడుగాని, మొదటి రైతు తిరిగి అడిగి దానిని తీసుకో వచ్చును.

రైతు ఇంతవరకు తన కీయవలసిన బాకీ అంతటినీ 4 సంవత్సరములలో పూర్తిగా చెల్లించి వేస్తే, ఇది గాక, ప్రతి సంవత్సరం తనకు రావలసిన మగతా అంతా పూర్తిగా చెల్లించివేస్తూ ఉంటే, చెల్లించవలసిన మగతా మొత్తం తానూ—తన రైతూ "కలసి" నిర్ణయించుకున్నదై నట్లయితే, భూమికి ఎట్టి హాని రాకుండా రైతు వ్యవసాయం చేస్తూ ఉంటే,— ఇక భూస్వామి రైతువద్ద స్వాధీనం చేసుకొనే అవసరమే కలుగదు! ఒకవేళ అవసరం కలిగిన ట్లయితే, ఒక సంవత్సరం ముందుగా నోటీసు యిచ్చి, రైతును తొలగించ వచ్చును.

రైతులకు "సదుపాయములు"

రైతులకు పై "రక్షణ"లే గాక కొన్ని "సదుపాయములు" కూడా బిల్లులో చేయబడ్డాయి:

రైతు తాను సేద్యం చేసే భూమిని అభివృద్ధి పరచుటకు కొంత ఖర్చు చేస్తే ఆఖర్చును భూస్వామి వద్ద రాబట్టుకొన వచ్చును.

మగతాకు తీసుకొన్న రైతు చనిపోతే, అతని వారసులు భూస్వామికి పిటీషన్ పెట్టితే, భూమిని వారికే మగతాకివ్వాలి.

(మిగతా 21 పేజీలో)

రైతు కూలీల సామరస్యం

శ్రీ చదలవాడ పిచ్చయ్య

మనదేశం, 200 ల యేళ్ళనుండి, సామ్రాజ్యవాదుల హస్తగతమై పోయి, దోపిడి చేయబడుతూండటంవల్ల, పారిశ్రామికంగా, అభివృద్ధి కావడానికి వీల్లేకండా, వ్యవసాయక దేశంగానే వుండిపోయింది. అందువల్లే మన దేశ నాయకులు కొందరు రైతే వెన్నెముకంటున్నారు. కాని, అంతకన్నా, వ్యవసాయకుడు వెన్నెముకంటి వాండపే చాలా సమంజసంగా వుంటుందని తోస్తుంది.

వ్యవసాయకు డనగా, భూమిని దున్ని జీవితావసరములకు, కావలసిన ధాన్యాన్ని కూరకాయల్నీ, పండించేవాడు. యిలా పండిస్తున్న వాళ్ళలో, దోపిడి చేయబడుతున్న వాళ్ళు రెండు రకాలు.

తమ భుక్తికి చాలని సొంత భూమినుండి వానికి తోడుగా, ధనిక రైతు వద్దో, జమీందారు వద్దో కొంత భూమి గుత్తను తీసుకొని, కొద్దిమంది కూలీల సహాయంతో, భూమిని సాగు జేసి, అందులో పండిన శ్రమ శక్తిని, ధనిక రైతు కర్పించి, సుఖ జీవితాన్ని గడుపుకొనే అవకాశాల్లేక, ఆకలికి అల్లాడిపోతున్న వాళ్ళొక రకం. వీళ్ళని పేద రైతు లంటారు.

సొంత భూమనేది లేకుండా, జీవనోపాధికై, తమ జీవితాల్ని, ధనికరైతులకు, భూస్వాములకు అమ్ముకొని, శ్రమ శక్తి నంతటినే దోపిడి చేయబడి, భుక్తికూడా చాలని, కూలి తీసుకొని, అర్ధాకలితో కాలాన్ని వెళ్ళబుచ్చు తున్నారు. వీరురెండోరకం. వీళ్ళనే వ్యవసాయ కూలీలంటారు. వ్యవసాయ కూలీలు సాంఘిక కట్టుబాట్ల వల్ల రెండురకాలుగా విభజింప బడుతున్నారు.

అందులో ఒకరకం కూలీలను అంటరాని వాళ్ళని, వూరికి వెలుపల దూరంగా నివసించేందుకు యేర్పాటయి వుంది. వాళ్ళని భూస్వాములు, పేదరైతులు, చాలా నీచంగాను, అసహ్యంగా చూడటమే కాకుండా, మర్యాదహీనంగా పేరుపెట్టి పిలుస్తూ, బూతులుతిట్టడం, కొట్టడం, పెత్తనం చలాయించి వెట్టిచాకిరి చేయించు కోవడం, అలవాటై పోయింది. అన్నివిధాల పీడింపబడి, పశువులకన్నా హీనంగా మురుగు కాల్వల ప్రక్కన శిథిల గృహాల్లో సిగ్గు కాపాడుకొనేందుకు వస్త్రమైన లేక, తమ అసహ్యమైన బ్రతుకును లోకానికి వెల్లడిచేస్తూ, న్యాయమనేది దేశంలో లేదనే భావాన్ని వెల్లడిచేసే దృశ్యాన్ని కళ్ళముందర ప్రదర్శిస్తున్నారు. వీళ్ళని మాల మాదిగ లంటారు. (వ్యవసాయ కూలీలలో వీళ్లే అధిక సంఖ్యాకులు)

రెండోరకం కూలీలచేత, సంఘంలోని పై తరగతుల వాళ్ళందరు తమ యిళ్ళల్లో చాకిరి చేయించుకొని, తీరిక సమయాల్లో పొలం చాకిరి కుపయోగించు కొంటారు. వీళ్ళను అంటరానితన మొక్కటే తక్కువగాని, మిగత వ్యవహారమంతా మొదటి రకం కూలీలలాగానే వుంటుంది.

ధనికులైన జాతీయ నాయకులు కొందరు ప్రస్తుతం జరుగుతున్న ప్రచారంవల్ల, పేద రైతులు కూలీ లెక్కడ కలసి మెలసి, వాళ్ళ న్యాయమైన హక్కుల్ని పొందుటకై ఎపుడు పోరాటాన్ని సాగిస్తారో అనే భయంతో, సోషలిస్టులమైన్మ లేనిపోని దురభిప్రాయాల్ని ప్రజల్లో కల్గిస్తున్నారు. స్వార్థం కొరకై చేస్తున్న మోసాన్ని మనం (అంటే సోషలిస్టులం) ఎదుర్కొనేందుకు త్వరలో మేల్కొనాలి.

ప్రస్తుతం పని చేస్తున్న రైతు సంఘాలు గాని, కూలి సంఘాలుగాని, తగిన ప్రచారం కావించక పోవడం వల్ల స్వార్థపరులైన కొందరు ధనిక జాతీయవాదుల మోస ప్రచారానికి, పీడింపబడే వారిలో అవకాశం దొరికింది.

అదీ కాకుండా మనం యింతవరకూ, ఒక నిర్ణీత కార్యక్రమంతో, ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, పేదరైతు, కూలీ ఐక్య సంఘటనానికి పని చేయలేద నొప్పుకు తీరాలి.

ఇపుడైనా వెంటనే, సామ్రాజ్య వ్యతిరేక విప్లవ శక్తులైన, పేదరైతు కూలీలలో ఒక నిర్ణీత కార్యక్రమాన్ని ముందుంచుకొని పని చేసేందుకు శ్రద్ధ వహించాలి.

సాంఘికంగా వున్న యిబ్బందుల వల్ల, ఒక్కనాడుగా, పేద రైతులను, కూలీలను, కలసి ఒకే మీటింగులో కూర్చోబెట్టటానికి, ఇద్దరి కష్టాలు పోయేందుకు ప్రయత్నించుకోమని చెప్పటానికి వీల్లేదని అనుభవంవల్ల తెలుస్తూంది. కాబట్టి, పేదరైతు వ్యవసాయ కూలి ఐక్య సంఘటనానికి పని చేసేటప్పుడనే వారింతా ప్రత్యేక సంఘాలుపెట్టి ప్రత్యేక సమావేశాలు జరుపుతూ ఒకరితో ఒకరు కలసి పోరాటం సాగిస్తే వుండే లాభాల్ని గురించి చెపుతూ అందుకు సమాధానంగా కార్మిక కర్షక రాజ్యమైన రష్యాను నిదర్శనంగా చూపిస్తూ అన్యోన్య భావాన్ని మనసుల్లో నింపించి నట్లయితే, ఆపైన వాళ్ళలో జాతీయ భావాలు పుట్టి ఒకరొకరు అర్థం చేసుకొని, కలసి జాతీయ పోరాటాన్ని సాగించేందుకు తప్పకుండా సిద్ధపడతారు.

అలాకాకుండా, మొదట్లోనే, భేదాభిప్రాయాలు, (అంటే సాంఘికంగా వున్న యిబ్బందులు) గల, రెండు శక్తుల్ని ఒకచోటే చేర్చి, కూలీలను, మర్యాదగానే పిలవాలనీ, వాళ్ళకు రైతులను, వేరుగుండకూడదనీ, యిద్దరూ, పై సంఘాలవారిచేత దోయబడుతున్నారనీ, యింకా.... ....చెప్తాం. కాని, దానిమూలంగా, రైతుల్లో ఒక విధమైన అనుమానం కల్గుతూందంటే, రైతు, ఆ కూలీలమైన పూర్వం వస్తున్న పెత్తనం ఒక్కమాటుగా తీసివేసేందుకు, రైతుల్ని, కూలీల్ని కలపి సంఘం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామనే, దురూహను పెంపొందించుకొంటారు. అది పెంపొందడానికి కారణం, రైతుల్లో జాతీయ భావం అభివృద్ధి కాకపోవడమే.

అందుకనే మనం ముందుగా, రైతుల్లోను కూలీలలోను, జాతీయభావాలు పెంపొందేలా చేస్తే, ఆపైన యిద్దర్నీ కలపి ఒకే మీటింగులో, కూర్చోబెట్టనూవచ్చు. స్వాతంత్ర్యం కొరకు అగ్నిగుండాల్లోను దూకించవచ్చు. యింకా, బలి వేదికలపై నెక్కించనూవచ్చు. రైతుల్లో యేమాత్రం చైతన్యం రాకమునుపే, మనం యిద్దర్నీ కల్పి ఒక మీటింగుగా ఏర్పాటుచేయడం, ధనిక రైతులకు కావలసినంత విమర్శనావకాశ మిచ్చి లోలోపల పేద రైతు-లలో సలరత్వాల్ని రేకెత్తించడానికి అవకాశమిచ్చిన వాళ్ళ మౌతాం.

కాబట్టి, ప్రతి కామ్రేడ్ ముఖ్యంగా జ్ఞాపకం వుంచుకోవలసిన దేమంటే, త్వరపడి, ప్రజ లంతా, మన వుద్దేశ్యాలతో సరిచూస్తారనే నమ్మకంతో, మొదట్లోనే ఏక సమావేశాలు జరిపి, పని చేసేందుకు ఆటంకాల్ని అభివృద్ధి చేసుకోకుండా, నెమ్మది, నెమ్మదిగా వాళ్ళలో, జాతీయా భావాలు పెంపొందేలాచేసి యిద్దరి మధ్యా అన్యోన్యతను పెంపొందించేందుకు; వాళ్ళ, వాళ్ళ, దైనందిన పోరాటాల్లో పాల్గొంటూండి, కలతలు పెరగకండా, సాధ్యమైనంత వరకు, చక్కబెట్టుకు పోతుండాలి. ఇలా కొంత కాలం, మనం పని చేశామంటే తప్పకండా వాళ్ళలో చైతన్యం కలిగి, ఒకర్నొకరర్థం చేసుకొని, చేతులు చేతులూ కలిపి, సామ్రాజ్య వ్యతిరేక పోరాటాన్ని నడిపే విప్లవ శక్తుల్లా తయారౌతారు.

గ్రంథావలోకనము

పరాధీన భారతదేశం

రచయిత: దేశరాజు రామచంద్రరావు. 108 పేజీలు వెల 0—6—0. దొరకుచోటు:— డి. రామచంద్రరావు, వకీలు, రాజోలు, తూర్పు గోదావరి జిల్లా.

*

ఈ పుస్తకము గ్రంథకర్తగారును, సత్య సుబ్రమణ్యం గార్లచే రచింపబడి 1923 లో ప్రకటించబడిన "మనకీ దారిద్ర్యమేల" అను గ్రంథమునకు అనుబంధమని చెప్పవచ్చును. "మన దేశ ప్రజలు బ్రిటిషు సామ్రాజ్యవాదులాక్రమించక పూర్వము సంపూర్ణ సౌఖ్యము ననుభవించు చుండిరి, ఆక్రమణా నంతరము దేశీయ పరిశ్రమలు నాశనం చేయబడి నిప్పు అంటించు అగ్గిపుల్ల లగాయతు కట్టు వస్త్రము వరకును నిత్య కృత్యముల కవసరమగు ప్రతి వస్తువునకు అన్యదేశముపై ఆధార పడవలసిన గతి పట్టినది. క్షామము చేతను, ఆకలి బాధ చేతను ప్రజలు బాధపడు చుండ మన దేశపు ఆహార పదార్థము లన్యదేశముల పాలగు చున్నది. వృత్తులు లేక దేశీయులు తహతహలాడుచుండ ప్రత్తి మొదలగు ముడి సరుకులు విదేశములకు పోయి వస్తురూపమున తిరిగి వచ్చుచున్నవి." అని ఉదాహరణ కవసరమగు లెక్కలలో (ప్రాతవి అయినా) గ్రంథకర్త గారు నిరూపించారు.

కాని బ్రిటిషువారి ఆక్రమణకు అవకాశ మిచ్చిన అప్పటి భారత సమాజంలోని సాంఘిక రాజకీయ లోటుల గురించిగాని, బ్రిటిషు వారి ఆక్రమణకు కారణమైన వారి సమాజంలోని మార్పుల అభివృద్ధి గురించిగాని గ్రంథకర్తగారు శాస్త్రీయ దృష్టితో చర్చించలేదు. అందుచేతనే నేడు మన సమాజం నేడు అనుభవించుచున్న దుర్భర దారిద్ర్యం నుండి బయటపడుటకు మార్గం చూపించలేక గాంధిగారు బోధించుచున్న గ్రామ పరిశ్రమలకు మరలుటే శరణ్యమని తెలిపినారు. ఒకపుడు చేతి పరిశ్రమలచే తులతూగుచూ, రాజకీయ స్వాతంత్ర్యం కలిగి వుండిన భారతదేశం స్వాతంత్ర్యం గోల్పోయి దానితోపాటు పరిశ్రమలు నాశనమైనవని గ్రహించిన వీరు, పరాధీనతలో వున్న నేడు అప్పటికంటే ఎన్నోరెట్లు అభివృద్ధి చెందిన ప్రపంచ కాపిటలిజం పోటీకి గ్రామ పరిశ్రమలు నిలువజాలవని గుర్తించలేకపోయారు.

ఇప్పుడు దేశ మనుభవించుచున్న పన్నుల భారం, సైన్యపు ఖర్చులు, ఉద్యోగుల హెచ్చు వేతనములు, బ్రిటనుకు పోవుచున్న ధన ప్రవాహం వగైరాలపై యితర దేశాలతో సరిపోల్చుతూ చక్కగా వ్రాసారు. 1935 యిండియా చట్టంలో గవర్నరు జనరల్ గవర్నర్లకుగల అధికారాలు, వాణిజ్య రక్షణల గురించి వ్రాసారు. కాంగ్రెసులో చేరి స్వాతంత్ర్య పోరాటాన్ని కొనసాగిందాలని హెచ్చరించారు. మొత్తముపై గ్రంథము జాతీయ అభిమానం రేకెత్తించు చుంది. ఇందుకు గ్రంథకర్తగార్కి అభినందనాలు.

*

వ్యవసాయదారుల ఋణ పరిష్కారచటం.

గ్రంథకర్త:— పెనుమత్స సత్యనారాయణ రాజుగారు బి. ఎ. బి. ఎల్, మద్రాసు. పేజీలు 74 వెల 0—8—0. పుస్తకాలకు: వంగల అట్చ్యుత రామయ్య గారు, భీమవరం, ప॥ గోదావరి జిల్లా, అని వ్రాయండి.

*

మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గం చేసిన ఋణ పరిష్కార చట్టమును గ్రంథకర్త గారు ఏయే పరిస్థితులలో శాసనము అనువర్తించునో సామాన్యులకు తెలియునటుల రచియించారు. ఉదాహరణలిచ్చి సుగమం చేశారు. ఇతర దేశాలలో ఏయే పరిస్థితులలో ప్రజలకు తోడ్పడుటకిట్టి శాసనాలు గావించబడినాయో కూడా తెలియచేసారు.

సామాన్యులు శాసనము తామే అర్థం చేసుకొను నటులనూ, సకాలంలోనూ ప్రకటించిన గ్రంథకర్త గారు ప్రశంసాపాత్రులు.

మ. చం.

*

స్టాలిన్ — లడ్విగ్‌ల సంభాషణ.

అనువాదకుడు:—కాజ శివరామయ్య గారు, బి. ఏ. క్రౌన్ సైజు. పేజీలు. 28 వెల అణా. పుస్తకాలకు:— ఆదర్శ గ్రంథ మండలి, యలమర్రు, కృష్ణాజిల్లా.

*

ప్రఖ్యాత జర్మను రచయితయగు ఎమిల్ లడ్విగ్ స్టాలిన్‌ను కొన్ని ప్రశ్నలు వేస్తాడు. అవి ఒక రష్యా స్వదేశ విదేశ వ్యవహారాల గురించే గాదు. చివరకు స్టాలిన్ పొగగొట్టంను గురించి కూడా సిద్ధాంతాలతో మేళవించి ప్రశ్నించుతాడు. ఈ ప్రశ్నలన్నిటికీ స్టాలిన్ చెప్పిన జవాబులు చాలామంది అనుమానాలను పారద్రోలుతాయి. ఈచిన్న పుస్తకం, రష్యాను గురించి, కమ్యూనిజాన్ని గురించిన అపోహాలు తీర్చుకోడానికి సహాయపడు తుంది.

అనువాదం సరళంగానే సాగింది. కాని బూర్జువా అనే పదానికి భూర్జువా అని వాడారు. అది సరికాదు.

సంపాదకులు పరిచయం వ్రాస్తూ 'స్టాలిన్ మామ' అనే పదాన్ని ఉపయోగించారు. అది గ్రంథంయొక్క గంభీరతను దిగజార్చుతుంది.

ఇంత చౌకలో ఇలాంటి ఉత్తమ గ్రంథాలను అందించు ప్రకాశకులనూ, గ్రంథకర్తనూ ప్రశంసించాలి.

టి. వి. [illegible]

మార్క్సిజము : చారిత్రక భౌతికవాదము

శ్రీ కస్పా వాసుదేవరావు

౨

మార్క్సిజము యొక్క ఆదర్శమును సఫలము గావించుటకు సరియైన సాధనము మార్క్సు యొక్క సిద్ధాంతములే. కాపిటల్, లేబరు, అనునవి సంఘమున విరుద్ధ విషయము లగుటచే కాపిటలిజమునకు మాంద్యము [crisis] తనంతట అదే తప్పక కల్గునని పెట్టీ బూర్జువా వర్గములలోని కొంతమంది విద్యాధికులకు నమ్మక ముండెడిది. అందు మూలమున బూర్జువా ప్రభుత్వము తప్పక విచ్ఛిన్నమై పోవునని వారనుకొందురు. వీరి యభిప్రాయము ప్రకారము శ్రామిక వర్గ విప్లవ పోరాటము అవసరము లేకయే సోషలిజమ్ సమకూడునని ఒక మూఢ నమ్మకము కలదు. కాని మార్క్సు యొక్క సాంఘిక విప్లవ మటువంటిది కాదు. సామ్రాజ్య వాదుల ఉద్యోగులను, అనార్కిస్టులు చంపుట గాని, సామ్రాజ్య వాదుల నందరినీ వ్యక్తులను ఒకే దెబ్బతో నశింపజేయుట గాని మార్క్సిజము చెప్పదు. మార్క్సు యొక్క సాంఘిక విప్లవము వర్గకలహముతో కూడుకొన్నది. దిన దిన ప్రవర్ధమానమగుచు ఈ వర్గ కలహము ప్రధాన విప్లవమునకు దారి తీయును. అనార్కిస్టుల పద్ధతి కంటక భూయిష్ఠమును అపమార్గము బట్టినదియు నైనది. ఇట్లే కాపిటలిస్టు పద్ధతులలో నున్న వ్యుత్పత్తి విధానమును సంస్కరించుటకు చేయు ప్రయత్నములు కూడ నిరర్థకములు. ఇట్లే కాపిటలిజమును నిర్మూలించుటకు చేయు తదితర అశాస్త్రీయ ప్రయత్నము లన్నియు నిష్ఫలములు. ఇట్లే బూర్జువా ప్రభుత్వమును నిర్మూలించుటకు శ్రామిక వర్గము కూడ అశాస్త్రీయముగ ప్రవర్తింప కూడదు.

సాంఘిక విప్లవమును కలుగ చేయు మార్క్సిజం "తీవ్రవిషయము" కాని మితవాదులయొక్కయు, సంస్కార వాదులయొక్కయు పద్ధతుల నవలంబించదు. భావ తరంగముల మీద అల్లలాడుచు పూర్వాప్రపంచమున చేరపోవు భావ వాదుల వలె గాక శాస్త్రీయ వాదము కార్యాచరణకు మార్గము చూపును. సోషలిస్టు ప్రభుత్వమును స్థాపించుటకు శ్రామిక వర్గము గావింప వలసిన పను లన్నియు మార్క్సిజమునందు తెలియజేయబడినవి. ప్రతి సాంఘికోద్యమము ఒకానొక లంగతికి చెంది యుండును. దానిని మార్క్సు మిక్కిలి సహేతుకముగ సాంఘిక శాస్త్రమును సాంఘికోద్యమమును గ్రహింప గల్గెను. శాత దీవిషయములు విశదీకరించినది గతితార్కికవాదము ననుసరించియే. కొంత మంది వేదాంతులు "మార్పు" [change] అనునది ఊహ మాత్రమే నని ఎండమావుల వలె నిజమైనది కాదనియు తలంతురు. కాని మార్పే నిజమైనదని మార్క్సు అభిప్రాయము. మార్పే లేకపోయిన సంఘము కొన్ని కోట్ల సంవత్సరముల క్రింద ఎట్లుండెనో అట్లే ఉండవలసినది. ఇట్టి మార్పులు సర్వదా కల్గుచుండుట మూలముననే సంఘమునందు తాత్కాలికముగ విషయముల స్థిరత్వమును గాంచ గల్గుచున్నాము. ఏదైన సమస్య గతి కల్గిన [when put in practice] గాని యవధిని పొందలేదని మార్క్సు చెప్పెను. అందులకే మార్క్సు యొక్క గతి తార్కిక వాదము శక్తి, కర్మ, అభివృద్ధుల [power, action and growth] గూర్చి తెలియ జేయును. ఈ గతితార్కిక వాదము ననుసరించి ప్రపంచ పరిస్థితుల నన్నిటిని శాస్త్రీయముగ విభజింపవచ్చును. ఈ విభజన ఫలితముగా అన్ని కర్మ-ప్రతికర్మలు [action and reaction] మూలకంద మగు "అన్నియు గతి కల్గియుండును" అను సిద్ధాంతము నుండియే బయలుదేరినట్లు తెలియును.

మానవ కర్మ (Human activity) ఫలితముగా భావి విషయ, భవిష్య ద్సమస్యలు ఏర్పడుచూ, వాటి ననుసరించి మరి కొన్ని ఏర్పడుచూ ఉండును. ఈ కర్మ (action) కర్మల ఫలితములు అన్నియు గతి తార్కిక పద్ధతి ననుసరించియే జరుగు చుండును. తర్కము యొక్క సారాంశమును, దాని పుట్టుకను, అభివృద్ధిని సరియైన గతి తార్కిక వాదము విశదముగా తెల్పును. చారిత్ర విషయములు సహేతుక గతి మూలముననే కల్గును. గాని భావముల తోడను, అభిప్రాయములతోడను కల్గదని తెలిసికొనుటయే గతి తార్కికము నెఱుంగుట కూడ కల్గు చున్నది. ఈ గతి తార్కిక వాద దృష్టిలో చరిత్రను గాంచిన మానవుని కోర్కెల నెరవేర్చు కొనుట కాతడు గావించు కర్మల సంపుటియే చరిత్ర యని తెలియుచున్నది. మానవునికి జ్ఞాన మున్నది. ఆలోచనా శక్తితోడను, ఆ శక్తి తోడను తన ఆదర్శమును నెరవేర్చుటకు మానవుడు పనులు గావించిన సాంఘిక చరిత్ర యందిమిడి పోవును. ప్రకృతికిని, చరిత్ర లేక సంఘాభి వృద్ధికిని భేద మున్నది. కాబట్టి వ్యక్తి గతాభిప్రాయమునకును, సంఘాభి ప్రాయమునకును భేదముండ వచ్చును. కాని అందు మూలమున మనము నిస్పృహ చెందవలసిన అవసరము లేదు. స్వాతంత్ర్యము, ఆవశ్యకత, వ్యక్తి గతాభి ప్రాయము, సంఘాభి ప్రాయముల గూర్చిన మార్క్సు సిద్ధాంతములు ఎల్లరికిని జ్ఞాన దీపికలుగ నుండును. హెగెల్, డార్విసుల సిద్ధాంతములను మార్క్సు అధారముగా తీసికొనెనే కాని వాటినే యభివృద్ధిచేసి వారి శిష్యులతో చేరలేదు.

సాంఘిక విషయములను దేనికది ప్రత్యేకించి మనము తెలిసి కొనలేము: సంఘమునకు సంబంధించిన విషయము లన్నియు ఒక దాని కొకటి ప్రత్యేక సంబంధమును, సార్వ జననమైన మరియొక సంబంధమును కల్గి యుండును. బూర్జువా సిద్ధాంతీకరణుదు కూడ సోషలిస్టులకు వలెనే ప్రస్తుత సంఘ పరిస్థితులు మారవలెనని పల్కు చుండును. అట్టి వానిని సాంఘిక విప్లమును కోరు మార్క్సిస్టుతో పోల్చుట తెలివి తక్కువ. సంఘంలో మార్పు రావలెననిన తోడనే పని పూర్తి కాలేదు. ఆ మార్పులను గావించు సాధనము లేవియో, ఆ మార్పు లేవియో, ఆ మార్పుల నెట్లు గావింప వలెనో—యివి అన్నియు వివరముగ తెలియజేయ వలెను. సిద్ధాంతము, దాని యాచరణ; కారణము, దాని ఫలితము; గతిలేక ఉద్యమము దాని ఫలితము, మొదలైనవి నైజములు కాననే భౌతికములును అయి ఉన్నవి. సంఘ రూపము కారణము నాధారము చేసి కొని యుండునని మార్క్సు చెప్పినను ప్రతి మానవుడు కారణమునకు లొంగి ప్రవర్తించు ననుట సరియైన అభిప్రాయము కాదు. "ఆవరించి యుండు పరిస్థితుల ననుసరించి మార్పు కల్గుట, అట్లే మానవుని మనస్సును మారుచుండుట విప్లవ ఆచరణ [Revolutionary Practice] యని యర్థము చేసికొనవలయును." అని మార్క్సు చెప్పినాడు. మార్పులను చెందుచున్న సంఘము యొక్క రూపము లన్నిటిని మార్క్సు సంఘము యొక్క "నైజ గుణములు" [tendencies] అని చెప్పినాడు. ఈ రూపములకు పోవియటునందు ఉదాహరణములు దొరకును. కాపిటల్ నుండి లేబర్ నకు జరుగు మార్పునందు కొన్ని పూర్వపు "సోషలైజేడ్" వ్యుత్పత్తి పద్ధతులను ఉంచి మరి కొన్ని ప్రాత వ్యుత్పత్తి పద్ధతులను నిర్మూలము గావింపబడెను. ఈ రెంటి ననుసరించి ప్రాత పద్ధతులను కొత్త పద్ధతులను తాత్కాలికముగ మిశ్రమము గావించిన రూపము కాక సరియగు నూతన రూపము నొక దానిని తయారు చేయ గల్గిరి. ఇట్టి సాంఘిక మార్పులు ఆవశ్యకములని మార్క్సు యొక్క అభిప్రాయము. ఈ సందర్భమున గూడ ఇట్టి మార్పులు తమంతట తామే జరుగవని మార్క్సు నొక్కి చెప్పినాడు. ఒక శక్తి యుతమైన మార్క్సిస్టు సంస్థయొక్క నాయకత్వమే శ్రామిక వర్గ ప్రభుత్వమునకు దారి తీయగలదు. ఈ వర్గ కలహమునకు బదులుగ డెమాక్రసీ గాని, ఇతర పద్ధతులు గాని మార్క్సిస్టు పద్ధతు లొప్పుకొనవు.

3.

సాంఘిక విప్లవ సిద్ధాంతములు. సాంఘిక విప్లవము మార్క్సిజము యొక్క ప్రధాన విషయములు. అందు చేతనే మార్క్సు యీ విప్లవమునందు బూర్జువా వర్గ మే రీతిగ ప్రవర్తించునో చెప్పినాడు. "నూతన సాంఘిక నిర్మాణంనకు వలయు పరిస్థితులన్నిటిని బూర్జువా సంఘము అనాలోచితముగ తయారు చేయును. ఇట్లు తయారైన సంఘ పరిస్థితులలో ప్రపంచమున మానవుల ఒకరి మీద ఒకరు ఆధారపడి యుందురు. ఇంతే కాక, వ్యుత్పత్తి సాధనములలో విపరీతమైన యభివృద్ధి జరుగును. శాస్త్ర విజ్ఞానముయొక్క సహాయమే వ్యుత్పత్తి సాధనాభివృద్ధికి ముఖ్యముగా నుండును. భూమ్యోపరి భాగమును వాతావరణ విపర్యము లెట్లు ఘనీభవింప చేసినవో అట్లే బూర్జువా వర్గపు పరిశ్రమలు. వారి యార్థిక తత్త్వము ఒక నూతన ప్రపంచ నిర్మాణమునకు ఆధారము లగును." ఇందు మూలమున మార్క్సు బూర్జువా వర్గమును పొగడుచున్నాడని యనుకొనరాదు. బూర్జువా వర్గీయుల విపరీత సౌఖ్య జీవితములను గూర్చి మార్క్సు యిట్లని చెప్పినాడు. "పణ్యాంగనల మాట అటుండనుంచి శ్రామిక వర్గీయుల భార్యా సుతల మానముల చెరచుటయే కాక, ఒకరి భార్యల యింకొకరనుభవించుట బూర్జువా వర్గీయులకు సంతోష కరమైన విషయము" బూర్జువా వర్గము సంఘమునీ విధముగ తయారు చేసినది.

[ఇంకా వున్నది]

ప. గో. జిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యవర్గ సమావేశము.

పై సంఘ సమావేశము 26-8-38 తేదీ పాలమూరులో మధ్యాహ్నము 2 గంటలకు జరుగును. చాల ముఖ్యవిషయములు చర్చింప వలసి యున్నది గాన సభ్యులెల్లరు తప్పక రావలెను.

విషయములు

1. జిల్లాబోర్డు ఎన్నికలు
2. పార్టీ నిర్మాణము
3. ఇతర ముఖ్యవిషయములు

ఉ. రామం,
కార్యదర్శి
22—8—38

★

కృష్ణాజిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ.

8—8—1938 వ తేదీ గుడివాడ తాలూకా రైతు సంఘం ఆఫీసు నందు మధ్యాహ్నం 2 గంటలకు కామ్రేడు శెట్టిపల్లి వెంకటరత్నం గారి అధ్యక్షతను సమావేశమై ఈ దిగువ తీర్మానాలు ఏకగ్రీవముగా ఆమోదించబడెను.

1. చిరకాలము నుండి రైతు సేవ చేయు చున్న దేశభక్తుడును, త్యాగమూర్తియునగు కామ్రేడు గుత్తికొండ సత్యనారాయణగారి అకాల మరణమునకు చింతిల్లుచూ వారి కుటుంబమునకు సభవారు తమ సానుభూతిని తెలియ జేయు చున్నారు.

2. సామ్రాజ్యతృష్ణకు, దోపిడి విధానానికి మూలమైన యుద్ధాలను బహిష్కరించాలని అఖిలభారత కాంగ్రెస్ మహాసభవారు ఫైజుపూరు, హరిపూర్‌లోను తీర్మానించి నప్పటికిని దేశీయులంతా తమ ప్రతికూలతను చాటినప్పటికిని యుద్ధాలను బహిష్కరించాలని ప్రచారం చేస్తే శిక్షపాత్రమని ప్రభుత్వం వారు భారత శాసన సభలో ప్రవేశపెట్టిన అమానుషచట్టాన్ని తీవ్రంగా నిరశిస్తున్నాము. ఆచట్టాన్ని తీసివేసేటంతవరకు ప్రతి గ్రామంలోను సభలు జరిపి ఆందోళన చేయవలసినదిగా పార్టీ సభ్యులను కోరటమైనది.

3. మద్రాసు మంత్రివర్గం కమ్యూనిస్టు పార్టీని గురించి 10-8-38 వ తేదీ యిచ్చిన ప్రకటన కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికకు విరుద్ధముగా వుండి పౌరసత్వ హక్కుల పోరాటాన్ని అటంక పరుస్తోంది. సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులలో తీవ్రశక్తిమైన కమ్యూనిస్టు పార్టీపై యిట్టి ప్రకటనజేసి స్వాతంత్ర పోరాటాన్ని బలహీనం చేయించటం మద్రాసు కాంగ్రెసు మంత్రి వర్గానికి తగదని అభిప్రాయపడుచూ ఆ ప్రకటన నుపసంహరించుకొని కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించ వలసినదిగా మంత్రివర్గమును కోరుచున్నారు.

4. ప్రతిజిల్లా కార్యనిర్వాహకవర్గ సభ్యుడు "నవశక్తి"కి కనీసం అయిదుగురు చందాదార్లను చేర్పించాలని కోరుచున్నాము.

5. కాంగ్రెసు సభ్యులను, పార్టీసభ్యులను విరివిగా చేర్పించాలి. సభ్యులనుచేర్చు బాధ్యత వహించుటకు ఈ దిగువ వారిని ఈదిగువ ఫిర్కాలకు నియమించటమైనది.

గుడివాడ తాలూకా

1. నందివాడ ఫిర్కా— అచంట రామబ్రహ్మంగారు
2. గుడివాడ ఫిర్కా—కొసరాజు శేషయ్యగారు
3. గుడ్లవల్లేరు ఫిర్కా— కానూరి బలరామయ్యగారు
4. ముదునూరు ఫిర్కా—వి. సుబ్బారావు గారు
5. పామర్రు ఫిర్కా— కాట్రగడ్డ రాజగోపాలరావుగారు

దివి తాలూకా

కాజ ఫిర్కా—కోనేరు రాజగోపాలరావుగారు

మోపిదేవి ఫిర్కా— వంరంనేని అచ్యుత రామయ్యగారు

నందిగామ తాలూకా

కంచరచెర్ల, నందిగామ ఫిర్కా— వాసిరెడ్డి నారాయణరావు, పొట్లూరి సుందరంగారు

మునగాల—వేములపల్లి ఆంజనేయులుగారు

కలవపాముల } వెల్లంకి విశ్వేశ్వరరావు,
19-8-1938 } ప్రధాన కార్యదర్శి.
కృ. జి. కాం. సో. పార్టీ.

★

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహక వర్గ సమావేశము.

పై సమావేశము సెప్టెంబరు 1 వ తేదీని బెజవాడ నవశక్తి కార్యాలయములో జరుగును. కార్యనిర్వాహక సభ్యులందరు రావలె ప్రార్థన.

పుచ్చలపల్లి సుందరయ్య
కార్యదర్శి
24—8—38.

వార్తాలహరి

4. క్రిమినల్ లా అమెండుమెంటు యాక్టును సమర్థిస్తూ శాసనసభలో రాజగోపాలాచార్యులు గారిచ్చిన సమాధానమునకు ఈ సభవారు అసంతృప్తి తెలియజేయుచూ, త్వరలో క్రిమినల్ లా సవరణ చట్టాన్ని రద్దు చేయవలసినదిగా కోరుచున్నారు.

తెనాలి } ఇట్లు,
21-8-38. } ముత్తేవి మాధవాచార్య.
కార్యదర్శి.
ప॥ కాం॥ సో॥ పార్టీ

★

కాంగ్రెసు సభ్యుల సమావేశం మల్లిపూడి.

12-8-38 వ తేదీ సాయంకాలము ఆనందరావుగారి అధ్యక్షతను సమావేశమై ఈ దిగువ తీర్మానములు గావించబడెను.

1. మంజువాణీ ప్రెస్ పనివారల సమ్మెను బలపరుస్తున్నారు.

2. కాశీపట్నంలోని రైతుల పోరాటమును అభినందించుచూ, జిల్లా, రాష్ట్ర సంఘాలవారిని సహాయము చేయమనియు, మంత్రివర్గంవారిని సహాయము చేయమనియు;

3. యుద్ధ వ్యతిరేక ప్రచారము చేసే వారిపై 2 సం॥ ఖైదుశిక్షను నిరసించుచూ, యుద్ధ వ్యతిరేక దినంగా ఒకరోజు ఏర్పాటు చేయమని అ॥ భా॥ కాం॥ వారిని కోరుచున్నారు.

4. ఈ గ్రామంలో గోస్తనదీ కాలువ 24 మైళ్ళ 3 ఫర్లాంగులో దిడిపైపు తూర చిన్నది కాన పెద్ద తూరలు యిప్పించమని మంత్రులను కోరుచున్నాము

5. ఈ 24 మైళ్ళ, 3 ఫర్లాంగులో యున్న మైపున దూము యిప్పించమనియు,

6. గ్రామంలో రోడ్డు లేక చిక్కుపడుచున్నాము గాన రోడ్డు వేయించమని జిల్లా కాంగ్రెసువారు. బోర్డువారితో చెప్పి వేయించమనియూ తీర్మానించబడెను. మరికొన్ని తీర్మానాలు కూడ గావించబడెను.

ఇట్లు,
గుమ్మడిమెట్ల సత్యనారాయణ,
కార్యదర్శి.
14—8—38.

★ ★ ★

సప్తమ ఆంధ్ర రాష్ట్ర రైతు మహాసభ.
వీరపల్లి (కృష్ణాజిల్లా)
సెప్టెంబరు **3, 4, 5** తేదీలలో

తెనాలి పట్టణ కాంగ్రెసు సోషలిస్టు పార్టీ.

19-8-38 సాయంత్రం 5½ గంటలకు పట్టణ కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ సాధారణ సమావేశము ఆఫీసులో గొడావలి ఆంజనేయులుగారి అధ్యక్షతను జరిగెను. సభలో ఈ క్రింది తీర్మానములు ఆమోదించబడెను.

1. మద్రాసు ప్రభుత్వమువారు నిషేధింపబడి వున్న కమ్యూనిస్టు పార్టీపైన దానిపేరులో ప్రకటించిన ఏవో కాగితాలను ఆధారంగా చేసుకొని దాడి వెడలుతూ వేసిన ప్రకటనను ఈ సభవారు ఖండిస్తూ, పౌరసత్వ హక్కుల కొరకు పోరాడవలసిన కాంగ్రెసు మంత్రివర్గమే ఈ విధముగు ప్రకటన గావించినందులకు విచారిస్తూ, కమ్యూనిస్టు పార్టీపై నిషేధమును తొలగించ వలసినదిగా ఈ సభవారు మంత్రివర్గం వారిని కోరుచున్నారు.

2. భారత శాసనసభలో ప్రభుత్వమువారు తెచ్చిన యుద్ధ ప్రతికూల ప్రచారాన్ని అరికట్టు బిల్లును ఈ సభవారు ఖండిస్తూ, ఈ బిల్లు ప్యాసు కాకుండా చేయుటకు శాసన సభ్యుల పైన ప్రభుత్వం పైన తగిన ఒత్తిడి తీసుకొని రావలసినదిగా ప్రజలను ఈ సభవారు హెచ్చరిస్తున్నారు.

3. ఫెడరేషనుకు, యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రచారాన్ని తాల్లూకాలో సాగించుటకు ఒక తాలూకా సామ్రాజ్య ప్రతికూలుర సమావేశమును జరుపుటకు ఈ సభవారు తీర్మానించు చున్నారు.

★ ★ ★

నోటీసు.

భీమవరం తాలూకాలోని గ్రామ కాంగ్రెసు సంఘ అధ్యక్ష కార్యదర్శుల సమావేశము ఈ క్రింది సూచించిన యజండా ప్రకారము ఆయా నిర్ణయ తేదీలందు జరుగును. కావున ఫిర్కాలోని గ్రామ కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శు లందరు రా ప్రార్థన.

ఎజండా.

(1) జిల్లా బోర్డుకు నిలచు అభ్యర్థులను గురించి.

(2) కాంగ్రెసు సంఘములు కట్టుదిట్టము చేయుటను గురించి.

(3) కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను విరివిగా చేర్చుటను గూర్చి.

(4) కార్యదర్శి తెచ్చు యితరములు.

15—8—38 వ తేదీ కాళ్ళ స్కూలులో బొండాడ ఫిర్కా సమావేశం.

16—8—38 వ తేదీ భీమవరం తాలూకా కాంగ్రెసు ఆఫీసులో భీమవరం ఫిర్కా సమావేశము.

17—8—38 వ తేదీ ఆకివీడు బోర్డు స్కూలులో ఆకివీడు ఫిర్కా సమావేశం.

18—8—38 వ తేదీ కోలమూరు స్కూలులో ఉండి ఫిర్కా సమావేశం.

19—8—38 వ తేదీ గరగపర్రు గ్రామములో ఉండి ఫిర్కా సమావేశం.

20—8—38 వ తేదీ తోలేరు శివారు సూర్యరాజుపేటలో వీరవాసరం ఫిర్కా సమావేశము.

భీమవరం } గొ. వెంకట్రామరాజు,
14-8-38. } ప్రధాన కార్యదర్శి.

★ ★ ★

రైతు సంఘ స్థాపన.

నర్సాపురము తాలూకా రైతు సంఘము వారి యాజమాన్యమున ది 10-8-38 తేదీని గుమ్ములూరు గ్రామములో రైతు సంఘము స్థాపించబడి, ఎన్నికలు జరుపబడినవి. యీ దిగువ వారు అధ్యక్ష కార్యదర్శులుగా ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

అధ్యక్షులు శ్రీయుత శ్రీపాద రామకృష్ణ శర్మగారు (మెంబరు తాలూకా కాంగ్రెస్‌కమిటీ)

కార్యదర్శి శ్రీయుత వనుమూరి రామరాజుగారు (మెంబరు జిల్లా కాంగ్రెస్ కమిటీ)

★ ★ ★

యువజన సంఘ స్థాపన, దావులూరు.

16—8—38 సాయంత్రము ఈ గ్రామంలో జొన్నలగడ్డ రామలింగయ్యగారిచే యువజన సంఘము స్థాపించబడినది. 15 గురు సభ్యులుగా జేరారు. ఈ క్రిందివారు కార్యనిర్వాహక వర్గంగా ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షుడు దావులూరు కేశవరావుగారు
కార్యదర్శి పొట్టి సూర్యనారాయణగారు
సహాయక సభ్యుడు కొండూరి బాపయ్యగారు

దావులూరు } ఇట్లు
17-8-38 } చింతల సూర్యనారాయణ
అధ్యక్షుడు, గ్రామ కాంగ్రెసు సంఘం.

★ ★ ★

తెనాలి.
ప్రెస్ వర్కర్సు యూనియన్ సమావేశం

21—8—38 సాయంత్రం 4 గంటలకు తెనాలి ప్రెస్ వర్కర్సు యూనియన్ సాధారణ సమావేశము జరిగెను. సభకు షుమారు 40 మంది సభ్యులు హాజరైరి. సభలో రామకృష్ణప్రెస్ పనివారి కష్టాలను గురించి విచారించబడెను.

యూనియన్ యొక్క వార్షిక సమావేశమును ది 4—9—38 తేదీని జరుపుటకు ఆహ్వాన సంఘమును ఎన్నుకొనిరి. సమావేశమునకు శ్రీ తుమ్మల వెంకట్రామయ్యగారిని అధ్యక్షులుగా ఆహ్వానించుటకు తీర్మానించ బడెను.

తెనాలి. } ఇట్లు,
22-8-38 } మండవ వెంకటరత్నం,
కార్యదర్శి.

చీరాల కాల్పుల తదనంతరం?

పనివారల కష్టాలు అలాగే ఉన్నాయి. యూనియన్‌ను భగ్నపరచాలని యత్నిస్తున్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు

హార్విల్ రిపోర్టు ఆమోదించుచూ ప్రభుత్వము ఒక ప్రకటన గావించినప్పటి నుంచీ చీరాల పొగాకు కంపెనీలోని పనివారలకు జరిగిన అన్యాయమును తొలగించుటకు కాంగ్రెస్ కమిటీలు, కార్మిక సంఘాలు, సోషలిస్టు పార్టీలు తీవ్రమైన ఆందోళన సాగించినవి. 9-7-38 వ తేదీన చీరాల కార్మిక యూనియన్‌వారు తమ సర్వ సామాన్యమైన కనీసపు కోర్కెలను వివరించుచూ ఒక మెమోరాండమును ప్రభుత్వము వారికి పంపినారు. యూనియన్ అధ్యక్షులగు శ్రీ మల్లాది యజ్ఞనారాయణగారు మద్రాసుకు వెళ్ళి, మెమోరాండంలోని విషయాలను గిరిగారికి తెలియచేశారు. ప్రధాన మంత్రి గౌ॥ రాజగోపాలాచార్యులుగారి ఆంధ్రదేశ పర్యటనములో హార్విల్ రిపోర్టు విషయమై ప్రశ్నలు కురిపించారు కాంగ్రెస్‌వారు, సోషలిస్టులు. చీరాల యూనియన్ వారిచే సమర్పింపబడిన మెమోరాండము విషయమై విచారించుటకు గుంటూరు జిల్లా కలెక్టరుగారిని నియమించింది ప్రభుత్వం.

పనివారల కష్టాలు.

27, 28-10-37 తేదీలందు చీరాల పొగాకు కంపెనీలో జరిగిన సమ్మెయందు పనివారలకు జయము చేకూరినదనే చెప్పవచ్చును. అప్పటి నుంచి సంఘము యేర్పడి, బలపడటము ప్రారంభించినది. కార్మికులు సంఘమే తమ తల్లిగా భావించుకొను చుండిరి. సంఘము బలపడటము యజమానులకు గిట్టదు. వారు సంఘము మీద దాడి ప్రారంభించారు. 18-11-37 తేది (చీరాల కాల్పులకు పూర్వము)న ఎక్కువ సర్వీసు కలవారిని 20 మంది వడ్రంగి పనివారిని పనిలోనుండి తొలగించారు. 8-12-37 న 20 మంది తాపీ పనివారలను పనిలోనుండి తొలగించారు. తాపీ పనివారు కంట్రాక్టు పద్ధతి మీద పని చేయుచున్నారు. అయినప్పటికీ 20 మందిని పనిలోనుండి తొలగించిరి. పనివారల తరఫున యూనియన్, యజమానులకు వీరిని తీసివేయటము చాలా అక్రమమని, తిరిగివారిని పనిలో ప్రవేశ పెట్టకొనవలెనని తెలియచేసినది. కాని లాభము లేకపోయినది. యజమానులు యూనియన్‌ను విచ్ఛిన్నము చేయుటకు, పనివారలలో బెదురు కలిగించుటకు, తీవ్రమైన ప్రయత్నాలు మొదటినుంచి చేయుచునే వున్నారు.

యూనియన్ పనివారల కనీసపు కోర్కెల కొరకు తీవ్రమైన ఆందోళన జరుపుచున్నది. వాటిలో ముఖ్యమైనవి. కనీసపు జీతము రోజుకు 0-8-0 వుండాలని. అంతకు పూర్వము రోజుకు 0-6-0 యిచ్చుచున్నారు. ఈ ఆందోళన ఫలితముగా నాగాలు లేకుండ పనిచేయువారికి బోంటీ యిచ్చెదమని కంపెనీ యజమానులు 1938 జనవరిలో తెలియచేశారు. యూనియన్ వారు "బోంటీ" అనునది మంచి పద్ధతి కాదనియు బోంటీ కూడ కలపి రోజుకు 0-8-0 యియ్యవలెనని కోరిరి. యూనియను అనుమతి లేనిది బోంటీ తీసుకొన కూడదని పనివారందరు పట్టుపట్టిరి. పని వారలలో వున్న ఐకమత్యతకు యజమానులు నివ్వెరపోయి ఐకమత్యతను చెడగొట్టుటకు పాత పనివారలను తీసివేసి కొత్త పనివారలను పనిలో ప్రవేశపెట్టడము ప్రారంభించిరి.

తరువాత "లాకౌటు", పోలీసు కాల్పులు జరిగినవి. పని వారందరిని తిరిగి 4 రోజులలో పనిలో ప్రవేశ పెట్టుకొనుటకు కంపెనీ యజమానులు అంగీకరించిరి. కాని యిప్పటివరకు కూడ 10 మందిని పనిలో ప్రవేశ పెట్టుకొనలేదు. అంతే కాకుండా చాలా కాలము నుంచి పని చేయుచున్న వారిని సుమారు 300 మందిని పనిలో నుండి తొలగించిరి. రోజు కూలీ మీద పని చేయువారిని కంట్రాక్టు పద్ధతిమీద పని చేయించుటకు నియమించు చుండిరి. యూనియన్‌లో సభ్యులుగా లేనివారికి ఉద్యోగాల గ్యారంటీ వుంచునని కూడ కంపెనీ దొరలు ప్రచారము చేసిరి, పనివారలను తిట్టడము, కొట్టడము యథావిధిగా తిరిగి సాగింపబడు చున్నవి. చీరాల కాల్పులు అయిపోయిన తరువాత కంపెనీ దొరలు కొంతమంది గుమాస్తాలను, కొద్దిమంది కూలీలను తమ బెదిరింపుల వలన త్రిప్పుకొన గల్గిరి. కాని కార్మికులమధ్యనైకమత్యత, యూనియన్ యందు నమ్మకము తగ్గలేదనే చెప్పవచ్చును.

9—7—38 ప్రభుత్వమునకు సమర్పించిన మెమోరాండము.

మెమోరాండము.

1. యూనియన్‌ను యజమానులు గుర్తింపవలెను.

2. "లాకౌటు" అనంతరము పనిలో ప్రవేశపెట్టుకొన బడనివారిని పనిలో ప్రవేశపెట్టుకొనవలెను.

కాల్పుల అనంతరము పనిలోనుండి తొలగించ బడినవారిని తిరిగి పనిలో ప్రవేశపెట్టుకొనవలెను.

3. లాకౌటు రోజులకు పనివారలకు వేతనములు యిప్పించవలెను.

4. కాల్పుల సమయమందు చచ్చిపోయిన వారికి నష్టపరిహారము యివ్వవలెను

5. రోజుకు 8 అణాలు వేతనము నిచ్చుయించి, 1930 వరకు అమలు యందున్న బోనసు తిరిగి యిప్పించవలెను.

6. ఇకముందు పనివారలను శిక్షించకుండునట్లు (victimisation) చూడవలెను.

7. పూర్వము డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్ అగు కాక్ ఒడంబడిక ప్రకారము పనివారలను గౌరవముగా చూడవలెను.

8. పనిచేయు గంటల కాలము 8 గం॥ వరకు తగ్గించవలెను.

9. బి. సి. క్లాసు పనివారలకు ఫ్యాక్టరీ సెలవు రోజులకు జీతములు యివ్వవలెను.

10. సంవత్సరమునకు 1 నెల రోజులు (Privilage leave) అవసరమైనప్పుడెల్ల ఉపయోగించు కొనుటకు 15 రోజులు, జబ్బుగా ఉన్నప్పుడును, జీతముమీద సెలవు, పూర్వము మాదిరిగా అన్ని తరగతుల పనివారలకు యిచ్చుచుండవలెను.

11. వరుసగా రెండు తడవలు ఫ్యాక్టరీ పనిచేయు కాలమందు (seasons) పని చేసినవారి ఉద్యోగములు ఖాయపరచి, మూడవ పని సమయము నుంచి (season) వారికి కూడ ప్రమోషనులు యివ్వవలెను.

12. పూర్వము పనిచేసిన వారికి క్రొత్తపని సమయమందు (fresh season) ముందు యవకాశ మియ్యవలెను.

వీటి విషయమై విచారణ జరుపుటకు 21-7-38 న గుంటూరు జిల్లా కలెక్టరు ఓడరేవులో విచారణ ప్రారంభించారు. ఆరోజున పనివారలు వూరేగింపులో ఓడరేవుకు వెళ్ళి పనిలోనుండి తొలగించిన వారిలో సుమారు 70 మంది సాక్ష్యమిచ్చిరి.

9-7,38 తేదీన యీ మెమొరాండము ప్రభుత్వమునకు పంపారే కాని దానినిగూర్చి తగినంత ప్రచారము చేయలేదు. కారణమేమనగా విచారణ జరుగుననే ప్రభుత్వపు ప్రకటనకు విచారణ జరుగు తేదీకి యెక్కువ వ్యవధి లేకపోవుటయే.

విచారణ కంపెనీ దొరల యెదుట జరుగుటవలన ప్రస్తుతము కంపెనీలో పనిచేయుచున్నవారు ధైర్యముతో వచ్చి సాక్ష్యమిచ్చుటకు అవకాశము లేకపోయినది. విచారణ జరుగు రోజు కూడ పనివారలు ఫ్యాక్టరీలో పనిచేయవలసి వచ్చినది. సాక్ష్యమిచ్చిన వారైనను మెమొరాండములోని అన్ని విషయాలను గూర్చి యివ్వలేదు. విచారణ ఉద్యోగియగు కలెక్టరుగారు కూడ మెమొరాండములోని విషయముల నన్నిటిని గూర్చి తెలుసుకొనుటకు ప్రయత్నించ లేదని యూనియన్ తరపున యిచ్చిన వారి సాక్ష్యమును బట్టి స్పష్టమగుచున్నది. దొరలు పనివారలను తిట్టుచున్నారా? కొట్టుచున్నారా? అను విషయముల మీదనే ఎక్కువ కాలము వ్యయపరచ బడినది. యూనియన్ తరపున ఇచ్చిన 70 సాక్ష్యాలు కూడ వారిని పనిలోనుండి తొలగించుటకు కారణము యూనియన్‌లో చేరి యూనియన్ కార్యక్రమమును నెరవేర్చుచుండుట వల్లనని, యూనియన్ సభ్యుడుగా నుండమని స్టేటుమెంటు యివ్వవలసినదని కొంతమంది నిర్బంధము వల్ల సంతకములు చేశారని, పనిలోనుండి తొలగించబడిన వారిని యూనియన్‌కు పోయి చెప్పుకోమన్నారని సాక్ష్యమిచ్చిరి. 10, 12 సంవత్సరములు సర్వీసు కలవారిని కూడ పనిలోనుంచి తొలగించి, లాకౌటు సమయమందు చేరిన వారిని, యింకా తక్కువ సర్వీసు గల వారిని పనిలో నిలుపుకొనుటయు కలదని తెలియజేయ బడినది. క్రొత్తగా వడ్రంగి డిపార్టుమెంటులో కంట్రాక్టు పద్ధతి కూడ ప్రవేశపెట్టారు. వేరే గతిలేక పనిలోనుండి తొలగించెదరను భయమువలన యీ కంట్రాక్టు పద్ధతికి కూడ లోబడి పని చేశారని తెలియచేశారు.

యూనియన్ తరపున విచారణ పూర్తి కాగానే 12-8-38 వ తేదీకి వాయిదా వేయబడినది. కాబట్టి, కంపెనీ తరపున సాక్ష్యము తయారు చేసుకొనుటకు 20 రోజులపైన వ్యవధి కంపెనీ యజమానులకు వున్నది. ఈ లోపుగా కంపెనీ తరపున సాక్ష్యము తయారు చేసుకొనుటకు అనేక ప్రయత్నాలు జరిగినవి. గుమాస్తాలను నిర్బంధ పెట్టారు. దొరల మాట వినకపోతే వుద్యోగాలు పోవునను భయము కల్గినది గుమాస్తాలకు. కంపెనీ తరపున విచారణకు పది రోజుల పూర్వమే కొంత మంది గుమాస్తాల వద్దనుంచి స్టేటుమెంటులు దొరలు తీసుకొన్నారు. కంపెనీ వకీలు రెండు మూడు రోజులు ఫ్యాక్టరీకోసకి వెళ్ళి సాక్ష్యము యిచ్చువారిని విచారించారు. ఒక ఆదివారము రోజున 6 గురు గుమాస్తాలను, 12 మంది కార్పెంటరీలోని కూలీలను యింకా కొంతమంది కూలీలను పిలిపించి కంపెనీ దొరలు, కంపెనీ తరఫుని ప్లీడరుగారు సాక్ష్యము విషయము మాట్లాడారు. ఒక పనివానిని కంపెనీవారు చెప్పిన ప్రకారం చెప్పకపోవుటవలన బయటికి పంపివేశారు. యూనియన్‌యందు పనివారలకు చాలామంది గుమాస్తాలకు కూడ ఉన్న విశ్వాసము మనము దృష్టిలో నుంచుకొన్న యెడల కంపెనీవారి తతంగం తేటతెల్ల మగుతుంది.

కంపెనీ తరపున సాక్ష్యమిచ్చు వారిని యూనియన్ సభ్యులు కొట్టెదమని బెదరించుచున్నారను మిషతో ఫ్యాక్టరీ గేట్లవద్ద పోలీసు కాపలా వేశారు. కంపెనీలు పనిచేయుచున్న ఒక కార్మికుడు ఆదివారమునాడు కంపెనీలో జరిగిన విషయము యూనియన్ కార్యదర్శి గారికి ఒక స్టేటుమెంటు వ్రాసియిచ్చిరి. తనను పనిలోనుండి తొలగించెదరను భయముగానున్నదని తన పని పోకుండా కాపాడవలెనని కోరాడు. ఈ రెండు విషయములను గూర్చి యూనియన్ కార్యదర్శి మద్రాస్ ప్రభుత్వమునకు జిల్లా కలెక్టరుకు వ్రాసి పంపాడు.

అది అట్లావుండగా ఫ్యాక్టరీవద్ద పోలీసు కాపలాను సమర్థించుటకో లేక యూనియన్ నాయకులను యూనియన్ వర్కర్సును కోర్టులకు యెక్కించి పనివారలలో యూనియన్‌పట్ల అసమ్మతి కలిగించటానికో, తిరిగి పి. వి. రాఘవయ్యగారనే గుమస్తాచేత తన్ను కొట్టి, అవమాన పరచారని, యూనియన్ అధ్యక్షులే కొట్టమని ప్రోత్సహించారని యూనియన్ అధ్యక్షులగు శ్రీ మల్లాది యజ్ఞనారాయణగారి మీద మరి 4 గురుమీద కేసు మోపబడినది. యెరుకలవారిలో సాధారణముగా కొట్లాటలు జరుగుచుండుట అందరికి తెలిసిన విషయమే. 20—8—38 తేదిన రాత్రి యిద్దరు యెరుకలవారు (యిద్దరు ఫ్యాక్టరీలో పనిచేయు చున్నవారు) కొట్టుకుంటే అది బాగా దెబ్బలు తిన్నవాడు కంపెనీకి అనుకూలమగు సాక్ష్యమిస్తా

డని యూనియన్ మెంబర్లు కొట్టారని కోర్టులో సాక్ష్యము చెప్పించారు, సుమారు 5000 మంది పనిచేయు చోట పని వారలలో ఒకరిద్దరు తగువులుపడి కలహించిన యెడల వాటి నన్నిటికిని యూనియనే కారణమని, కంపెనీ తరపున సాక్ష్యము యివ్వక పోవటమువల్ల కొట్టారని కంపెనీ వారు ప్రచారము చేయించు చున్నారు. కంపెనీ తరపున సాక్ష్యము చెప్పిన వారిలో నొక (కూలి) తన భార్య యూనియన్ చందా కట్టక పోవడమువల్ల అధ్యక్షులు దగ్గరవుండి మెడమీద కత్తిపెట్టించి క్రిందకు నెట్టించారని కూడ కంపెనీవారు సాక్ష్యము చెప్పించారు.

డి. శిరోమణి (గుమాస్తా. కంపెనీకి వుడ్ కంట్రాక్టరు) ఒక రాత్రి 4 గురు తన్ను కొట్టటానికి వచ్చారని సాక్ష్యమిచ్చాడు. ప్రస్తుతము గావించవలసిన విచారణ విషయాలకు యీ విధమైన సాక్ష్యములకు యేమి సంబంధము లేదు. కాని పోలీసు వుద్యోగస్తులకు చీరాల యూనియన్ వారు దౌర్జన్యము చేయుచున్నారను ప్రచారము చేయుటకు ప్రస్తుతము చీరాల పొగాకు కంపెనీ పనివారి యందు ప్రజానీకమునకుగల సానుభూతి పోగొట్టుటకు వినియోగించుటకు ఇట్టి సాక్ష్యములు వుపయోగపడును. ప్రజానీకము కంపెనీవారి పన్నాగములకు, పోలీసువారి యెత్తుగడలకు మోసపోకుండా యివి సామ్రాజ్యవాదుల యెత్తుగడలని గ్రహించవలెను. కంపెనీలో జరుగుచున్న రిట్రెంచిమెంటు (పనిలో నుండి తొలగించుట) విషయము విచారణ జరుగుచుండగానే 8-8-38 తేదీన 11, 15 సంవత్సరములు సర్వీస్ కల్గిన యిద్దరు పనివారలను ఒకరితో నొకరు మాట్లాడుచున్నారను మిషతో పనిలోనుండి తొలగించిరి 13 వ తేదిన (విచారణ రోజు) ఒకరిని పనిలో నుండి తొలగించిరి.

13—8—38 తేదీన కంపెనీ తరపున సాక్ష్యము ప్రారంభించ బడినది. సుమారు 50 మంది కార్మికులు కూడ విచారణచోటికి వచ్చిరి. కాని శాంతి భద్రతలకు భంగము కలుగలేదు. పోలీసు వారు కూడ హాజరైరి. కంపెనీ తరపున కంపెనీ మేనేజర్సుకాక ముగ్గురు గుమాస్తాలు ముగ్గురు కూలీలు సాక్ష్యమిచ్చిరి. ఈ ముగ్గురు కూలీలలో యిద్దరు లాకౌటు సమయమందుపని చేసినవారు. యూనియన్‌లో చేరినంత మాత్రాన యెవరిని పనిలోనుండి తొలగించుట లేదని, పని చేతగానివారిని పనిలేక పోవటము వల్లనే పనిలోనుంచి తీసివేయు చున్నారని చెప్పిరి. యెక్కువ సర్వీస్‌కల వారిని తీసివేయుటకు కారణము యేమి చెప్పలేక పోయినారనే చెప్పవచ్చును. పనిలో నుండి తొలగించిన వారికి పూర్వము కూడ యేవిధమైన బ్లాకుమార్కు లేదని, ముఖ్యముగా పూర్వము సమ్మె సమయమందు చేర్చుకొనబడిన వారు పనిలో వుండటము, తక్కువ సర్వీస్‌గల వారిని వుంచి యెక్కువ సర్వీస్ కలవారిని తీసివేయటము, యివితప్పక అక్రమ శిక్షలు (Victimisation) క్రిందకే వచ్చును. 17-8-38 తేదీన గుంటూరులో మరియొక కంపెనీ దొరను విచారించిరి. పొగాకు వ్యాపారములో తమతో పాటు యితర కంపెనీలు చాలా పోటీ చేయుచున్నవనియు, తాము యితర కంపెనీల కంటె యెక్కువ సౌకర్యములు పనివారలు కల్గించిరనియు చెప్పారు. 17 వ తేదీతో యంక్వైరీ ముగిసినది. మొత్తముమీద మెమోరాండములోని ముఖ్యమైన విషయములను గూర్చి విచారణ జరుగలేదనే చెప్పాలి. సమగ్రమగు విచారణ జరుగుటకు కోర్టు ఆఫ్ ఎంక్వైరీని నియమించాలి. ఇప్పటి వరకును శ్రద్ధతో పనిచేసిన కాంగ్రెస్ కమిటీలు కోర్టు ఆఫ్ ఎంక్వైరీని నియమించుటకు గాను తీవ్రమైన కృషి చెయ్యాలి. లేనియడల యిప్పటివరకు మనము చేసిన ఆందోళన, చూపిన పట్టుదల వృధా అగును. ఈ విచారణకూడ హార్విల్ రిపోర్టులాగా కాకుండా తీవ్రమైన ఆందోళన సాగించాలి. వెంటనే (1) చచ్చిపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారము (2) పనిలో నుండి తొలగించిన వారిని తిరిగి పనిలో ప్రవేశపెట్టు కోవడము జరుగునట్లు చూడాలి.

ఇది ఇట్లావుండగా, చీరాలలో, శ్రీ యజ్ఞనారాయణగారు, యూనియన్ అధ్యక్ష పదవికి రాజీనామా యిచ్చిన యడల యూనియన్‌ను యజమానులు గుర్తించెదరని, యే గుమాస్తాయో, మరి ఎవరైనను అధ్యక్షులుగా నుండాలని కలెక్టరుగారు కూడ సూచించారని తెలుస్తున్నది. ఇదే నిజమయిన యెడల కార్మిక సంఘాల ప్రాథమిక హక్కులు తమ యిచ్చవచ్చినవారిని యెన్నుకొనటమునకు—ప్రజాస్వామిక విధానమునకు-భంగము కల్గించిన వారగుదురు.

నిజముగా యజ్ఞనారాయణగారు పనివారలకు నష్టమే కలిగించిన యెడల పనివారే వారిని తొలగించెదరు. ఒక ప్రక్క కంపెనీవారి దొరలు, యూనియన్‌ను విచ్ఛిన్నము చేయుటకు పనివారలను అక్రమ శిక్షలకు పాత్రులు చేయుచును, మరియొక వైపున చీరాలలోని కార్మిక వివాదములు పోలీసువారు జోక్యము కలుగ చేసుకొనుటకు యజ్ఞనారాయణగారి మీదను మిగిలిన కొంతమంది యూనియన్ సభ్యుల మీదను కేసు బనాయించు చున్నప్పుడు, కార్మికులందరి విశ్వాసమునకు పాత్రులయిన శ్రీ యజ్ఞనారాయణగారిని తొలగించుటకు చేయు ప్రయత్నాలు యూనియను యొక్క అభివృద్ధికి నష్టము కలిగించుటయే కాక పోలీసుల యొక్క కంపెనీ యజమానుల యొక్క వలలో పడినవారగుదురు.

శ్రీ యజ్ఞనారాయణగారు తమ పనివారల కోర్కెలమాట తృప్తికరముగా పరిష్కరించిన యడల తాను రాజీనామా యిచ్చుటకు యెట్టి అభ్యంతరము లేదని చెప్పుచున్నారు. యూనియన్‌ను గుర్తించటము యజమానుల చిత్తప్రవృత్తి మీద ఆధారపడి ఉండదు. ఈ గుర్తించటము సంఘ బలము మీద ఆధారపడి, సంఘాభివృద్ధికి తోడ్పడును. కనుక యజమానుల మోసపు మాటలకు యూనియన్ సభ్యులు యెవ్వరు లొంగకూడదు. ఇతరులు కూడ అధ్యక్షుని విషయము కంటే పనివారల ప్రత్యేక కష్టాలను పోగొట్టుటకు, యూనియన్ అధ్యక్షుల మీద పనివారల మీద బనాయించిన అక్రమ కేసులను పోగొట్టుటకు తీవ్రమైన ఆందోళన సాగించాలి.

బొంబాయి టెనన్సీబిల్లు

(6 వ పేజీ తరువాయి)

ఇట్టి హక్కులతో సాగుచేసే రైతు యొక్క భూమిని జప్తు చేయుటకు గాని, అమ్ముటకు గాని భూస్వామికి అధికారం లేదు. ఏ కోర్టూ అధికారిచేత జారీ చేయబడిన జప్తు లేక యితరవారంటు అమలు జరుపబడ కూడదు.

ఎట్టి అక్రమ వసూళ్ళను భూస్వామి రైతు వద్ద రాబట్టుకో రాదు.

గవర్నమెంటు భూస్వాములకు రెమిషన్‌గాని సస్పెన్షన్‌గాని యిచ్చినప్పుడు, అంత మొత్తమునకే రైతుకు కూడా రెమిషన్‌గాని సస్పెన్షన్‌గాని ఈయాలి.

భూమి శిస్తు విధానంలో రైతులకు అనుకూలమైన మార్పులు చేయబడనంత కాలం, స్థిరమైన ఒక మగతా రేటు నిర్ణయించ బడనంత కాలం, అప్పుల బాధ పూర్తిగా నివారణ అగుటకు ప్రభుత్వ ఋణములు లభించనంత వరకును, బొంబాయి బిల్లులో పేర్కొనబడిన "రక్షణలు," "సదుపాయములు," "హక్కులు" రైతుకు తగిన ఉపకారం కలుగజేయ లేవు.

త్వరలో మదరాసు రాజదానిలో జమీందారీ రైతులకు సంబంధించిన శాసనం ఒకటి చేయబడు తోంది. బొంబాయి, బీహార్ రాష్ట్రాలలోని లోపాలను సరిజేసి రైతులకు తగు సదుపాయములు లభించే లాగున మన మంత్రులు శాసనం చేయాలి. అందుకు యిప్పటి నుంచీ రైతులలో ఆందోళన చేయాలి.

కృష్ణా జిల్లా రైతు సంఘము, బెజవాడ.

30-8-38 తేది సాయంత్రం 4 గంటలకు కృష్ణాజిల్లా రయితు సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశమును, ఆనాడే సాయంత్రం 6 గంటలకు సాధారణ సమావేశమును తిరువూరులో జరుగును. కాన సభ్యులెల్లరు విచ్చేయప్రార్థన.

ది 31-8-38 ఉదయం 7 గంటలకు కృష్ణా జిల్లా రైతాంగ విద్యాలయ ఉపసంఘ సమావేశము కూడ తిరువూరులో జరుగును. కనుక అందరి సభ్యులెల్లరు హాజరు కాగోరుతాము.

విద్యావనం.

మంతెనవారి పాలెమునకు అరమైలు దూరములో 35 ఎకరముల చక్కని మామిడి తోటలో విద్యావనమను విద్యాసంస్థ యొకటి ఆధునిక వైజ్ఞానిక విద్యా పద్ధతులపై అక్టోబరు 15 వ తేదీకి ప్రారంభమగును. ఇచ్చట 5 మొదలు 15 సం॥ వయసు వచ్చిన బాల బాలికలు చేర్చుకొనబడుదురు. అన్ని తరగతులవారికి అందుబాటులో వుండి పిల్లల మనస్తత్వమును గ్రహించి వారి వారి అనుకూలమైన విద్య మాంటిసరీ, కిండర్‌గార్డెన్, డాల్టన్‌ప్లాన్ మొదలగు పద్ధతులపై ఆటపాటలలోను శారీరిక శిక్షణలోను విద్య గరపుటయేగాక పిల్లలను స్వాతంత్ర్యాభిలాషులుగను, నూతన సమాజ నిర్మాణమునకు తోడ్పడగల వీరులుగను, స్వయం కృషిలో జీవయాత్ర గడుపుకొనగల శక్తి వంతులుగను, తయారుచేయు నుద్దేశ్యముతో యీ సంస్థ ప్రారంభింపబడు చున్నది. ఇట్టి అదర్శ ప్రాయమైన సంస్థ హిందూదేశమున కంతటికిని ఇది యొక్కటియే. ఇచ్చటి కన్ని ప్రాంతముల నుండియు నిపుణులైన ఉపాధ్యాయులు వచ్చుచున్నారు.

ఇచ్చట నేర్పబడు కొన్ని విషయములు.

1. భాషలు:—ఇంగ్లీషు, తెలుగు, హిందీ, గుజరాతీ, అరవము, ఓడమాత్రమే ప్రస్తుతం ప్రవేశపెట్ట బడును

2. చేతిపనులు:-వడ్రంగం, కుట్టుపని, వైజ్ఞానిక పద్ధతులపై వ్యవసాయము, తోటలలో చెట్లు వగైరాలు పెంచు విధము.

3. ఇతర విషయములు:—ఈత, గుఱ్ఱపు సవారి, విలువిద్య, గురి, లాఠీ, లేజిమ్, కత్తి సాము, కర్రసాము, మిలిటరీ డ్రిల్లు, హిందూదేశపు ఆటలు, బాక్సింగ్, జుజుట్సు మొదలగు స్వరక్షణ విద్యలు. ఎస్త్రీ, ఫుట్‌బాల్ మొదలైనవి.

4. ఆడపిల్లలకు:—కుట్టుపని, డొమెస్టిక్ సైన్సు, భరతనాట్యము, సంగీతం, మొదలగు విషయములు.

రుసుము:—12 సంవత్సరముల లోపువారికి నెల 1కి రు. 10—0—0 లు పైవారికి 12-8-0 లున్ను రుసుము తీసుకోబడును.

సింగపూర్, పెనాంగ్, బర్మా, మలేస్టేట్లు తూర్పు దక్షిణ ఆఫ్రికాలు, బ్రిటిష్ గియనా మొదలగు ప్రాంతములనుండి వచ్చు బిడ్డలను కొన్ని సంవత్సరముల అగ్రిమెంటులో తీసుకొని శలవు రోజులలో గూడ పోషించెదము.

కాంగ్రెసు, కార్మిక కర్షక సంస్థలలో పనిచేయుచు యింత రుసుమును భరాయించలేనటువంటి వారి బిడ్డలను, పూర్తిలేక కొంత స్కాలర్ షిప్పులతో చేర్చుకొందుము. అట్టివారి దరఖాస్తుల తగిన శిఫార్సులతో రావలెను.

ఇట్టి ప్రజోపకరమైన కార్యమునకై మామిడి తోటల నిచ్చిన మంతెనవారిపాలెపు వాస్తవ్యులను భూరివిరాళముల నిచ్చుటకు వాగ్దానము చేసిన ఉప్పుటూరి పున్నారావు దోటి ముప్రజలను అనేక వందనసేయులు.

ఇతర వివరములను తెలుసుకొన గోరువారు అన్నాప్రగడ వరలాదేవి, విద్యావనం, పైయ్యా, ఎడ్రస్‌లు. యం. యస్. యం. రైల్వే అని వ్రాయవలెను.

లేఖలు

N. B:—ప్రస్తుతము 75 మంది ఆంధ్రులకును, 50 మంది ఆంగ్లేయులకును ఏర్పాట్లు చేయబడు చున్నవి గాన వెంటనే వ్రాసి స్థలము చేకూర్చుకొన ప్రార్థన.

ఇట్లు,
అన్నాప్రగడ కామేశ్వరరావు.

* * *

పట్టాభిగారి విచారణ.

వచ్చిన కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహకపు ఎన్నికలు జరిగిననాడు సోషలిస్టున్ను జిల్లా కాంగ్రెసు కార్యదర్శియగు రేపాల బుచ్చి రామ శేషయ్య శ్రేష్ఠిగారిని, బెజవాడ పట్టణ కాంగ్రెసు కమిటీ సభ్యుడగు ఒమ్మి శీతా రామయ్యగారు నడిబజారులో కొట్టిరి. వెంటనే ఈ విషయం జిల్లా కాంగ్రెసు సభలో తెలియ జేయబడింది. సీతారామయ్యగారి దౌర్జన్యమును నిరసన తెల్పుతూ, వారిపై శిక్షణాచర్య తీసికోవలసిందని తీర్మానిస్తూ సభ 5 నిముషములు అడ్జర్న చేయబడింది. తీర్మానముపై సుప్రసిద్ధ నాయకులగు కాట్రగడ్డ వెంకట నారాయణరావుగారు, అయ్యదేవర కాళేశ్వర రావుగారు, పేట బాపయ్యగారు మాట్లాడుతూ సీతారామయ్యగార్ని తప్పక కాంగ్రెసు నుండి వెడల గొట్టవలసినదే యని చెప్పారు. శ్రేష్ఠిగారిని కొట్టుటలో సీతారామయ్యగారు ఉపయోగించిన ఒక్రను నేను స్వయంగా తెచ్చి సభలో చూపించాను. ఏకగ్రీవంగా ప్యాసయింది ఆ తీర్మానం. దాన్ని అధ్యక్షులు రాష్ట్రీ కాంగ్రెసు సంఘానికి పంపారు. ఎంత కాలానికి జవాబు రానిపోతే రిమైండరు పంపారు. దాని మీదట రాష్ట్రీ కాంగ్రెసు ఆఫీసు నుంచి రాబోవు రాష్ట్రీ కార్యసంఘ సభలో ఈ విషయం చర్చింపబడునని జవాబు వచ్చింది, ఆటుపిమ్మట ఏమైనదీ తెలియలేదు. మొన్నను వెంకటగిరిలో జరిగిన రాష్ట్రీ కాంగ్రెసు సమావేశంలో కాట్రగడ్డ నారాయణరావుగారు ఈ విషయాన్ని గూర్చి ప్రశ్నించారు. ఈ విషయం రాష్ట్రీ కాంగ్రెసు కార్యసంఘ సభలో చర్చింపబడనే లేదట: పేట బాపయ్యగారు ఈ విషయమును సమగ్రంగా సభ్యులకు తెలియజేసారు. దానికి పట్టాభిగారు జవాబు చెపుతూ, తాము విచారించమనీ, ఆ దెబ్బలాట కాఫీ హోటలు విషయములో జరిగినదనీ, అట్టి విషయాలలో తాము జోక్యము కల్గించుకో దలచలేదు గాన కార్య సంఘ సభలో పెట్టలేదనీ జవాబు చెప్పారు.

ఈ విషయాన్నిగూర్చి పట్టాభిగారు ఎక్కడ విచారణ జరిపారు? ఎవరిని విచారించారు? జిల్లా కాంగ్రెసు కమిటీలో అడ్జర్న్‌మెంటును ప్రతిపాదించిన రానుగోవింద శర్మగారిని గాని, బలపర్చిన నారాయణరావు, కాళేశ్వరరావుగార్లు మున్నగు వారినిగాని, స్వయంగా దెబ్బలు కొట్టుటను చూసిన నన్ను, భవాని, ప్రకాశరావుగార్లనుగాని, దెబ్బలుతిన్న శ్రేష్ఠిగారినిని పరీక్షించలేదు. ఎందుచేత? అడ్జర్న్‌మెంటును ఏకగ్రీవంగా అంగీకరించిన జిల్లా కాంగ్రెసు కమిటీని ఏ ఆధారంతో ఆ తీర్మానాన్ని అంగీకరించినదో ఎందుకు సంజాయిషీ అడుగలేదు? బాధ్యత గలవారిని, సాక్ష్యులనుగాక ఇంకెవరిని విచారించారు? తదుపరి తమ అభిప్రాయాన్ని జిల్లా కాంగ్రెసు కమిటీకి ఏల తెలుపలేదు?

పట్టాభిగారి నియంతృత్వం ఇట్లావుంది. తన పక్షానికి జెందినవారు ఎట్టి దుర్మార్గాలు చేస్తున్నా చూసికూడా వూరుకుంటారు. ఆంధ్రరత్న భవనంలో బాలెటుపెట్టెలు తగులబడుటను గూర్చి ఇంతవరకు సరియైన విచారణ జరుగనేలేదు. భవనంలోనే కొందరు రౌడీలు ఉచ్చలుపోసి, పటాలు పగులగొట్టుటను గూర్చి ఇంతవరకు విచారణ జరుగలేదు. ఇవన్నీ కాంగ్రెసు ఎన్నికల సమయంలో జరిగినవి. వీటికీ పట్టాభిగారు విచారణ చేయకపోవుటకు సంబంధం ఏమైనా వుందా? "సత్య—అహింస"ల విషయంలో సోషలిస్టుల యెడ ఒక వైఖరి, తమ పక్షీయుల యెడ మరొక వైఖరి? న్యాయం?

బెజవాడ
22-8-38

ఇట్లు
నండూరి ప్రసాదరావు.

* * *

శ్మశానం లేదా!

గ్రామ ఏ. రిజిష్టరు దాఖలా పోరంబోకులు, గ్రామకంఠాలు, గ్రామస్థులకు ఉమ్మడిగా ఉపయోగపడే యితర స్థలాలన్నీ తమ స్వంత ఆస్థి అని, జమీందారుగారు గవర్నమెంటుపై వేసిన దావాలో, పై స్థలాలన్నీ జమీందారువే నని ఋజువు కోసం, గ్రామకర్ణం శ్రీ వణుకూరు వెంకట లక్ష్మీనరసింహంగారు హిందువులకు శ్మశానం లేదనియు, గ్రామంలో పెత్తనదారు శ్రీ యేర్లగడ్డ బుస్సయ్యగారు ఇంకొక అడుగు ముందుకువేసి గ్రామంలో శ్మశానమే లేదనియు, శవాలను యెవరి పొలాల్లో వారే తగలేసుకుంటారనియు సెలవిచ్చారు: వాస్తవానికి గ్రామంలో శ్మశానం ఉంది. గత 25 సంవత్సరాల్లో చనిపోయిన వారిపేర సమాధి కట్టించ కోరిక, శక్తి ఉన్న యే అయిదారు సందర్భాల్లోనో తప్ప మిగిలినవారు అంతా శ్మశానంలోనే శవాలను తగలేస్తున్నారు. పాతేస్తున్నారు. రైతు సోదరులారా, గమనించారా కర్ణంగారి యొక్క, బుస్సయ్యగారి యొక్క చూపు? కర్ణంగారికి జమీందారీ శిస్తు ముజరా వుందట. శ్రీ బుస్సయ్యగారికి ఏం లాభాలున్నవో మీకే తెలియాలి. దీనికి మీ జవాబేమిటి? పోరంబోకులు, ఉమ్మడి స్థలాలూ అన్నీ పోతే మీరు, మీ పశువులు మెసలటానికి ఖాళీ ఉంటుందా? ఆలోచించి పని చేయండి.

వణుకూరు. } ఇట్లు,
19—8—38. } సుంకర సూర్యనారాయణ.

* * *

చెఱువుకొమ్ము పాలెం.

87 మంది రైతులు (స్త్రీల) మీద 144 సెక్షను ఇచ్చి వున్నారు. కేసు విచారణ జరుగుతూవుంది. పెద్దవరం, చెఱువుకొమ్ము పాలెం రెండు గ్రామాలలో జమీందారు గారి ఉద్యోగులు రైతులను బాగా కష్టాలు పెట్టుచున్నారు. ఒక్క రోజున 50 పశువులను బందె దొడ్డిలో పెట్టిరి. ప్రతిరోజూ పశువులను దొడ్లో పెట్టుట జరుగుతూంది. చెరువులో నీళ్ళుకూడా పశువుల్ని త్రాగనిచ్చుట లేదు. పెద్దవరం రైతులను, కూలీలను జమీందారు తరఫున సాక్ష్య మివ్వ వలసినదని బలవంత పెట్టు చున్నారు. సాక్ష్యమివ్వనిచో వూరిలో నుంచి లేచి పొమ్మంటున్నారు.

ఇట్లు,
వాసిరెడ్డి శివలింగ ప్రసాద్,
సంయుక్త కార్యదర్శి,
గుంటూరుజిల్లా రైతుసంఘం.

* * *

జిల్లాబోర్డు ఎన్నికలు.

మన జిల్లాలో త్వరలోనే జిల్లాబోర్డు ఎన్నికలు రానున్నవను సంగతి ఫిర్కా ప్రజలకు తెలిసియేయున్నది. సదరు ఎన్నికలకు కాంగ్రెస్ పక్షమున ఏయే ఫిర్కాలకు ఏయే అభ్యర్థులను నిర్ణయించుట యుక్తమో మా సంఘము యీ క్రింది కార్యక్రమము ప్రకారం విచారించి జిల్లా సివిక్ బోర్డుకు సిఫార్సు చేయదలచితిమి, గాన ఆయా ఫిర్కాలకు సంబంధించిన గ్రామ కాంగ్రెస్ సంఘమువారు, కాంగ్రెస్ సేవకులు యీ క్రింది కార్యక్రమ ప్రకారం ఆయా స్థలములందు హాజరై మాకు ప్రజాభిప్రాయమును తెల్పి మాకు తోడ్పడ ప్రార్థన.

కార్యక్రమము.

4—9—38 ఉదయం గం. 11లకు పెదపాడు. గం. 3 లకు వసంతవాడ. సా॥ గం. 6 లకు చినకడియం.

5—9—38 ఉదయం గం. 11 లకు చాటపఱ్ఱు. గం. 2 లకు జాలిపూడి.

6—9—38 ఉ॥ గం. 11 లకు పోతునూరు. గం. 3 లకు కొవ్వలి, సా॥ గం. 6 లకు దెందులూరు.

7—9—38 ఉదయం గం. 11 లకు సోమవరప్పాడు. 3 గం. లకు మొందూరు.

8—9—38 ఉదయం గం. 11 లకు భీమడోలు, గం. 3 లకు పూళ్ళ, సా॥ గం. 6 లకు కైకరం.

9—9—38 ఉదయం గం. 11 లకు గుండుగొలను.

*

150 మంది వాలంటీర్లు కావలెను.

త్వరలోనే జిల్లాబోర్డు ఎన్నికలు రానున్నవి. కాంగ్రెస్‌కు ప్రత్యర్థులు ప్రస్తుతము బహిరంగముగా కనబడక పోవచ్చునుగాని, సివిక్‌బోర్డు నిర్ణయములు అయిన తరువాత వారి నిజస్వరూపమును పార్టీ రూపమునగాని, వ్యక్తిగతముగా గాని చూప ప్రయత్నించెదరనుట నిస్సందేహం గాన తాలూకాలో తీవ్రమైన కాంగ్రెస్ ప్రచారము చాల అవుసరమై యున్నది. సెప్టెంబరు 25 వ తేదీనుండి ఏలూరు తాలూకాకు ముఖ్యస్థానమైన ఏలూరులో వాలంటీరు శిబిరము ఏర్పర్చి తాలూకాకుగల 4 స్థానముల ఫిర్కాలలోను నిరంతర ప్రచారము చేయుటకును ఏర్పాట్లు చేయబడుచున్నవి. గాన సదరు శిబిరములో శిబిరాధిపతి యాజమాన్యమున 24 గంటలు పనిచేయ సిద్ధముగా యున్నవారు సెప్టెంబరు 15 వ తేదీలోగా స్వయముగాగాని దరఖాస్తు రూపమునగాని పై సంఘ కార్యాలయములో వారిపేర్లు లిస్టులో వ్రాయించుకొన గోరుచున్నాను. వాలంటీర్లు వారి స్వంత దుస్తులే తెచ్చుకోవలెను. భోజనములు ఏర్పాటు చేయబడును.

ఇట్లు,
కొమ్మారెడ్డి చిన ఆంజనేయులు
అధ్యక్షుడు.
ఏలూరు తాలూకా కాంగ్రెసు కమిటీ.

అమృతాంజనం

అన్నినొప్పులకు దివ్యామృతం

సుధాచంద్రిక

సీసా 1కి రు 2-0-0

సుధాచంద్రిక గనేరియా కారణములగు క్రిములను సంహరించి వ్యాధిని మొదలంట రూపుమాపును. మొదటి మోతాదులో స్రావము కట్టివేయును. మూత్రనాళమందలి మంట, పుండు, తగ్గించును. ఇతరౌషధములకు లొంగని కేసులు నివారించి ఋజువుపరచును.

వసంత కుసుమాకరం.

తు 1కి రు 10-0-0

వసంత కుసుమాకరం తు 1కి 10-0-0 శ్రీయముగ తయారు చేయబడినది. సరిత ఋధ్యమును నరముల పటుత్వము నిచ్చును. అమూల్యము మధుమేహము రానియదు వుంచు ప్రసిద్ధికెక్కినది.

క్షీరసముద్రం ఫార్మసీ,
రాజమండ్రి.

గడచిన 10 సంవత్సరములుగా హిందూ దేశమంతటా సాటిలేని పేరు గాంచిన



అ. అప్పారావు మొదలి అండ్ సన్స్‌వారి

మెలయిస మద్రాసు

సప్తం

అ. అప్పారావు మొదలియార్ అండ్ సన్సు

... నెం 189, మదరాసు.

చలంచర్ల నారాయణ మూర్తి గారి

ఫొటో మార్కు

విష్ణాంజనం

అన్ని నొప్పులకు, నరముల దెబ్బలకు, మూలవ్యాధులకు, బోదకాళ్లకు, కాల్పులకు, నరములకు, తేలు, జెర్రి మొదలగు విష జంతువుల కాట్లకు, పండ్ల బాధలకు, చెవులో చీము, రక్తము దివ్యామృతం.

★ అన్ని షాపులయందు దొరకును.
★ ప్రతి టవునుకు యేజంట్లు కావలెను.
★ వివరములకు నేడే వ్రాయండి.

మొదటి రకం అగరువత్తులు, సెంట్లు, హైరాయిల్సు, పునుగు, జవ్వాది, కస్తూరి, జున్ను, గోరోజనం, పచ్చకర్పూరం మొదలగు పరిమళ ద్రవ్యములన్నియు దొరకును.

విష్ణాంజనం డిపో, రాజమండ్రి.

నాడీ గ్రంథజ్యోతిషము.

తమ భూతభవిష్యత్ వృత్తాంతములను తెలియగోరువారు అల్పవ్యయమునకు శంకింపక తమ గ్రహచక్రములను పంపినయెడల జాతకములు వ్రాసి యివ్వబడును.

(1) పూర్వజన్మ వృత్తాంతముతో సంపూర్ణ జాతకము. 5—0—0.
(2) నష్టజాతకము 5—0—0.
(3) భృగువాక్య ప్రకారం ప్రశ్నకు ఫలములు చెప్పబడును. 1—0—0.

మహాలక్ష్మి అను ఒక సిద్ధరసము నావద్ద యున్నది. ఇది ఇష్టార్థసిద్ధియు నిచ్చును.

రాయస్తు వెల: రు. 2—0—0.

అడ్రస్:— టి. యస్. భట్.
శ్రీ భృగునాడీగ్రంథ జ్యోతిర్నిలయం.
C/o కృష్ణార్జున విలాస్. గుంటూరు.

వేంకట్రామా అండుకో

మావద్ద సమస్త సంస్కృత, ఆంగ్ల, ఆంధ్రహిందీగ్రంథములు, స్కూలు పుస్తకములు, నాటకములు, వైద్యగ్రంథములు వగైరా సరసమైన ధరలకు దొరకును. కేటలాగు ఉచితముగ పంపెదము.

భగవద్గీత :— శ్రీ శంకర భాష్యము శ్రీ కళ్యానంద భారతిగారి విపుల ఆంధ్ర టీకాతాత్పర్యములతో— 3—0—0.

హెడ్డాఫీసు:—ఏలూరు. బ్రాంచీలు: మద్రాసు, తెనాలి, బెజవాడ, పాలకొల్లు, సికిందరాబాదు. (నైజాము.)

వేంకట్రామ అండుకో,
బ్రాంచి : రాజమండ్రి.




మీ వార్తాపత్రికలు కేటలాగులు, పుస్తకములు మొదలగునవి చిత్రించుటకు కావలసిన రైనుబ్లాకులు హాఫ్‌టోను బ్లాకులు మేము ఆధునిక ఎలెక్ట్రిక్ యంత్రముల సహాయముతో చేసి యిచ్చెదము. ఆంధ్ర దేశములో ఆంధ్రులచే స్థాపించేయు పరిశ్రమలయ మిది యొక్కటి మాత్రమే. అంధ్రులంతా ఆదరించ ప్రార్థితులు.

వివరములకు ధరలకు నేడే వ్రాయండి.

కుమార్ అండ్ కంపెనీ,

ఫొటో ఆర్టిస్టు లైన్ అండ్ హాఫ్‌టోన్ బ్లాక్ మేకర్స్, తెనాలి.

ప్రతియింటా ఉండవలసినవి



కార్నిక్స్ ఆగ్ మిక్స్చర్

మలేరియా, ఇనుఫ్లుయంజా, అడవి జ్వరం, మాటిమాటికీ వచ్చే జ్వరాలకు, ఖచ్చితమయిన, గ్యారంటీ అయిన మందు. తక్షణం గుణం ఇస్తుంది. మళ్లా జ్వరాలు రాకుండా ఆపుచేసుంది.

బుడ్డి ఒకటికి వెల 12 అణాలు.
3 బుడ్లు 2-8-0, కాని పోస్టేజి ఉచితం.


వాడినవారందరూ

ఇండో బామ్

నే లికముందు చేస్తారు. ఎల్లప్పుడు మీవద్ద ఉంచండి.

కీళ్ల నొప్పులను, నరముల వాధ, తలనొప్పి, వెన్నువాధ, పండ్ల బాధ, జలుబు, దగ్గులను నివారించుతుంది. వ్యాధిని సమూలంగా నాశనం చేయడంలో అద్భుతమైనది.

ఒక డబ్బీ 8 అణాలు.
3 డబ్బీలు రు 1-8-0. పోస్టేజి ఉచితం.
అజా పిల్ల పంపు వారికి శాంపిల్ ఉచితం.



ప్రతి చోటా దొరకును.

కార్నిక్ బ్రదర్స్, గిర్‌గాం, బొంబాయి, 4

Printed, Edited and Published by M. Annapurniah at Navasakti Press, Governorpet, Bezwada

END OF ISSUE